WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, ఆగస్టు 04, 2024 | సంపుటి - 20 | సంచిక 324 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



## ఏసీబీ వలలో కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్

### ప్రైవేట్ డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తిని పట్టుకున్న అధికారులు

**పెద్దపల్లి ప్రతినిధి,(నినాదం):**

రెవెన్యూ శాఖలో అవినీతి ఆగడం లేదు. ప్రతి పనికి రేటు నిర్ణయించి డబ్బులు వసూలు చేయడం కొనసాగుతోంది. ఈ క్రమంలోనే కాల్వ శ్రీరాంపూర్ తహసీల్దార్ తో పాటు మరో ఇద్దరు ఏసీబీ వలకు చిక్కారు. శనివారం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ కార్యాలయంలో మందమర్రికి చెందిన కాడం తిరుపతి అనే రైతు నుండి తహసిల్దార్ జాహిద్ పాషా, అతని డ్రైవర్ అంజాద్, మరో వ్యక్తి దాసరి ధర్మేందర్ లు రూ. పదివేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపారు. ▸▸2లో..

## సాయం చేయండి..

### కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న తెలుగువారు

### కేంద్రమంత్రి బండికి వినతి

### ఆహారం, నీరు దొరక్క అవస్థలు



**న్యూఢిల్లీ, నినాదం:**
కేదార్‌నాథ్‌కు వెళ్లిన అనేక మంది యాత్రికులు వర్షాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఎదురయ్యింది. పలువురు తెలుగు యాత్రికులు కూడా కేదార్‌నాథ్ వద్ద వరదల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. క్లౌడ్ బరస్ట్, భారీ వర్షాల కారణంగా నడక మార్గం దెబ్బతిన్నది. ▸▸2లో..

## కూచిపూడి నర్తకి యామినీ కృష్ణమూర్తి కన్నుమూత



**న్యూఢిల్లీ, నినాదం :**
ప్రముఖ భరతనాట్య, కూచిపూడి నర్తకిగా ఖ్యాతిగాంచిన యామినీ కృష్ణమూర్తి (84) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో గత కొంతకాలంగా బాధపడుతున్న ఆమె.. దిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చికిత్సపొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ▸▸2లో..

## పులువురు ఐఎఎస్‌ల బదిలీ

### ఎస్సీ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా శ్రీదేవి

**హైదరాబాద్, నినాదం:**
తెలంగాణలో మరోసారి పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఎనిమిది మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వికాస్ రాజ్‌కు ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఆయనను రవాణా, హౌసింగ్ జనరల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శిగా నియమించింది. స్మార్ట్ గవర్నెన్స్‌తోపాటు కేంద్రంతో కోఆర్డినేషన్ బాధ్యత ఇచ్చారు. కమర్షియల్ ట్యాక్స్ శాఖ కమిషనర్‌గా ఉన్న శ్రీదేవిని ▸▸2లో..



## అమెరికా పర్యటనకు సీఎం రేవంత్

### మంత్రి శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం

### పదిరోజుల పాటు పలు దిగ్గజ కంపెనీలతో చర్చలు

**హైదరాబాద్,ఆగస్ట్3(నినాదం):**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా ప్రయాణం ప్రారంభం కానుంది. శనివారం రాత్రి ఆయన శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయల్దేరి వెళతారు. మధ్యాహ్ననికి ఆయన అమెరికా చేరుకుంటారు. దాదాపు పది రోజుల పాటు అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో జరిగే ఈ టూర్‌లో వివిధ పారిశ్రామిక వేత్తలతో సమావేశమవుతారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ టూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కూడా ఉన్నారు. వేకువజామున 4.35 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కలిసి అధికారుల బృందంతో అమెరికా, దక్షిణ కొరియా టూర్‌కు వెళతారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఈ బృందం న్యూయార్క్ చేరుకుంటుంది. ఆరోజు విశ్రాంతి తీసుకున్న తర్వాత నాల్గో తేదీ నుంచి అధికారిక కార్యక్రమాల్లో సీఎం బృందం పాల్గొంటుంది. నాల్గో తేదీన మొదట న్యూజెర్సీలో ఉన్న ప్రవాస ▸▸2లో..

## నడుములు విరుగుతేంది..
## ప్రాణాలు పోతేంది..

### ఎవరికీ పట్టని స్టేట్ హైవే

### వివేక్, వంశీలపై ప్రజల ఆగ్రహం

**మంచిర్యాల ప్రతినిధి, (నినాదం):**

అధికారులకు పట్టింపు లేదు... కాంట్రాక్టర్ కు బాధ్యత లేదు... ప్రజాప్రతినిధులకు ప్రజలంటే విలువే లేదు...నెల రోజులుగా ఈ హైవే మీద వందల మంది ద్విచక్ర వాహనాల పై ప్రయాణిస్తున్న వారు పడిపోయారు. దెబ్బలు తాకించుకున్నారు. ఇతర వాహనాలలో ప్రయాణించే వారి నడుములు విరిగిపోతున్నాయి. ఈ క్రమంలో ప్రజల ప్రాణాలను, సౌకర్యాలను పట్టించుకునే వారే లేరు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గద్దెరాగడి వద్ద హైదరాబాద్-నాగపూర్ స్టే ట్ హైవేపై కడుతున్న కల్వర్టుల వద్ద దృశ్యమిది. అధికారులు దుప్పట్లు కప్పుకొని మంచి నిద్ర మత్తులో ఉండగా ..., కాంట్రాక్టర్ ఎందుకో మరి చేతులెత్తేయగా.., ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు సైతం ఈ సమస్య వైపు కన్నెత్తి చూడడం లేదు. పాలక పార్టీలు అలాగే ఉన్నాయి, ప్రతిపక్ష పార్టీలూ అలాగే ఉన్నాయి. ▸▸2లో..



## అక్రమంగా బిఆర్ఎస్ కార్యాలయ నిర్మాణం

### త్వరగా కూల్చేయాలన్న మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ, నినాదం:**
జిల్లా కేంద్రంలో అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని వెంటనే కూల్చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. ▸▸2లో..



నినాదం



# నడుములు విరుగుతేంది..
# ప్రాణాలు పోతేంది..



వైద్య పరంగా కావచ్చు, మరే ఇతర అవసరమై కూడా మంచిర్యాలకు వస్తూ ,పోతూ ఉంటారు. హైదరాబాద్, కరీంనగర్ ల నుండి కాగజ్ నగర్ మీదుగా బల్లార్షా, నాగపూర్ వెళ్లాల్సిన ప్రయాణికులు ఈ హైవే మీదుగానే ప్రయాణం చేస్తుంటారు. ప్రతిరోజు కొన్ని వేల వాహనాలు వస్తూపోతూ ఉంటాయి. ఇలాంటి హైవేపై అన్ని వర్గాల అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతున్నది. నెల రోజులు నుండి కూడా ప్రజల ఓపికను, వాహనదారుల కష్టాలను పాలకుల పరీక్షిస్తూనే ఉన్నారు. ప్రజల అవస్థలు, అగ్రహావేశాలు, బాధలపై ఎవరికీ పట్టింపు లేదు. అందుకే " ప్రజల నడుములు విరిగితే ఏంది... ప్రాణాలు పోతే ఏంది.. ఎవనికి పట్టింపు ఉంది.." అని వారు వ్యాఖ్యానిస్తున్నారు.

### వివేక్ , వంశీ లపై ఆగ్రహం

రాత్రి వేళలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు ఆ బురద, గుంతలలో పడిపోతూ గాయాల పాలవుతున్నారు.ఇక సీరియస్ గా ఉన్న పేషెంట్లను తీసుకెళ్తున్న క్రమంలో అంబులెన్స్ డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తుండగా, పేషెంట్ల బంధువులు అధికారులను, కాంట్రాక్టర్లను, ప్రజాప్రతినిధులను శాపనార్థాలు పెడుతున్నారు. ఈ ప్రజాగ్రహ ప్రభావం కాంగ్రెస్ పార్టీ మీద, ముఖ్యంగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి , పెద్దపల్లి ఎంపీ వంశీ లపై పడుతున్నది. కాగా నెల రోజులుగా ప్రజలు తీవ్ర అవస్థలు పడుతూ నరకాన్ని చవి చూస్తున్న నేపథ్యంలో ఈ రోడ్డు విషయంలో కొంతమంది సామాజిక వాదులు అధికారులపై కేసులు పెట్టడానికి కూడా సిద్ధమవుతున్నట్టు సమాచారం.

## మద్యం మత్తులో ర్యా డ్రైవింగ్
### కారు ఢీకొని బాలుడు మృత్యువాత

హైదరాబాద్:
గోల్కొండ ఇబ్రహీంబాగ్‌లో కారు బీభత్సం సృష్టించింది. అతివేగంగా దూసుకొచ్చిన కారు ఓ బాలుడి ప్రాణాలు తీసింది. డిగ్రీ చదువుతున్న యువకుడు మద్యం మత్తులో ర్యాష్ డ్రైవింగ్ చేసి ఓ ప్రాణాన్ని బలితీసుకోగా మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గోల్కొండ ఇబ్రహీంబాగ్‌లో ఏడేళ్ల బాలుడు, తల్లిదండ్రులు ద్విచక్రవాహనం పై వెళ్తున్నారు. అయితే అదే సమయంలో సన్ సిటీ నుంచి ఇబ్రహీంబాగ్ వైపు శ్రీనాథ్ అనే యువకుడు తన కారులో వస్తున్నాడు. ఫుల్‌గా మద్యం సేవించిన యువకుడు రాంగ్ రూట్‌లో వెళ్లి అతివేగంగా ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో బాలుడు సూర్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. చిన్నారి తల్లిదండ్రులకు తీవ్రగాయాలు అయ్యాయి. అయితే యువకుడు మద్యం సేవించాడని, కారులో సైతం మద్యం బాటిళ్లు ఉన్నట్లు స్థానికులు చెపుతున్నారు. సమాచారం అందుకున్న గోల్కొండ పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాద సమయంలో కారులో శ్రీనాథ్ ఒక్కడే ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం బాధితులను ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఒకే రోజు ఏకంగా 300 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్
## అనుమానంతో ఎసిబి దాడులు

సంగారెడ్డి: జిల్లా నుంచి ఇటీవల బదిలీ అయిన ఓ సబ్ రిజిస్ట్రార్ వెళ్తూ వెళ్తూ పెద్ద ఎత్తున అక్రమాలకు తెరలేపాడు. ఒకే రోజు ఏకంగా 300 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేశాడు. ఒకే రోజు అంత పెద్ద మొత్తంలో డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ కావడంతో అనుమానం వచ్చిన ఏసీబీ అధికారులు దర్యాప్తు చేయడంతో ఆ సబ్ రిజిస్ట్రార్ నిర్వాకం బయటపడిరది. సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒకే రోజు పెద్ద మొత్తంలో డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ కావడంతో ఏసీబీ అధికారులు తాజాగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలు చేస్తున్న క్రమంలో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి కిటికీలో నుంచి రూ.96వేల నగదును బయటకు విసిరి వేయడం కలకలం సృష్టించింది. సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు అధికారులను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే అనుమానాస్పదంగా ఉన్న 64 డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు హైదరాబాద్‌కు తరలించినట్లు తెలుస్తోంది. అయితే జిల్లాలోని ఏసీబీ అధికారులకు తెలియకుండా హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం నుంచి వచ్చిన ఏసీబీ అధికారుల బృందం ఈ తనిఖీలు నిర్వహించినట్లు సమాచారం.

## పంజాబ్ సిఎం ప్యారిస్ టూర్‌కు నిరాకరణ
### భద్రతా కారణాలతో తిరస్కరించిన విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ: పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ పారిస్ పర్యటనకు బ్రేక్ పడిరది. ఆయన పారిస్ వెళ్లేందుకు కేంద్ర విదేశాంగ శాఖ నిరాకరించింది. భద్రతా కారణాల రీత్యా ఆయనకు అనుమతి నిరాకరిస్తున్నట్టు ముఖ్యమంత్రి కార్యాలయానికి ఎంఈఏ సమాచారం పంపింది. డిప్లొమాటిక్ పాస్‌పోర్ట్ కలిగిన ముఖ్యమంత్రి మాన్ ఈనెల 4వ తేదీన భారత హాకీ టీమ్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ కోసం 3 నుంచి 9వ తేదీ వరకూ పారిస్ టూర్‌కు ప్లాన్ చేశారు. ఈ నేపథ్యంలో ఆయనకు విదేశాంగశాఖ అనుమతిని నిరాకరిస్తూ, జడ్ల ప్లస్ సెక్యూరిటీ కేటగిరిలో ఉన్నందున స్వల్ప వ్యవధిలో ఆయనకు ఆ స్థాయి భద్రత కల్పించడం సాధ్యం కాదని పేర్కొందని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. పారిస్ ఒలంపిక్స్‌లో ఆస్ట్రేలియాపై భారత హాకీ టీమ్ రికార్డు స్థాయి గెలుపు సాధించింది. 52 ఏళ్ల తర్వాత ఆస్ట్రేలియాటీమ్‌పై భారత్ గెలవడం ఇదే మొదటిసారి. 3`2 తేడాతో ఇండియా ఓడిరచింది. గెలిచిన భారత్ టీమ్‌కు భగవంత్ మాన్ శుక్రవారంనాడు అభినందనలు తెలిపారు. యావద్దేశం మీ విజయాన్ని చూసి గర్విస్తోందని ఒక సందేశంలో ఆయన పేర్కొన్నారు.



# శ్రీశైలంలో పర్యాటకుల సందడి

### ప్రాజెక్గ్ అందాలు వీక్షిం చేందుకు భారీగా రాక
### వాహనాలతో పదికిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

శ్రీశైలం:
శ్రీశైలం జలాశయం పదిగేట్లను ఎత్తడంతో ఆనకట్టకు సందర్శకుల తాకిడి పెరిగింది. వారంతం కావడంతో శనివారం తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివచ్చారు. ఆనకట్ట వద్దకు చేరుకుని శ్రీశైలం జలాశయం రేడియల్ క్రస్ట్‌గేట్ల నుంచి పరుగులు తీస్తున్న కృష్ణమ్మ పరవళ్లను చూస్తూ ఉత్సాహంగా గడిపారు. దీంతో జలాశయం పరిసర మార్గాల్లో వాహనాలు బారులు తీరాయి. తొలుత శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు, సందర్శకులు ఆ తర్వాత జలాశయం వద్దకు చేరుకుని కృష్ణమ్మ అందాలను వీక్షించారు. దీంతో ఆనకట్టకు ఇరువైపులా వాహనాలు భారీగా రావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడిరది. లింగాల గట్టు ప్రాంతంలో చేపల విక్రయాలు చేస్తుండటంతో ట్రాఫిక్ మరింతగా పెరిగింది. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో చేపలు పట్టడంపై నిషేధం ఉన్నా.. లింగాల గట్టు ప్రాంతంలో అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేపల విక్రయాలు నిషేధిస్తే ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని వాహనదారులు, ప్రయాణికులు చెబుతున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో శ్రీశైలం జలాశయం 10 క్రస్ట్ గేట్ల ద్వారా 4,64,740 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ 62,668 క్యూసెక్కుల నీటిని అదనంగా నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఎగువ పరివాహక ప్రాంతాలైన జూరాల, సుంకేసుల జలాశయాల నుంచి 4,81,246 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వస్తోంది. శ్రీశైలం జలాశయం నీటి మట్టం శనివారం మధ్యాహ్నం సమయానికి 882.80 అడుగులు, నీటి నిల్వ 203.490 టీఎంసీలుగా నమోదైంది. సహజంగానే వీకెండ్ రోజుల్లో శ్రీశైలం మహా పుణ్య క్షేత్రానికి వచ్చే భక్తులు.. ఇలా రద్దీ విపరీతంగా పెరిగింది. డ్యాం దగ్గర గేట్లు ఎత్తటంతో.. నీటి ప్రవాహాన్ని చూసేందుకు జనం ఎక్కడపడితే అక్కడ తమ వాహనాలు ఆపేస్తుండటంతో.. శ్రీశైలం ఘాట్ రోడ్డుపై ట్రాఫిక్ జాం అయ్యింది. 10 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు క్లియర్ చేస్తున్నా.. ఎప్పటికప్పుడు భారీగా వస్తున్న వాహనాలతో చాలా నిదానంగా ముందుకు కదిలాయి వాహనాలు. వ్యూ పాయింట్ నుంచి దోమల పెంట వరకు ఫుల్ ట్రాఫిక్ నెలకొంది. శ్రీశైలం ప్రాజెక్ట్ 10 గేట్లు ఎత్తడంతో డ్యామ్ చూసేందుకు పర్యటకుల తాగిడి పెరిగింది. రెయినీ సీజన్ లో నల్లమల్ల అందాలను వీక్షించడానికి టూరిస్టులు క్యూ కడుతున్నారు. మెయిన్ రోడ్డు పక్కనే వాహనాలు నిలిపడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుంది. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు శ్రీశైలం పోలీసులు అవస్థలు పడ్డారు.

# ఎస్సీ వర్గీకరణ కేసు సుప్రీంలో అనుమతి

### సుప్రీం మాజీ సిజెఐ జస్టిస్ ఎన్వీ రమణ చొరవ
### కృతజ్ఞతలు తెలిపిన మందకృష్ణ మాదిగ

న్యూఢిల్లీ:

మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణతో ఎమ్మార్పీఎస్ చీఫ్ మందకృష్ణ మాదిగ శనివారం భేటీ అయ్యారు. ఎన్వీ రమణ సీజేఐగా ఉన్నప్పుడు సుప్రీంలో ఎస్సీ వర్గీకరణ కేసు విచారణ జరిగింది. పంజాబ్ ప్రభుత్వం దాఖలు చేసిన కేసును విచారణకు అనుమతించి సీజేఐగా ఐదుగురు సభ్యుల ధర్మాసనానికి ఎన్వీ రమణ పంపించారు. ఎస్సీ వర్గీకరణ కేసును సుప్రీంకోర్టులో అనుమతించినందుకు మాజీ సీజేఐను కలిసి మందకృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమించిన మంద కృష్ణ మాదిగ బృందాన్ని ఈ సందర్భంగా మాజీ సీజేఐ ఎన్వీ రమణ అభినందించారు. కాగా... ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై ఆగస్టు 1న సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణను రాష్ట్రాలు చేయొచ్చని తెలిపింది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు,ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ,ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని ఉన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. 2004లో ఐదుగురు సభ్యులు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా రాజ్యాంగ ధర్మాసనం కొట్టివేసింది. 6:1తో సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పును వెలువరించారు. సుప్రీం తీర్పుపై స్పందించిన మందకృష్ణ మాదిగ ఢల్లీలో మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. గతంలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు చేసిన ఎస్సీ వర్గీకరణపై ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఇప్పుడు అది ఏపీలో అమలు అవుతుందన్నారు. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందన్న నమ్మకం తమకు ఉందని తెలిపారు. నాటి సందర్భంలో సీఎంగా ఎస్సీ వర్గీకరణను చంద్రబాబు నాయుడు అమలు చేశారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు న్యాయం వైపు తీర్పు చెప్పిందని.. ధర్మమే గెలిచిందన్నారు. అధర్మం తాత్కాలికంగా గెలిచినా ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని ఆనాడు కన్నీళ్లతో ఇక్కడి నుంచి వెళ్లిపోయామని అన్నారు. ఈ విజయం కోసం 30 ఏళ్లు తపనతో కూడిన పోరాటం చేసామన్నారు. ఈ 30 ఏళ్ల పోరాటంలో అమరులయిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బిడ్డలకు ఈ విజయం అంకితం చేస్తున్నామన్నారు. ఉద్యమాన్ని దెబ్బతీసే కుట్రలు జరిగాయని.. కొంతమంది వెన్నుపోటు పొడిచారన్నారు. సమాజం యావత్తు మాదిగల వైపు నిలబడిరదన్నారు. ఎన్నో రాజకీయ పార్టీలు, వ్యక్తులు తమ వైపు నిలబడ్డారన్నారు. న్యాయాన్ని, ధర్మాన్ని బతికించడం కోసం తమ వైపు నిలబడ్డ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సమాజంలో పెద్దలు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. అణగారిన వర్గాల వైపు, పేద వర్గాల వైపు న్యాయం నిలబడిరదన్నారు. ప్రధాన న్యాయమూర్తులతో పాటు, ఇతర న్యాయమూర్తులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు అండగా నిలబడ్డ ప్రధాని మోడీ, అమిత్ షా, భుజాన వేసుకుని తమవైపు ఉన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిలకు ధన్యవాదాలు చెప్పారు. సుప్రీంకోర్టు తాజా తీర్పును తెలుగు రాష్టాల్లో విద్యా, ఉద్యోగ నియామకాల్లో అమలు చేయాలన్నారు. ప్రభుత్వాల దగ్గర ఎస్సీ, ఎస్టీ జనాభా లెక్కలు ఉన్నాయి కాబట్టి ప్రస్తుతం ఉన్న ఉద్యోగ నియామకాల్లో కూడా అమలు చెయ్యాలని కోరారు. వర్గీకరణకు సంబంధించిన జీవోలు వచ్చిన తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని... ఉద్యోగ నోటిఫికేషన్లు సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని.. రీ`నోటిఫికేషన్లు ఇవ్వాలని మందకృష్ణ మాదిగ కోరారు.

### ఎస్సీ వర్గీకరణ తీర్పు చారిత్రాత్మకం
#### మాదిగజాతి ఎవరికీ వ్యతిరేకం కాదన్న మంత్రి దామోదర

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. తీర్పును ప్రభుత్వం భవిష్యత్తులో అమలు చేస్తుందని.. సీఎం రేవంత్ రెడ్డి శాసన సభలో ఒక స్టేట్మెంట్ ఇచ్చారని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం సీఎం తనను పిలిచి కమిటీ వేసి, మాదిగ జాతికోసం ముందుకు వెళ్లాలని సూచించారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఈ అంశంలో వాదనలు వినిపించడంలో భాగమైందని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మాదిగ జాతి ఎవరికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. తాము సమానత్వం కోసం పోరాటం చేస్తున్నామని ఉద్ఘాటించారు. జాతినే అంటారని తనమంటే దుర్మార్గమని తీవ్రంగా వ్యతిరేకిస్తాం, ఖండిస్తామని అన్నారు. న్యాయ నిపునులతో కమిటీ వేసి నివేదికను సీఎం రేవంత్‌రెడ్డికు సమర్పిస్తామని వివరించారు. ఈ విషయంపై ఎలా ముందుకు వెళ్లాలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మాదిగ సమ్మేళనం నిర్వహించి.. సీఎం రేవంత్‌రెడ్డికి సన్మానం చేస్తామని పేర్కొన్నారు.

## ఏసీబీ వలలో కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్

ఆయన కథనం ప్రకారం.. మంచిర్యాల జిల్లా మందమర్రి కి చెందిన కాడం మల్లయ్య కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ళ గ్రామ శివారులో 28 గుంటల భూమి 15 ఏళ్ల క్రితం కొనుగోలు చేశాడు. మొటేషన్ కోసం మల్లయ్య కొడుకు తిరుపతి ఎన్నోసార్లు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగాడు. రూ. 50 వేలు తీసుకున్న తహసిల్దార్ మోటేషన్ చేయకుండా ఇబ్బంది పెట్టాడు. దీంతో తిరుపతి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశం మేరకు ఎట్టకేలకు గతనెల 23న మొటేషన్ పూర్తయింది. అయితే మరో రూ.10 వేలు ఇవ్వాలంటూ తహసీల్ధార్ ప్రైవేట్ సహాయకుడు ధర్మేందర్ తిరుపతిని ఫోన్లో తరచూ అడిగారు. మరోవైపు బ్యాంకు లోన్ తీసుకునేందుకు తిరుపతి మాన్యువల్ 1బి, పహాని కోసం తహసిల్దార్ కార్యాలయానికి వెళ్ళగా రూ.10 వేలు లంచం అడిగారు. ఈ క్రమంలో బాధితుడు తిరుపతి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈక్రమంలో ఏసీబీ అధికారులు పథకం ప్రకారం శనివారం తహసిల్దార్ తో పాటు మరో ఇద్దరిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వీరిని ఏసీబీ కోర్టులో హాజరు పర్చనున్నట్లు డీఎస్పీ రమణ మూర్తి తెలిపారు. ఆయన వెంట సిఐ కృష్ణకుమార్, సిబ్బంది ఉన్నారు.

## కూచిపూడి నర్తకి యామినీ కృష్ణమూర్తి కన్నుమూత

ఆంధ్రప్రదేశ్‌లోని మదనపల్లెలో 1940లో జన్మించారు. యామినీకి 1968లో పద్మశ్రీ, 2001లో పద్మభూషణ్, 2016లో పద్మ విభూషణ్ పురస్కారాలతో కేంద్ర ప్రభుత్వం సత్కరించింది. గతంలో తితిదే ఆస్థాన నర్తకిగా కూడా ఆమె సేవలందించారు. దిల్లీలో 'యామినీ స్కూల్ ఆఫ్ డ్యాన్స్' స్థాపించి ఎంతో మంది యువతకు భరత నాట్యం, కూచిపూడి నృత్యంలో శిక్షణ ఇచ్చారు. ఏ ప్యాషన్ ఫర్ డ్యాన్స్ పేరుతో పుస్తకం రచించారు.

# సాయం చేయండి..

గౌరీకుండ్ ` కేదార్‌నాథ్ మధ్య 13 చోట్ల మార్గం విధ్వంసమైంది. దీంతో పలువురు యాత్రికులు ఎక్కడికక్కడ చిక్కుకుపోయారు. దీంతో పోలీసులు, సహాయక బృందాలు యాత్రికులను హెలీకాప్టర్లతో తరలిస్తున్నారు. అయితే అక్కడి ప్రతికూల వాతావరణం సహాయ చర్యలకు విఘాతం కల్గిస్తున్నది. స్థానికులకే ప్రాధాన్యతనివ్వడంతో దూరప్రాంత యాత్రికులు అక్కడే నిలిచిపోయారు. దీంతో ఆహారం, నీరు అందక యాత్రికులు ఇబ్బందులు పడుతున్నారు. కాగా.. కేదార్‌నాథ్ స్వర్గ రోహిణి కాటేజిలో పలువురు తెలుగు యాత్రికులు సహాయం కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు మెసేజ్ చేశారు. ఆహారం, నీరు దొరక్క ఇబ్బందులు పడుతున్నామని తమకు సహాయం అందించాల్సింది గా కేంద్రమంత్రిని తెలుగు యాత్రికులు కోరారు. వెంటనే స్పందించిన బండి సంజయ్.. ఉత్తరాఖండ్ అధికార యంత్రాంగంతో మాట్లాడారు. వారిని సురక్షితంగా బయటకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# పులవురు ఐఎఎస్‌ల బదిలీ

షెడ్యూల్డ్ క్యాస్ట్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా బదిలీ చేసింది. సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీకి వాణిజ్య శాఖకు సంబంధించి అదనపు బాధ్యతలు అప్పగించారు. రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ జాయింట్ సెక్రటరీగా హరీష్‌ను నియమించింది. ప్రస్తుతం ఈయన ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో జాయింట్ సెక్రటరీగా ఉన్నారు. ఉదయ్ కుమార్‌ను మార్కెటింగ్ శాఖకు మార్చారు. ప్రియాంకను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ డిప్యూటీ సెక్రటరీగా మార్చారు. ఈమె ఇప్పటి వరకు సూర్యపేట అడిషనల్ కలెక్టర్‌గా ఉన్నారు. చంద్రశేఖర రెడ్డిని హాకా ఎండీగా బదిలీ చేశారు. ఇప్పుడు ఆయన సహకార శాఖలో జాయింట్ రిజిస్ట్రార్‌గా ఉన్నారు. శ్రీనివాస్ రెడ్డిని మార్క్‌ఫెడ్ ఎండీగా బదిలీ చేశారు. ఇప్పుడు ఈయన వరంగల్ వాణిజ్య పన్నుల విభాగం కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.



## అమెరికా పర్యటనకు సిఎం రేవంత్

తెలంగాణ ప్రజలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అవుతారు. వీలున్నంత వరకు రాష్ట్రాభివృద్ధి కోసం ప్రయత్నాలు చేయాలని వారిని కోరనున్నారు. అనంతరే ఐదారు తేదీల్లో వాణిజ్య, వ్యాపార ప్రతినిధులతో న్యూయార్క్‌లో రేవంత్ టీం సమావేశం కానుంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించనుంది. ఆరో తేదీ పెప్సికో, హెచ్‌సీఏ ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. న్యూయార్క్ నుంచి వాషింగ్టన్ చేరుకొని అక్కడ వరల్డ్ బ్యాంకు ప్రతినిధులతో భేటీ అవుతారు. ఏడో తేదీన డల్లస్‌లో బిజినెస్ సంస్థల ప్రతినిధులతో మరో భేటీ ఉంటుంది. అక్కడ గాంధీ స్మృతి కేంద్రాన్ని సందర్శిస్తారు. తర్వాత రోజు శాన్‌ఫ్రాన్సిస్కోలో యాపిల్ ఉత్పాదక బృందం, ట్రైనెట్ సీఈవో, ఇతర వ్యాపర సంస్థల ప్రతినిధులు, 9న గూగుల్, అమెజాన్ సంస్థ ప్రతినిధులతో సమావేశమవుతారు. ఆ రోజు సాయంత్రం తెలంంగాణ ఎన్‌ఆర్‌ఐలతో మాట్లాడనున్నారు. అక్కడి నుంచి సీఎం నేరుగా దక్షిణకొరియా చేరుకుంటారు. సియోల్‌లో 12,13 తేదీల్లో ఎల్జీ, శామ్‌సంగ్ సహా వివిధ వ్యాపార సంస్థల అధినేతలతో భేటీ అవుతారు. తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం ఉన్న పరిస్థితులు వాళ్లకు వివరించనున్నారు. అనంతరం అక్కడ నుంచి బయల్దేరి హైదరాబాద్ చేరుకుంటారు. పద్నాలుగు రోజుల పాటు ముఖ్యమంత్రి అమెరికా, దక్షిణ కొరియా దేశాల పర్యటన చేయనున్నారు. ఆగస్టు 14 వరకూ సీఎం షెడ్యూల్ కొనసాగనుంది. సీఎం వెంట సీఎస్ శాంతి కుమారి, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు సైతం విదేశాలకు వెళ్లనున్నారు. ఆగస్టు 5 వ తేదీన మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అమెరికా వెళ్లనున్నారు. నేటి నుంచి 9 వ తేదీ వరకూ న్యూయార్క్, వాషింగ్టన్, డల్లాస్ , శాన్ ఫ్రాన్సిస్కో, నగరాల్లో పర్యటించనున్నారు. అమెరికాలో పలువురు వ్యాపార వేత్తలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోనుంది. 5వ తేదీన న్యూయార్క్ కాగ్నిజెంట్ సీఈఓతో భేటీ కానున్నారు. 6న పెప్సికో, హెచ్‌సీఏ ఉన్నతాధికారులతో సమావేశంతో పాటు ఐటి సంస్థలతో భేటీ కానున్నారు. 7న చార్లెస్ స్కాబ్ హెడ్, మహాత్మా గాంధీ మెమోరియల్‌ను సందర్శించనున్నారు. 8వ తేదీన కాలిఫోర్నియాలో ట్రినెట్ సీఈఓ, ఆరమ్, ఆమ్ జెన్ సంస్థల ప్రతినిధులతో భేటీ కానున్నారు. 9న గూగుల్ సినియర్ ప్రతినిధులతో సమావేశం జరిగింది. 10న అమెరికా నుంచి బయలుదేరి 11న దక్షిణ కొరియాకు సీఎం బృందం వెళ్లనుంది. 12న సియోల్‌లో యూయూ పార్మ, కొరియన్ ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ప్రతినిధులతో సమావేశం కానుంది. 13న హాన్ రివర్ ప్రాజెక్టుపై డిప్యూటీ మేయర్ జూ యంగ్ టాయ్‌తో భేటీ కానుంది.14న హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. గడిచిన సారి విదేశాల పర్యటనతో నలబై వేల కోట్ల పెట్టుబడులను రేవంత్ తీసుకొచ్చారు. ఈ పది రోజుల పాటు పారిశ్రామిక దిగ్గజాలతో 52 సమావేశాల్లో పాల్గొననున్నారు. రూ.50 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు ఉంటాయని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఐటీ, ఫార్మా, ఇతర పరిశ్రమల రంగంలో ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన పలు అంతర్జాతీయ సంస్థల ప్రధాన కార్యాలయాల్లో కంపెనీల అధిపతులతో సీఎం నేతృత్వంలోని బృందం సమావేశం కానుంది.

## అక్రమంగా బిఆర్ఎస్ కార్యాలయ నిర్మాణం

శనివారం నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డి.. మున్సిపల్ కౌన్సిల్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కమిషనర్, అడిషనల్ కలెక్టర్‌ను పిలిచి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చేయాలని ఆదేశాలు జారీ చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్‌కు ఇవాళ వ్యక్తిగతంగా నోటీసులు అందజేసి, తాను అమెరికా వెళ్లి వచ్చే లోగా అంటే ఈ నెల 11వ తేదీలోగా పార్టీ ఆఫీసును కూల్చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. లేదంటే కమిషనర్‌పై కేసు పెట్టి ఎందుకు కూల్చడం లేదో విచారించి జైలుకు పంపించాలని అడిషనల్ కలెక్టర్‌ను ఆదేశించారు. కమిషనర్ ఈ విషయంలో స్పందించకపోతే దగ్గరుండి బీఆర్ఎస్ ఆఫీసు కూల్చే విధంగా బాధ్యత తీసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిని మంత్రి సూచించారు. ప్రభుత్వ భూమిని అక్రమంగా అక్రమించుకున్నారని మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ ఆఫీసు రేకులను విప్పి పార్టీ అధ్యక్షుడి ఇంటి దగ్గర పెట్టేసి వెంటనే కూల్చేయాలని అధికారులను ఆదేశించారు. అక్కడ సమీప కాలనీలకు మంచినీటి సరఫరా నిమిత్తం 20 లక్షల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నివేదిక సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను సూచించారు. అదేవిధంగా స్త్రీ నిధి భవనం సైతం అక్కడ నిర్మించి పూర్తిస్థాయిలో ప్రభుత్వ కార్యాలయాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ను ఆదేశించారు.

# నేరాల నియంత్రణకే పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

- బెల్లంపల్లి ఏసిపి రవికుమార్

**బెల్లంపల్లి ఆగస్టు 3 (నినాదం న్యూస్)** నేరాల నియంత్రణకు,ప్రజలకు చేరువయ్యేందుకు పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తెలిపారు. శనివారం మందమర్రి పట్టణంలోని ఎస్సి,ఎస్టి కాలనీలో రామగుండం కమిషనర్ వి శ్రీనివాస్,మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించినట్లు ఏసిపి తెలిపారు. ఈ తనిఖీల్లో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 54ద్విచక్ర వాహనాలు,6ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని,ప్రజల రక్షణ,ప్రజలకు భద్రతా భావం,సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం,ఎవరైనా కొత్త వ్యక్తులు,నేరస్తులు వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే సమాచారం తెలుసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారా అనే విషయాలు తెలుసుకెందుకు ఈ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వాహన దారులు తప్పకుండా అన్ని దృవీకరణ పత్రాలు,డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్,ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి కొత్త చట్టాలలో జరిమానాలు,శిక్షలు పెంచడం జరిగిందన్న విషయన్ని ప్రజలు గ్రహించాలని అన్నారు. ముఖ్యంగా మహిళల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని,మహిళలు, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా,వారిని



మానసికంగా, శారీరకంగా హింసించినా అలాంటి వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టి కేసులు నమోదు చేస్తామని, మహిళల రక్షణ కోసం షీ టీమ్ లు నిరంతరం పని చేస్తున్నాయని అన్నారు. యువకులు గుంపులు గుంపులుగా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించినా, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. వ్యాపార సముదాయాల వద్ద,కాలనీలలో స్వీయరక్షణ కొరకు సిసి కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని,భద్రతా పరమైన అంశాలలో సిసి కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. సైబర్ నేరాల పాట్ల జాగ్రత్తగా ఉండాలని,మొబైల్ ఫోన్ లను జాగ్రత్తగా వినియోగించాలని, చిన్నచిన్న తప్పులతో విలువైన డబ్బులను పోగొట్టుకోవద్దని, ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే1930కు కాల్ చేయలని లేదా లోకల్ పోలీస్ లను సంప్రదించాలని అన్నారు. అనంతరం పొక్సో కేసుల నమోదు,శిక్షలు,బాల్య వివాహాలు,బాల్య కార్మిక వ్యవస్థ పర్యావసనాల గురించి,ట్రాపిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి,ఎస్ఐ లు రాజశేఖర్,ప్రవీణ్ కుమార్,రాజశేఖర్, ఆంజనేయులు,ఆర్ఎస్ఐ వెంకట్, సిబ్బంది,స్పెషల్ పార్టీ పోలీసులు,కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
ఎస్ఆర్ఐ కూకట్‌పల్లి బ్రాంచ్: కూకట్‌పల్లి, హైదరాబాద్, ఫోన్: 040-23151033.

**బంగారు ఆభరణాల బహిరంగ వేలం ప్రకటన**

ఇందుమూలముగా ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా దిగువ తెలిపిన గడువు మీరిన/ఎన్‌పిఎ బంగారం రుణ ఖాతాలకు సంబంధించి బ్యాంకుకు తనఖాపెట్టిన బంగారు ఆభరణములు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఆర్ఐ కూకట్‌పల్లి బ్రాంచ్ ఆవరణలో 10.08.2024న మ. 03.30 గం॥లకు బహిరంగ వేలములో విక్రయించబడును.

| బంగారం రుణ ఖాతా నెం. | రుణగ్రహీత పేరు మరియు చిరునామా | గరిష్ఠ బరువు |
|---|---|---|
| 42022256376 | ఏచూరి శ్రీనివాస రావు, ఇ.నెం. 4-210, ఏచూరి వారి వీధి, గురజాల, గుంటూరు-522415. | 51.3 గ్రాములు |

ఆసక్తి గల పార్టీలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఆర్ఐ కూకట్‌పల్లి బ్రాంచ్ పేరున తీసిన డిడి/నగదు (తిరిగి ఇవ్వబడును) రూపములో రూ. 5,000/- బయానాగా చెల్లించి వేలములో పాల్గొనవచ్చును. ఏ కారణము తెలుపకుండా వేలము అంగీకరించు/తిరస్కరించు/వాయిదా వేయు/రద్దు చేయు హక్కు బ్రాంచ్ మేనేజర్‌కు కలదు.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 03.08.2024 — సం/- బ్రాంచ్ మేనేజర్

ఫారము నెం. 3 (రెగ్యులేటర్-15(1)(a) చూడుము)

**డెట్స్ రికవరీ అప్పిల్లేట్ ట్రిబ్యునల్ కోల్‌కత్తా వద్ద**
9, ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ స్ట్రీట్, 7వ అంతస్తు, కోల్‌కత్తా-700001
**మిస్లేనియస్ అప్పీలు నెం. 39 ఆఫ్ 2024**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ...దరఖాస్తుదారు
మధ్య
మెస్సర్స్ ఛాయిస్ ప్రిసిటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఇతరులు ...ప్రతివాదులు

1) మెస్సర్స్ ఛాయిస్ ప్రిసిటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధిగా మేనేజింగ్ డైరెక్టర్, ఇం.నెం. 8-7-177/48/10/1/డి, 1వ అంతస్తు, స్వర్ణధామ నగర్, ఓల్డ్ బోయిన్‌పల్లి, సికింద్రాబాద్-500011.
2) శ్రీ బి. నారాయణ మూర్తి తండ్రి లేట్ శ్రీ శ్రీరాములు, ఇం.నెం. 8-7-177/48/10/1/డి, 1వ అంతస్తు, స్వర్ణధామ నగర్, ఓల్డ్ బోయిన్‌పల్లి, సికింద్రాబాద్-500011.
3) శ్రీమతి బి. సుధామూర్తి భర్త: బి. నారాయణ మూర్తి, ఇం.నెం. 8-7-177/48/10/1/డి, 1వ అంతస్తు, స్వర్ణధామ నగర్, ఓల్డ్ బోయిన్‌పల్లి, సికింద్రాబాద్-500011.

**సమన్లు**

1. అప్పీలుదారు 1993 ఋణ వసూలు మరియు దివాలా చట్టం (చట్టం 51/1993) యొక్క సెక్షన్ 20 క్రింద, డిఆర్‌టి-2, హైదరాబాద్ గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి జారీ చేసిన ఆదేశంపై అప్పీలును దాఖలు చేసారు. ఈ ట్రిబ్యునల్ ముందు 12.08.2024న ఉదయం 10:30 గంటలకు లేదా ట్రిబ్యునల్ సౌలభ్యం మేరకు వెంటనే ఈ ప్రకటన అనంతరం వ్రాతపూర్వక స్టేట్‌మెంట్ దాఖలు చేసి, వాదనలకు సమాధానం ఇవ్వవలసిందిగా మీకు సమన్లు జారీ చేయబడ్డాయి.
2. మీరు ఏవైనా పత్రాలు దాఖలు చేయాలనుకుంటే, వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌తో పాటు వాటి జాబితాను దాఖలు చేయవచ్చును.
3. మీరు ట్రిబ్యునల్ ముందు హాజరైనప్పుడు, స్వయంగా లేదా న్యాయవాది ద్వారా, మీ రిజిస్టర్డ్ చిరునామా రుజువు మరియు హాజరు అయినట్లుగా మెమోలు దాఖలు చేయవలెను.
4. ఇందులో పేర్కొన్న తేదీన మీరు హాజరు కాకపోతే, మీరు లేకుండానే విచారణ జరిపి తీర్పు ఇవ్వబడుతుందని గమనించగలరు.

ఈ ట్రిబ్యునల్ యొక్క చేతి క్రింద మరియు ముద్రతో, ఈ 5 జూలై 2024న జారీ చేయబడింది.
సం/- సమన్లు జారీ చేయడానికి అధికారం గల అధికారి సంతకం

## రెండు నెలల్లో సింగరేణి ఆసుపత్రిలో పూర్తిస్థాయి సిబ్బంది

**సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ సుజాత**



**బెల్లంపల్లి ఆగస్టు 3 (నినాదం న్యూస్)** మరో రెండు నెలల్లో సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయి సిబ్బందిని నియమిస్తామని సింగరేణి ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ పి సుజాత తెలిపారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిని ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సింగరేణి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కమిటీ నాయకులు పలు సమస్యలతో కూడిన వినతిపత్రం సిఎంఓ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆసుపత్రి అధికారులు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత,పలువురు కార్మిక సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొని ఆసుపత్రి సమస్యలను ఆమెకు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఎంఓ సుజాత మాట్లాడుతు ఆసుపత్రిలో మ్యాన్ పవర్,స్పెషలిస్ట్ లు,పారా మెడికల్ సిబ్బంది,పూర్తి స్థాయిలో వైద్యుల నియామకం లాంటి పలు సమస్యలు ఉన్నాయని మరో 2నెలల వ్యవధిలో త్వరితగతిన ఆసుపత్రిలో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి ఆసుపత్రిలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నాయకులు సూరిబాబు,చిప్ప నరసయ్య,మణిరాం సింగ్,ఓజియార్,ఎస్ రాజమౌళి,అంబాల మహెందర్,ఎండి చాంద్ పాషా,పసులేటి వెంకటేష్ పలువురు ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వంశీకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం క్రికెట్ కిట్లు పంపిణీ అభినందనీయం

**బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్..**



**బెల్లంపల్లి ఆగస్టు 2 (నినాదం న్యూస్):** క్రీడలను ప్రోత్సహిస్తు యువతకు చేయూతనివ్వాలనే సదుద్దేశంతో తోడే వంశీకృష్ణరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేయడం అభినందనీయమని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక తాపీ సంఘం భవనంలో బెల్లంపల్లి పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ తోడే వంశీకృష్ణారెడ్డి జయంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు నియోజకవర్గ వ్యాప్తంగా క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వంశీకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఇప్పటికే వారి కుటుంబ సభ్యులు గ్రంథాలయంలో నిరుద్యోగులకు ఉచిత భోజన సదుపాయం లాంటి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని,తోడే పద్మారెడ్డి ఆమె కుమారుడు వంశీకృష్ణారెడ్డి లు నిరంతరం ప్రజలశ్రేయస్సు కోసమే ఆలోచించే వారని, అలాంటి వ్యక్తులు మన మధ్య లేకపోవడం బాధా కరం అన్నారు. యువత జాతీయ క్రీడాకారులుగా ఎదిగి నియోజకవర్గానికి వన్నె తేవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో నాయకులు మునిమంద రమేష్,అరుణ్ వాల్మీకి, దూడపాక బలరాం,చల్లగొండ రాజ్ కుమార్ నియోజకవర్గ స్థాయి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకే శిలాఫలకాలు ధ్వంసం

- శిలాఫలకాలను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.
- గ్రామాలను అభివృద్ధి చేయని వారు శిలాఫలకాలను ఎలా ధ్వంసం చేస్తారు?
- జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన మాజీ ఎంపీ మాలోత్ కవిత
- లింగ్య తండా (బి) గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాలి
- మాజీ సర్పంచ్ గుగులోత్ రాంలాల్ నాయక్





**డోర్నకల్ ఆగస్టు 03(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ సీఎం కేసీఆర్ మారుమూల తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా చేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేశారని కురవి మండలం లింగ్య తండా (బి)గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గుగులోత్ రాంలాల్ నాయక్ అన్నారు. డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మాజీ మంత్రి రెడ్యానాయక్, మాజీ ఎంపీ మాలోత్ కవిత సహకారంతో లింగ్య తండా గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానన్నారు. గత ప్రభుత్వం హయంలో కోట్లలో విలువ చేసే అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణం కోసం శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలకు చిహ్నాలుగా ఉన్న శిలాఫలకాలను ధ్వంసం చేయడం చాలా సిగ్గుచేటు అన్నారు. గ్రామపంచాయతీ ని అభివృద్ధి చేయని వారు,చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక శిలాఫలకాలను ధ్వంసం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. అభివృద్ధికి నోచుకోలేక మారుమూలంలో ఉన్న గ్రామ పంచాయతీని సొంత ఆస్తులు కూడా అమ్మి అభివృద్ధి చేశానన్నారు. నా పేరు చిరకాలం నిలుస్తుందని కొందరు కావాలనే శిలాఫలకాలను రాత్రికి రాత్రే ధ్వంసం చేశారన్నారు. మానుకోట జిల్లా ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన మాజీ ఎంపీ మాలోత్ కవిత ఆధ్వర్యంలో శిలాఫలకాలను ధ్వంసం చేసిన వారిని కఠినమైన శిక్ష విధించాలని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

## ధరణిలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**



**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (నినాదం న్యూస్):** ధరణిలో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి కలెక్టర్ లాగిన్‌కు పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశిం చారు. శనివారం మధ్యాహ్నం ధరణి దరఖాస్తుల పెండింగ్ పై ప్రిన్సిపల్ సెక్రటరీ ల్యాండ్ రెవెన్యూ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి కేసులు పెండింగ్ లేకుండా వచ్చిన రెండు మూడు రోజుల్లో పరిష్కరిం చాలని, ఒక వేళ దరఖాస్తును తిరస్కరించాల్సి వస్తె అందుకు గల నిర్దిష్టమైన కారణాలను చూపిస్తూ తిరస్కరించాలని కలెక్టర్లను సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఆర్డీఓ, తహశీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ధరణి దరఖా స్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని, ముఖ్యంగా సక్సెషన్, మ్యూటేషన్ వంటివి లాగిన్ లో పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని ఆర్డీవో, తహశీల్దార్లను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, ఆర్డీవో పద్మావతి, ఏ. ఒ భానుప్రకాష్, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ముర్రుపాలు పట్టడం వల్ల పసిపాపలకు రోగాలు దరిచేరవు

**జగిత్యాల రూరల్ అంగన్వాడీ సూపర్వైజర్ జుంబర్తి లావణ్య**



**జగిత్యాల, ఆగష్టు 03 (నినాదం న్యూస్):** అప్పుడే పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రుపాలు పట్టడం వల్ల పసి పాపలకు రోగాలు దరిచేరవని పుట్టిన మొదటి అరగంట లోపు పట్టించే ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకాలా పనిచేస్థాయని జగిత్యాల రూరల్ అంగన్వాడీ సూపర్వైజర్ జుంబర్తి లావణ్య అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి బోనగిరి నరేష్ ఆదేశాలమేరకు శనివారం టిఆర్‌నగర్‌లోని అంగన్వాడీ కేంద్రంలో రెండు సంవత్సరాల లోపు వయసు గల పిల్లల తల్లులకు తల్లిపాల ప్రముఖ్యతను తెలిపే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్బంగా లావణ్య మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమ న్నారు. తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు1 నుండి7 తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, బిడ్డ పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు కచ్చితంగా తల్లి పాలు పట్టించాలన్నారు. పసి పిల్లల పట్ల తీసుకోవాల్సిన ఆరోగ్యపరమైన జాగ్రత్తల గూర్చి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం సఖి కేంద్రం నుండి శారద, జిల్లా మహిళ సాధికారత మిషన్ కోఆర్డినేటర్ హబ్ నుండి గౌతమి లు మహిళల హక్కులు,టోల్ ఫ్రీ నెంబర్స్, ఆడపిల్లల సంరక్షణ, బేటి బచావో బేటి పడావో అనే ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో ఆరు నెలలు దాటిన పిల్లలకు అన్నప్రాసన చేయడం జరిగింది. అంగన్వాడీ టీచర్స్ వి వనిత, పి వసంత, డి రజిత, ఆశాలు మంజుల, జయ,లలిత,ఆయా తోపాటు గర్భిణీ బాలింతలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ ప్రక్రియను మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలి


**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో బట్టి సమీక్ష**



**ఖమ్మం, ఆగస్టు 3, (నినాదం న్యూస్ ):** రాష్ట్రంలో క్రమబద్ధీకరణ కోసం దర ఖాస్తు చేసుకున్న ఎల్.ఆర్.ఎస్. ప్రక్రి య నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి, భూపాల్‌పల్లి జిల్లా ఐడిఓసి నుంచి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిషోర్ ముందస్తుగా ఎల్.ఆర్.ఎస్. పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించు కున్న ప్రణాళిక మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిం చారు. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల సంబంధించి అనుసరించాల్సిన విధానంపై ప్రభుత్వం సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించి, న్యాయపరమైన దరఖాస్తుల రెగ్యులరేషన్ ప్రక్రియ మొదలుపెట్టాలని నిర్ణయించామని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీ సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్ట్ సిస్టం అధికారులకు పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు. 2020 నాటి ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులపై ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రభుత్వానికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎల్.ఆర్. ఎస్. సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్. 2020 క్రింద 25 లక్షల 70 వేల 708 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో ఇప్పటి వరకు 4 లక్షల 28 వేల 832 దరఖాస్తుల స్క్రూటినీ చేసి 60 వేల 213 దరఖాస్తులను ఆమోదించి, సదరు భూముల క్రమబద్ధీకరణ చేశామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న దాదాపు 20 లక్షలకు పైగా ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీ ప్రారంభించాలని, 4 దశలలో ఎల్.ఆర్.ఎస్. స్క్రూటిని ఉంటుందని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీ కోసం జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని ప్రతి గ్రామానికి, మున్సిపాలిటీకి రెవెన్యూ ఇన్స్పెక్టర్, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వివరాలు సమర్పించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ఫీల్డ్ లెవెల్ వెరిఫికేషన్ సజావుగా నిర్వహించేం దుకు బృందాలకు అవసరమైన శిక్షణ అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టరేట్, మున్సిపా లిటీ, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాల యాల్లో ఎల్.ఆర్.ఎస్. సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయా లని మంత్రి సూచించారు. ఎల్.ఆర్.ఎస్. సంబంధించి జిల్లా, మండల, మున్సిపల్ స్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి దరఖాస్తుదారులకు ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను వివరించాలని, ఎల్.ఆర్.ఎస్. కింద ఉన్న దరఖాస్తులను మార్చి, 2025 నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆ దిశగా అధికారులు పనిచేయాలని మంత్రి ఆదేశించారు. కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ నియమ నిబంధనలు, మార్గద్ర్శకాల మేరకు ఎల్. ఆర్. ఎస్. ప్రక్రియ సూచించి సమయంలోగా పూర్తి చేయుటకు ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేయనున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ హరికిషన్, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్యారంటీలకు డిక్లరేషన్లకు బడ్జెట్‌లో పెట్టింది గాడిద గుడ్డే..

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగష్టు 3 (నినాదం న్యూస్) :** ఆరు గ్యారంటీలు, ఐదు డిక్లరేషన్లు, 420 హామీలతో అధికారంలోకి వచ్చి 100 రోజుల్లో అమలు చేస్తానన్నా హామీలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద గాడిద గుడ్డు పెట్టిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ విమర్శించారు. శనివారం భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధన్ పాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అరచేతిలో వైకుంఠం చూపెట్టి యావత్ తెలంగాణ ప్రజల కళ్ళలో కారం కొట్టిందన్నారు. ఇందిరమ్మ రాజ్యస్థాపన అంటు ప్రజలను నయ వంచన గురి చేసిందని,కాంగ్రెస్ గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు ఈ బడ్జెట్ వల్ల ఒరిగింది ఏమి లేదన్నారు. మహిళలకు ఇస్తానన్న 2500,ఇందిరమ్మ ఇండ్లు,విద్యార్థులకు విద్య భరోసా 5 లక్షలు , చేయూత కింద పెన్షన్ 4000 ల పెంపు విటన్నిటికీ కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో గాడిద గుడ్డు ప్రవేశపెట్టిందన్నారు. రేవంత్ సర్కార్ తన పార్టీలో ఉన్న రాజకీయ నిరుద్యోగులకు మాత్రం కులానికో కార్పొరేషన్ పెట్టి పదవులు ఇచ్చి జీతాలు చెల్లిస్తుంది కానీ ఆ కార్పొరేషన్ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా బడ్జెట్ పెట్టకపోవడం సిగ్గు చేటని, ఆ పార్టీ రాజకీయ నిరుద్యోగ నాయకుల పైన ఉన్న చిత్తశుద్ధి తెలంగాణ నిరుద్యోగుల పైన లేదా అని ప్రశ్నించారు. బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం, ఇందిరామ్మా రాజ్యస్థాపన అంటు గొప్పలు చెప్పే కాంగ్రెస్, రేవంత్ సర్కార్ అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలను మోసం చేసింది చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరుతో దళిత, గిరిజనులను మోసం చేసింది అంబేద్కర్ అభయ అస్తం పేరుతో వారికీ ఇస్తానన్న 12 లక్షలు ఎక్కడ పోయినాయి దళిత గిరిజనుల పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న ప్రేమా ఇదేనా అని ప్రశ్నించారు. దశరథి లాంటి మహనీయులు గడిపిన ఖిల్లా హిందువుల ఆరాధ్య దైవం అయినా శ్రీరాముడు కొలువై ఉన్న రఘునాథ ఆలయం నేటికీ అభివృద్ధికి నోచుకోవడం లేదని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పరాయియోని పాలనలో అదే పరిస్థితి మన తెలంగాణ సాధించక మన పాలనలో అదే వివక్షా ఖిల్లా రామాలయ అభివృద్ధికి తగిన నిధులు కేటాయించి పర్యాటక కేంద్రంగా మార్చాలని పత్రిక ముఖంగా డిమాండ్ చేసారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 8 నెలలో 8 మీటర్ల రోడ్ కూడా వేయలేదని రోడ్స్ డ్రైనేజీ అధ్వాణమైన పరిస్థితి ఉందని, డబుల్ బెడ్ రూమ్ నాగారంలో 396,బైపాస్ 252 అర్హులైన వారికీ కేటాయించాలని అవి ప్రస్తుతం శిథిలావస్తలో ఉన్నాయని GO కి వ్యతిరేకంగా ఎంపిక చేసిన లిస్ట్ రద్దు చేసి అర్హులైన వారికీ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఐటి హబ్ 45 కోట్ల బడ్జెట్ తో నిర్మించి 680 సీటింగ్ కెపాసిటీ ఉన్న ఐటి హబ్ లో లీడింగ్ కంపెనీ తీసుకొచ్చి ఇక్కడ ఉన్న యువతకు ఉపాధి కల్పించాలని మంత్రి శ్రీధర్ బాబు కోరామన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ బోధన్, ముత్యం పేట్ షుగర్ ఫ్యాక్టరీ చేరిపించడమే కాకుండా అభివృద్ధికి నిధులు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీ లో మౌలిక సౌకర్యల కల్పనతో పాటు ఇంజనీరింగ్ కళాశాల మంజూరుకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల రక్షణకు ఎల్ఐసీ పాలసీలు

- 'తోడు నీడ ' విజేతల సమ్మేళనంలో అధికారులు
- ఇల్లందకుంట రామాలయానికి వాటర్ ప్యూరిఫైయర్ బహూకరణ






**జమ్మికుంట, ఆగస్టు 3 (నినాదం న్యూస్):** ప్రజల రక్షణతో పాటు ఏజెంట్ల అభివృద్ధికి ఎల్ఐసీ పాలసీలు కీలకమని ఆ సంస్థ అధికారులు పేర్కొన్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కరీంనగర్ డివిజనల్ ఆఫీసు వారు 13 బ్రాంచీల ఏజెంట్లకు " తోడు నీడ" అనే కాంపిటీషన్ నిర్వహించి విజేతల సమ్మేళనము కార్యక్రమమును శనివారం నిర్వహించారు. ఇల్లందకుంట సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో చేపట్టిన ఈ ప్రోగ్రాంకు సుమారు 500 మందికి పైగా ఏజెంట్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్ఐసి డివిజనల్ ఆఫీస్ వారు ఇల్లంద కుంట సీతారామచంద్ర స్వామి దేవస్థానమునకు రూ.50,000 విలువ కలిగిన బ్లూ స్టార్ కూల్ వాటర్ డిస్పెన్సర్ ను విరాళంగా అందజేశారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల నుండి ఏజెంట్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎస్. వి.ప్రసాదరావు, మార్కెటింగ్ మేనేజర్ ఎం.ఆర్. కె. శ్రీనివాస్, మేనేజర్ సేల్స్ రాజేష్ కన్నా, హుజురాబాద్ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సిహెచ్ శ్రీధర్, జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ విక్టర్ ఇమ్మానుయేల్, హుజురాబాద్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ బి.సమ్మయ్య, లియాఫీ నాయకులు పంజాల ప్రభాకర్, చందుపట్ల నరసింహారెడ్డి, బాలసాని రవీందర్, ముకిరాల సంపత్ రావు, కొండా తిరుపతి తదితరులు పాల్గొన్నారు.. ఇల్లంద కుంట దేవస్థానానికి ఎల్ఐసి వారు గతంలోనూ వాటర్ ప్యూరిఫైయర్, కౌంటర్ అందజేశారు. తోడు నీడ విజేతలైన ఎల్ఐసి ఏజెంట్లను అపర భద్రాద్రి, సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో నీ మండపంలో వేద పండితులు ఆశీర్వదించారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రశాంతమైన ఆధ్యాత్మిక వాతావరణంలో కుటుంబసభ్యులతో కలిసి ఉత్సాహంగా ఏజెంట్లు పాల్గొన్నారు. ఉరుకుల పరుగుల జీవితంలో ఉండే ఎల్ఐసి ఏజెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొని రాములవారి దర్శనం చేసుకుని ఆధ్యాత్మిక వాతావరణంలో సమయాన్ని వెచ్చించారు.

# సంపాదకీయం

## సమగ్ర వ్యవసాయ ప్రణాళికలు ముఖ్యం !

రుణమాఫీ యావత్తు ప్రక్రియ పంద్రాగస్ట్ నాటికి పూర్తవుతుందని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలో ఇక రైతులకు ఏం చేస్తే మంచిదో ఆలోచన చేయాలి. అదేపనిగా రుణమాఫీలు లేకుండా వ్యవసాయాన్ని పరిశ్రమగా చేయగలగాలి. వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించాలి. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలి. పండిరచిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. పెరుగుతున్న పప్పులు, బియ్యం, ఉల్లిగడ్డలు, అల్లం వెల్లుల్లి ధరలను దృష్టిలో పెట్టుకుని, ఆ పంటలను ప్రోత్సహించాలి. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటుల ఎక్కడెక్కడ పండుతాయో ప్రణాళికలు సిద్ధం చేసి, రైతులు ఆయా పంటలు పండిచేలా చేయాలి. భూసార పరీక్షలు జరిపించి, సేంద్రియ ఎరువులను సిద్ధంచేసి రైతులకు అందుబాటులోకి తేవాలి. దీంతో వారు కూడా ఆయా పంటలు వేయడానికి సిద్ధం అవుతారు. అవసరమైతే రైతులకు పంటలపై అవగాహనా శిబిరాలు నిర్వహించాలి. ఇలా చేయడం వల్ల ఆహారా ధాన్యాల కొరతను అధిగమిస్తాం. రైతులకు కూడా పండిరచిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కుతాయన్న భరోసా కలుగుతుంది. నిజానికి దేశవ్యాప్తంగా ఇలాంటి ప్రణాళిక రావాలి. కనీసం తెలుగు రాష్ట్రాల్లో అయినా ఇలాంటి ప్రణాళికలు వస్తే దేశానికి ఆదర్శంగా ఉంటుంది. వ్యవసాయం బాగుపడాలంటే కొంతవరకు రైతులను ఆదుకోవాల్సిందే. వారికి అండగా నిలవాల్సిందే. అన్నింటికి మించి వ్యవసాయ పరంగా అన్ని రకాల సాయం అందించాల్సిందే. ఇదే సందర్భంలో వారు స్వయం సమృద్ధి సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ప్రధానంగా వారు ఏ పంటలు వేయాలో ప్రభుత్వమే సూచించాలి. అలాగే పండిరచిన పంటలకు మద్దతు ధరలను ఇచ్చి కొనుగోలు చేయడంవల్ల సగం సమస్యలు తీరుతాయి. ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచడం, వరదలు, అకాల వర్షాల వంటి సమయాల్లో బీమా వర్తించేలా సమగ్ర బీమా పథకం ప్రవేశపెట్టి ఆదుకోవాల్సి ఉంది. మార్కోట్లో దోపిడీని ఆరికట్టాలి. ఇవన్నీ సమయానుకూలంగా జరిగితే రైతులకు అంతకుమించిన సాయం అక్కర్లేదు. కానీ ఇవన్నీ పక్న పెట్టి రైతులకు ఏం చేయాలో అది చేయకుండా ప్రకటనలతో మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. వీలైతే వడ్డీలేని రుణాలకు అవకాశం ఇవ్వాలి. సహకార వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా వారికి అండగా నిలవాలి. ఇవన్నీ పక్కన పెట్టి ఎన్నికల సమయంలో తాయిలాలు ప్రకటించడం జరుగుతోంది. నిజానికి రుణమాఫీ అవసరం లేని విధంగా రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడాలి. ఉచిత విద్యుత్ పాటు, రుణమాఫీలు లేని విధానాలు రావాలి. ఈ క్రమంలో ఉచిత విద్యుత్ అన్నది కూడా సమీక్షించాలి. ఎలాంటి రైతులకు ఇవ్వాలి...ఎంతవరకు ఇవ్వాలన్నది కూడా ముఖ్యమే. దీంతో విద్యుత్ ఆడిటింగ్ జరగాలి. వ్యవసాయం పంపుసెట్లకు ఇస్తున్న విద్యుత్‌లో ఎలాంటి పంటలు వేస్తున్నారో చూడాలి. దానికి లెక్కాపత్రం ఉండాలి. లేకుంటే దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంది. ఇదే సందర్భంలో వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు బిగింపు ద్వారా విద్యుత్ ఆడిటింగ్ ప్రక్రియను చేపట్టాలి. ఉచిత విద్యుత్ పొందుతున్న రైతు..ఏ పంపట పండిస్తున్నాడో లెక్కలు వేయాలి. విద్యుత్ ఉచితమే అయినా ఆడిట్ జరగాల్సిందే. ఏ రైతు ఎంత విద్యుత్ వాడుతున్నాడో తెలియాలి. అలాగే ఎంత విద్యుత్ ఖర్చవుతుందో తెలుసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. విద్యుత్ పేరుతో ఇతరత్రా పనులకు విద్యుత్ వినియోగిస్తున్నారా అన్నది కూడా తెలుసు కోవాలి. విద్యుత్ అక్రమాలు జరగకుండా చూసుకోవాల్సిందే. ఉచిత విద్యుత్‌ను కేవలం వ్యవసాయానికే వాడాలి. ఇందులో కూడా పారదర్శకత రావాలి. దీంతో పాటు ఒక్కో రైతుకు ఎంత భూమి ఉంది..ఏయే పంటలు వేస్తున్నారన్నది ఆరా తీయాలి. నిజంగానే ఉచిత విద్యుత్ సద్వినియోగం అవుతుందా లేదా అన్నది కూడా క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి. ఏ పథకం కూడా దుబారా కారాదు. ఇలా కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఈ ఉచిత విద్యుత్ ఖర్చులో ప్రజల భాగస్వామ్యం ఉంది. మీటర్ల విషయంలో రైతుల ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే మీటర్లు బిగించినా ఉచిత విద్యుత్ కొనసాగుతుందనిప్రభుత్వం భరోసా ఇవ్వాలి. ఒకవేళ దీనిని నిలిపివేస్తే అప్పుడు ఆందోళనలు చేయాలి. నిజానికి మీటర్లు బిగించి రైతులకు అకౌంటబులిటీ విధించాల్సిందే. వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు బిగిస్తే జరిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలి. ఏ రాష్ట్రం అయినా పారదర్శక విధానాలు అవలంబించాలి. రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణాలు, వాటికి అవసరమయ్యే విద్యుత్ వంటి విషయాల్లో నిజాయితీ ఉండాలి. ఓ అవగాహన ఉండాలి. ప్రాజెక్టుల పనులు వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యుత్ ప్లాంట్ల పనులు అదేస్థాయిలో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఇరు తెలుగు రాష్ట్రాలపై ఉంది. రాష్ట్రంలో ఉన్న విద్యుత్ అవసరాల దృష్ట్యా నిర్మాణ పనుల్లో వేగం పెంచాల్సి ఉంది. రైతులకు ఏంకావాలో వారినే అడగాలి. ఎలాంటి సాయంకవాలో వారినుంచే సమాచారం తీసుకోవాలి. వ్యవసాయరంగం బలోపేతానికి ఇలాంటి చర్యలు దోహదపడతాయి. వాటినే అమలు చేస్తే వారు ఆనందిస్తారు. విత్తనాలు మొదలు, ఎరువులు, నీటి లభ్యత, పంటలు తదితర అంశాల సమాచారమంతా ఎప్పటికప్పుడు రైతులకు చేరవేయాలి. అన్‌ఇనంటికి మించి అవసరమైన పంటలు వేసేలా రైతులను సిద్ధం చేయాలి. అలాగే వేసిన పంటలను కొనుగోలు చేసేలా మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఇలా సమగ్ర వ్యవసాయ విధానాలను రాష్ట్రాలు అమలు చేస్తే వ్యవసాయ సంక్షోభాలు రావు.

# పేదల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

**రైతులను రాజులను చేయాలన్నదే సంకల్పం**

**రుణమాఫీ, రైతుభరోసాతో వారికి అండగా నిలిచాం**

**ఇందిరమ్మ ఇళ్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం**

**కాంగ్రెస్ పాలనను చూసి తట్టుకోలేక పోతున్న బిఆర్ఎస్**

**కాళేశ్వరం కుంగినా కించిత్ పశ్చాత్తాపం లేని నేతలు**

**భూపాలపల్లి జిల్లాలో ఎకరాకు కూడా నీరివ్వని నేతలు**

**భూపాలపల్లి జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్‌కు మంత్రుల శంకుస్థాపన**

జయశంకర్ భూపాలపల్లి:

పేదోడి ఆలోచనకు అనుగుణంగా గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజల దీవెనలతో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు రెండు కళ్లు, జోడెడ్ల లాగా సాగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటకు ఇన్స్‌రెన్సు, విత్తనాలకు సబ్సిడీ ఇస్తూ రైతులను రాజులుగా చేస్తున్నామని వెల్లడిరచారు. శనివారం నాడు భూపాలపల్లి జిల్లాలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క పర్యటించారు. గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన చేశారు. వనమహోత్సవం కార్యక్రమంలో మంత్రులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు కోరిన విధంగా భూములు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇస్తామని తెలిపారు. ఈ నెల చివరి వరకు 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన ప్రతి గ్రామానికి ఇస్తామని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని ఇదిగో అదిగో అని మాయ మాటలు చెప్పి పదేళ్లలో కేవలం 1.50 లక్షల ఇళ్లను మాత్రమే కట్టిందని.. కానీ తమ ప్రభుత్వం మొదటి విడతలోనే 4.50 లక్షల ఇళ్లు కట్టిస్తుందని అన్నారు. కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణ పేరు ఎత్తలేదని, రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి వల్లే బీఆర్ఎస్ కొంప మునిగిందన్నారు. ధరణితో అనేక కుటుంబాలు రోడ్డున పడ్డా.. ఇంకా బీఆర్ఎస్ నేతలకు సిగ్గు రాలేదని విమర్శించారు. అసెంబ్లీలో నిస్సిగ్గుగా ఇంకా ధరణిని సమర్థించు కుంటున్నారని విమర్శించారు. రైతును రాజు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందన్నారు. ప్రభుత్వ భూముల్లో సాగుచేసే వారి వివరాలు సేకరించాలని కలెక్టర్‌కు మంత్రి ఆదేశించారు. త్వరలోనే సాగుచేసే అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తామన్నారు. రానున్న నెల రోజుల్లో 4.5 లక్షల ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క పథకాన్ని మీ గుమ్మానికి చేరుస్తామని చెప్పారు. భూపాలపల్లికి ఇండస్ట్రియల్ పార్క్ రావడం సంతోషకరమని మంత్రి సీతక్క తెలిపారు. ఉద్యోగాల వేటలో చాలా మంది ప్రజలు ఉపాధి కోసం పట్టణాలకు వెళ్తున్నారని చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో మారుమూల ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. వీటి వల్ల భూపాలపల్లి యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని వెల్లడిరచారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని తీసుకువచ్చి ఎందరినో ఇబ్బందులు పెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమాతను తెచ్చి విజయవంతంగా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్ తెచ్చామని చెప్పారు. స్కిల్ ఇండియా ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రుణమాఫీ జరిగిందని గుర్తుచేశారు. ఇప్పుడు రేవంత్డ్డి నాయకత్వంలో ఒకేసారి రూ. 2లక్షల రుణమాఫీ చేశామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాంగ్రెస్ పాలనను చూడలేకే బీఆర్ఎస్ నేతలు ధర్నాలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుండే బీఆర్ఎస్ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. రుణమాఫీ చేస్తుంటే కూడా జీర్ణించుకోలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బద్నాం చేయడమే లక్ష్యం గా పెట్టుకున్నారని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు 7 లక్షల కోట్లు అప్పులు చేసి బయటపడ్డారని తెలిపారు. 10 ఏళ్లలో ఉద్యోగాలు ఇవ్వనీ బీఆర్ఎస్ ఇప్పుడు కొలువు కోసం కొట్లాడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిన నాయకులే ఇప్పుడు ధర్నాలు చేయడం విడ్డూరమన్నారు.జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తే తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. ధరణి వల్ల సామాన్యులు, పేద రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణిని భూమాతగా మారుస్తామంటే అడ్డుతగులుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా ప్రజలకు ఈరోజు చాలా శుభపరిణామం అని అన్నారు. వర్షాలతో దెబ్బతిన్న రహదారుల నిర్మాణానికి 97 కోట్లు మంజూరు చేశామన్నారు..త్వరలోనే ములుగులో స్థల సేకరణ చేసి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగాలు కూడా పల్లెలలో ఎలా క్రియేట్ చెయ్యాగలమో మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో చేస్తామన్నారు. ప్రభుత్వ బాధ్యతలు విస్మరించకుండా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. భూపాలపల్లి జిల్లాలో నీటి వనరులు, ఖనిజ సంపద ఉందని చెప్పారు. అశాస్త్రీయ బద్ధంగా మేడిగడ్డ బ్యారేజి కడితే కుంగిపోవడం ప్రజలంతా చూశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏదో కుట్ర చేసిందని బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సరికాదని చెప్పారు. అధికారు లను ప్రజల వద్దకు తీసుకెళ్లడం కోసం ప్రభుత్వం ముందుకు సాగుతుందని వివరించారు.అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు చేశామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మంత్రి సీతక్క, సీఎం రేవంత్ రెడ్డి మహిళలను లక్షాధికారులను చేస్తామంటే ప్రతిపక్షాలు విమర్శలు చేశాయని మండిపడ్డారు. ఈ రోజు కోటి మందిని స్వశక్తి మహిళా గ్రూపు సభ్యులుగా చేర్చి మహిళలను లక్షాధికారులు చేయడానికి ప్రణాళికలు రూపొందించామని అన్నారు. ఎమ్మెల్యేలు ఇక్కడ పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎంతో కష్టపడ్డారని అన్నారు. 200 పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. మొట్ట మొదటి పరిశ్రమకు శంకుస్థాపన చేస్తామని చెప్పారు. ఐటీ రంగ ఉద్యోగులు కూడా జిల్లాల్లో సాఫ్ట్‌వేర్ కంపెనీలు కావాలని కోరుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కాళేశ్వరం నిర్మించి భూపాలపల్లికి ఎకరాకు కూడ ఆనీరందించలేక పోయారని అన్నారు. ఈ జిల్లాలో ప్రాజెక్టులు ఉన్నా పనికిరాకుండా, ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగ్ పడకుండా ఉన్నాయని అన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉంటుందా అని అన్నారు. పదేళ్ల పాటు చేయాల్సిన అరచకాలన్నీచేసి ఇప్పుడు కాంగ్రెస్ మంచి పనులు చేస్తుంటే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

# వయనాడు సహాయకచర్యల్లో అద్భుతం

**కొండలో చిక్కుకున్న గిరిజన కుటుంబం గుర్తింపు**

**అతి కష్టం మీద కిందకు తీసుకుని వచ్చిన అటవీ బృందం**

**బృందాన్ని అభినందించిన కేరళ సిఎం**

వయనాడ్:

కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఓ వైపు మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. అదే సమయంలో సహాయకచర్యల్లో సిబ్బంది నిరంతరాయంగా ్రమిస్తోంది. ఈ రక్రమంలో గిరిజన కుటుంబాన్ని కాపాడిన తీరు ఇప్పుడు సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది. విపత్తులో కొండ చరియలు విరిగిపడటంతో గ్రామాల ఆనవాళ్లు లేకుండా పోయాయి. వందల ఇళ్లు నేలమట్టమయ్యాయి. వందల మంది బురద మట్టిలో కూరుకు పోయారు. విపత్తు నిర్వహణ బృందాలు, సైనికులు నేటికీ సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. కాగా కల్పేట ఫారెస్ట్ ఆఫీసర్ కె.హాషిస్ నేతృత్వంలోని రెస్క్యూ బృందం తమ ప్రాణాలకు తెగించి ఓ గిరిజన కుటుంబాన్ని రక్షించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అధికారులు తెలిపిన వివరాల మేరకు... ఇంకా అక్కడక్కడ కొండ చరియలు విరిగిపడుతున్నా సహాయక బృందం సహాయక చర్యలు కొనసాగిస్తోంది. ఈ సమయంలో అటవీ ప్రాంతంలో ఉన్న లోయకు ఎదురుగా ఉన్న కొండపై ఓ గిరిజన కుటుంబం చిక్కుకొని ఉండడాన్ని బృందం గమనించింది. వారిని ఎలాగైనా కాపాడాలనే ఉద్దేశంతో నాలుగున్నర గంటల పాటు శ్రమించి తాళ్ల సహాయంతో కొండపైకి చేరుకున్నారు. అక్కడ పనియా తెగకు చెందిన ఓ గిరిజన కుటుంబం గుహలో చిక్కుకొని ఉండగా వారిని రక్షించారు. కాగా వారు కొద్దిరోజులుగా ఆహారం తీసుకోకపోవడంతో నలుగురు చిన్నారులు, వారి తల్లిదండ్రులు నీరసించి పోయి ఉన్నారని రెస్క్యూ అధికారి తెలిపారు. దీంతో తమ వద్ద ఉన్న ఆహారాన్ని వారికి తినిపించామన్నారు. తమతో రావాల్సిందిగా వారిని కోరగా ఆ కుటుంబం నిరాకరించిందని, సురక్షిత ప్రాంతానికి తరలిస్తామని ఎంతో బతిమాలగా వారి తండ్రి ఒప్పుకున్నారని తెలిపారు. పిల్లలు ఇద్దరినీ తమ శరీరాలకు కట్టుకొని తాళ్ల సహాయంతో గిరిజన కుటుంబాన్ని కొండపై నుంచి సురక్షితంగా కిందకు తీసుకువచ్చామని ఆయన వెల్లడిరచారు. అనంతరం వారిని అత్తమాల యాంటీ పోచింగ్ కార్యాలయానికి తరలించినట్లుగా పేర్కొన్నారు. ప్రస్తుతం వారు అక్కడ సురక్షితంగా ఉన్నారన్నారు. వర్షాలు తీవ్రరూపం దాల్చడంతో అటవీశాఖ వాయనాడ్‌లోని అటవీ ప్రాంతాల్లో ఉన్న గిరిజన తెగలకు చెందిన చాలామందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. సహాయక చర్యలు ఇంకా కొనసాగు తున్నాయని అధికారులు వెల్లడిరచారు. రెస్క్యూ బృందం తమ ప్రాణాలకు తెగించి ఓ కుటుంబాన్ని కాపాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో కేరళ సీఎం పినరయి విజయన్ స్పందించారు. సహాయక బృందాన్ని కొనియాడారు. వయనాడ్‌లో నెలకొన్న బీభత్సంలో అటవీ అధికారులు, రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. రెస్క్యూ బృందం 8 గంటలపాటు శ్రమించి, ప్రాణాలకు తెగించి ఓ మారుమూల గిరిజన కుటుంబంలోని ఆరుగురి ప్రాణాలను కాపాడింది. ఈ విషాద సమయంలో సహాయక బృందాలు



అందిస్తున్న తోడ్పాటు వారిలోని గొప్పతనాన్ని తెలియజేస్తోంది. మనం ఇలా ఐక్యంగా ఉంటూ ధైర్యంగా కష్టాలను ఎదుర్కొందాం.. పునర్నిర్మించుకుందాం అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.



# హిమాచల్‌లో కుంభవృష్టి విలయం



**ఒక్క ఇల్లును మిగిల్చి... గ్రామాన్ని తుడిచిపెట్టిన వరద**

సిమ్లా:

హిమాచల్ ప్రదేశ్‌లో కుంభ వృష్టి కారణంగా మెరుపు వరదలు పోటెత్తడంతో.. సిమ్లా జిల్లా రాంపూర్ ప్రాంతంలోని సమేజ్ ఖాడ్ తీవ్ర విషాదంలో మునిగిపోయింది. గ్రామంలో ఒక్క ఇల్లు తప్ప అంతా ధ్వంసమైంది. ఆ దుర్ఘటన నుంచి బయటపడిన అనితాదేవీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ తమ భయానక అనుభవాన్ని పంచుకున్నారు. ఆ విలయం సంభవించినప్పుడు మేమంతా నిద్రలో ఉన్నాం. ఒక్కసారిగా వినిపించిన పెద్దశబ్దంతో మా ఇల్లు దద్దరిల్లింది. ఏం జరిగిందో చూసేందుకు మేం బయటకువచ్చాం. తర్వాత చూస్తే అంతా నీరే. ఊరంతా కొట్టుకు పోయింది. అది చూసి మేం వణికిపోయాం. భయంతో మేమంతా భగవతి కాళీమాతా ఆలయం వద్దకు పారిపోయి, తల దాచుకున్నాం. ఈ నాశనంలో మా ఇల్లు ఒక్కటే మిగిలింది. నా కళ్ల ముందే అంతా కొట్టుకుపోయింది. ఇప్పుడు ఇక్కడ ఎలా, ఎవరితో ఉండాలో తెలియదని అనిత తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. అదే గ్రామానికి చెందిన బఖ్షి రామ్‌కు ఈ విలయం తీరని నష్టాన్ని మిగిల్చింది. ఆమె 14 మంది కుటుంబసభ్యులను కోల్పోయింది. వారంతా ఈ వరదల్లో కొట్టుకుపోయారు. తెల్లవారుజామున నాకు ఈ విషయం తెలిసింది. నేనప్పుడు రాంపూర్‌లో ఉండటంతో ప్రాణాలతో ఉన్నాను. వెంటనే నేను ఇంటికి వచ్చి చూస్తే ఏమీ మిగల్లేదని చెప్పారు. తనవాళ్లు ఎవరైనా సజీవంగా ఉంటారేమోనని, ఆమె వెతుకుతున్న తీరుతో అక్కడున్నవారి కళ్లు చెమర్చుతున్నాయి. గల్లంతైన వారికోసం ముమ్మర గాలింపుచర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడిరచారు. వారి జాడను కనిపెట్టేందుకు డ్రోన్లను సైతం మోహరించినట్లు చెప్పారు. ఇప్పటివరకు 8 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. 50 మందికి పైగా గ్రామస్థుల ఆచూకీ తెలియాల్సిఉంది. డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఉన్నతాధికారి డీసీ రాణా మాట్లాడుతూ.. 60కి పైగా ఇళ్లు కొట్టుకుపోయాయని తెలిపారు. సమేజ్ ఖాడ్ నుంచి రాకపోకలు సాగించే రోడ్డు మొత్తం ధ్వంసమైందని, పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇదిలాఉంటే.. ఉత్తరాదిని వరుణుడు వణికిస్తున్నాడు. ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌కు చేరుకొనే మార్గంలో యాత్రికులు చిక్కుకుపోవడంతో వారిని ఆదుకొనే చర్యల్లో భారత వాయుసేన హెలికాప్టర్లు కూడా పాల్గొంటున్నాయి. ప్రస్తుతానికి యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. దెబ్బతిన్న మార్గాన్ని పునరుద్ధరించేవరకు యాత్రికులు నిరీక్షించాలని జిల్లా యంత్రాంగం సూచించింది.





## ఆర్డిఓ ఆఫీస్, ఆసుపత్రిల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- ధరణి పెండింగ్ కేసులు సత్వర పరిష్కారానికి చర్యలు : కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 నినాదం న్యూస్:**
వికారాబాద్ ఆర్డీవో కార్యాలయాన్ని, మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కార్యాలయంలోని ధరణి సహాయక కేంద్రాన్ని, రికార్డు గదిని పరిశీలించారు. అనంతరం అనంతగిరిపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రికి ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ డిఎంహెచ్ఓ తెలిపారు. చికిత్స నిమిత్తం వచ్చిన బాలుడి అనారోగ్యంపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ఆకస్మిక పర్యటనలో ఆర్డీఓ వాసు చంద్ర, డిఎంహెచ్ఓ పల్వన్ కుమార్, తహసిల్దార్ లక్ష్మీనారాయణలు ఉన్నారు.

కుమార్తె పుట్టినరోజు సందర్భంగా

## విద్యార్థులకు గ్లాసుల పంపిణీ

- పంపిణీ చేసిన టివివి రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్



**కొడంగల్ ఆగష్టు 3 నినాదం న్యూస్**
తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ కుమార్తె రిషితా శ్రీ జన్మదిన సందర్భంగా శనివారం దుద్యాల మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 250 గ్లాసులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న రాగిజావా పంపిణీ చేస్తుందని,రాగిజావా తాగడానికి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని భావించి,తాను విధులు నిర్వహిస్తున్న పాఠశాలలో విద్యార్థులకు స్టీల్ గ్లాసులు పంపిణీ చేశామని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయరామారావు, ఉపాధ్యాయులు మల్లప్ప, విజయ్ కుమార్, సుధాకర్ రావు, అభయ కుమార్, శ్రీనివాస్, రాములు, రవి, వహీదు, సాలిబాయ్, నవీన, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఓను తొలగించాలంటూ విద్యార్థులు నిరసన

- పాలమూరు-చించోలి రహదారిపై బైటాయించిన విద్యార్థులు



**కొడంగల్ ఆగష్టు 3 నినాదం న్యూస్**
కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఓను తొలగించాలంటూ పాఠశాల విద్యార్థులు రోడెక్కిన పరిస్థితి కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని కోస్గి మండలం నాచారం గ్రామంలో చోటుచేసుకుంది. శనివారం ఉదయం ఎనిమిది గంటలకే రోడ్డు పైకి వచ్చిన విద్యార్థులు ఎస్ఓను తొలగించాలంటూ,తమకు న్యాయం జరగాలంటూ నినాదాలు చేశారు.విద్యార్థులు రోడ్డు పై కూర్చోవడం తో ఇరువైపులా వాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న కోస్గి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థుల సమస్యలు తెలుసుకుని, ధర్నా విరమింప చేశారు. విద్యార్థులు మాట్లాడుతూ ప్రతిరోజూ అన్నంలో పురుగులు వస్తున్నాయనీ, తాగేనీటిలో కూడా పురుగులు వస్తున్నాయని వాపోయారు. అప్పుడప్పుడు విద్యుత్ సమస్య కూడా ఉందని అన్నారు.తరగతి గదుల్లో సరిపడా విద్యుత్ లైట్లు లేవని, అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ సమస్యలు ఎస్ఓ మేడం చెప్పుకొందామంటే ఆమె గద్దించి, బెదిరిస్తారని వాపోయారు. తమతో ఏం చెప్పుకొందామంటే కూడా వినే స్థితిలో ఉండదని,పురుగుల అన్నం తినలేకా, పురుగుల నీరు తాగలేక అనేక అవస్థలు పడుతున్నామని వాపోయారు. పలు అంశాలపై వారు మాట్లాడారు.

**ఇకనుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటాం : జిసిడిఓ పద్మన**
జిసిడిఒ పాఠశాల కెళ్ళి విద్యార్థులతో మాట్లాడుతూ ఒక్కొక్కటిగా విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. ఆమెతో విద్యార్థినిలు మాట్లాడుతూ తమ సమస్యలను లిఖిత పూర్వకంగా, మౌఖికంగా జిసిడిఓతో చెప్పుకొచ్చారు. ఎస్ఓను తమ విధినిర్వాహణలో మరింత శ్రద్ధగా ఉండాలని సూచించినట్లు ఆమె తెలిపారు.

## నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ : మంత్రి

**మహేశ్వరం, ఆగస్టు 3 (నినాదం న్యూస్)**



పేద ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ ఉందని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంత్రి ఐటి శాఖ శ్రీధర్ బాబు హైదరాబాద్ తన గృహంలో లబ్దదారులకు తన చేతుల మీదుగా మహేశ్వరం మండలం హర్ష గూడ గ్రామానికి చెందిన రామావత్ విరేష్ నాయక్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. మంత్రికి లబ్దదారులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ప్రజలకు భరోసా అందిస్తున్నారన్నారు. కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ రైతులకు రుణమాఫీ మహోన్నతమైన కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో మంది ప్రజల జీవితాలు బాగు పడ్డాయని పేర్కొన్నారు. ప్రపంచదేశాల్లోని సీఎం రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీ,సంక్షేమ పథకాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూములు క్రమబద్ధీకరణ అధికారులు చర్యలు చేపట్టాలి

### ఎల్ఆర్ఎస్ విధి విధానాలపై వీసీలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 నినాదం న్యూస్:**
ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి ప్రధాన కార్యదర్శి దాన కిషోర్‌తో పాటు ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ఆర్ఎస్) ద్వారా భూములు క్రమబద్ధీకరణపై చేపట్టాల్సిన విధి విధానాలపై శనివారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు సలహాలు అందించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపల్, గ్రామ పంచాయతీ పరిధిలోని అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ పారిదర్శకంగా చేపట్టాలన్నారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో 20968, గ్రామ పంచాయతీల పరిధిలో 12745 క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కార దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడుతూనే ప్రభుత్వ అనుమతి లేని లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణను మూడు దశల్లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను చేపట్టేందుకు వీలుగా కమిటీలను రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్రమబద్ధీకరణ క్రమంలో తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూముల క్రమబద్ధీకణపై జిల్లా, మండల, మున్సిపాలిటీ పరిధిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారుల సూచించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిపిఓ జయసుధ, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.



# రాజీవ్ స్వగృహ ఇళ్ళను అందుబాటులోకి తెస్తాం

**జీవో 59కింద రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి పర్మిషన్లు ఇవ్వాలి**
**ప్రజలకు డంపింగ్ దుర్వాసన రాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి**
**మున్సిపల్‌కు ఆదాయం సమకూరేలా 100 శాతం పన్నులు వసూలు చేయాలి**
**డంపింగ్ యార్డ్‌లో పవర్ ప్లాంట్ పనితీరును పరిశీలించిన సీడీఎమ్ గౌతమ్**



**కాప్రా / జవహర్ నగర్, ఆగస్టు 3:నినాదం న్యూస్,**
రాజీవ్ స్వగృహ ఇళ్ళను త్వరలోనే అందుబాటులోకి తెస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన రాజీవ్ స్వగృహ ఇళ్ళను వేలం వేసేందుకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని అధికారులు, పాలకవర్గానికి సీడీఎమ్ఏ డైరెక్టర్ గౌతమ్ సూచించారు. శనివారం జవహర్ నగర్ కార్పొరేషన్‌లో సీడీఎమ్ఏ గౌతమ్, మేడ్చల్ జిల్లా ఆదనపు కలెక్టర్ రాధికాగుప్తాలు స్థానిక పాలకవర్గంతో కలిసి పర్యటించి డంపింగ్ యార్డ్ , రాజీవ్ స్వగృహ ఇండ్లను, నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడతూ డంపింగ్ దుర్వాసన వెదజల్లకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, పవర్ ప్లాంట్ పనితీరు ఎలా ఉందని రాంకీ సంస్థ ప్రతినిధులను ఆడిగి తెలుసుకున్నారు. వరంగల్ లో కూడా మరో ప్లాంటు విషయంపై చర్చించారు. జీవో 59కింద రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి ఇంటి అనుమతులు ఎందుకు ఇవ్వడంలేదని డీపీవోని ప్రశ్నించారు. వాటికి సంబంధించిన ఏమైన మార్పులు చేర్పులు ఉంటే వెంటనే పరిషాకరం చేస్తామని అన్నారు. రాజీవ్ గృహకల్ప ఇళ్ళను ఆధునీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు. తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు చర్యలు. చేపట్టలని, 100శాతం పన్నులు వసూలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ. అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ , మేయర్ శాంతికోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి , తహశీల్దార్ సుచరిత, పలువురు కార్పొరేటర్లు, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చైతన్య మహిళా మండలి ఆధ్వర్యంలో

## కుట్టు మిషన్ పంపిణీ




**మహేశ్వరం, ఆగస్టు 3 (నినాదం న్యూస్)**
నిరుపేద ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఉషా కుట్టు మిషన్ చైతన్య మహిళా మండలి ఫౌండర్ డైరెక్టర్ జయ సింగ్ థామస్ ఆధ్వర్యంలో సపోర్టెడ్ బై ఓరాకిల్ అండర్ సిఎస్ఆర్ ప్రాజెక్ట్ అండగా ఉండి జీవనోపాధికై అభివృద్ధి వృత్తి టైలరింగ్ శిక్షణ పొందిన వారికి ప్రత్యేక గుర్తింపు ఉన్నవాళ్లకు సర్టిఫికెట్ అందజేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ కావ్య గూడ పరిధిలో (181) మహిళలకు టైలరింగ్ ఉచిత శిక్షణ జగదిరి గుట్ట పిపి నగర్, రాజీవ్ గృహకల్ప, చంద్రగిరి నగర్, శ్రీనివాస్ నగర్, హైదరాబాద్ సైదాబాద్ సింగరేణి కాలనీ, ఘుజబాగ్, గ్రీన్ పార్క్ కాలనీ కేంద్రంలో పరిసర ప్రాంతాల్లో ముఖ్యఅతిథిగా హాజరైన ఫౌండర్ డైరెక్టర్ జయ సింగ్ థామస్ అధికారులు సిబ్బందితో కలిసి కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. మహిళలతో శిక్షణ వృత్తిని పరిశీలించారు జీవితంలో ఎదగాలంటే శిక్షణ టైలరింగ్ ఆర్థికంగా వెనుకబడిన తను తన కాళ్లపై నిలబడాలని సూచించారు. ఉచిత శిక్షణ పొందిన మహిళలకు మిషన్లు అందజేయనున్నారు. ఫౌండర్ డైరెక్టర్ మాట్లాడుతూ నిరుపేద మహిళలు స్వయం ఉపాధితో రాణించాలంటే వృత్తి, నైపుణ్యం, అభివృద్ధి, శిక్షణ, ఉచిత కల్పన కార్యక్రమాలు చేపట్టేందుకు ఉషా కుట్టు మిషన్ అండగా ఉంటుందన్నారు, నిరుపేదలు ముందుకు రావాలన్నారు. గత ఆర్థిక సంవత్సరం 550, మహిళలకు ఉచిత కుట్టు మిషన్ పంపిణీ చేశారు. ఈ సంవత్సరం 450లో శనివారం 181 మంది శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్, కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నారు. మహిళల సాధికారిత, స్వలాభనకోసం అనేక పథకాలు తీసుకొచ్చిందని తెలిపారు. నిత్యం సామాజిక సేవలో అండగా ఉంటూ ఆర్థికంగా ఉన్న మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ పొంది జీవనోపాధికలగాలన్నారు. గత ఏడాది కాలంలో కరోనా రక్కసి కాటు వేసే సమయంలో నిత్యం నిత్యావసరాలు, సరుకులు, వస్తువులు, భోజనాలు పంపిణీ చేశామన్నారు. మహిళలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం భూసేకరణకు సహకరించాలి : కలెక్టర్

**కొడంగల్ ప్రతినిధి ఆగష్టు 3 నినాదం న్యూస్**



అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు భూసేకరణకు రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు. కొడంగల్ ప్రాంత అభివృద్ధి అథారిటీ కింద అభివృద్ధి పనులను చేపట్టేందుకు భూసేకరణ నిమిత్తం శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అప్పాయిపల్లి రైతులతో సమావేశాన్ని నిర్వహించి అభిప్రాయ సేకరణ చేపట్టారు. భూసేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రైతులకు ఎకరాకు 125 గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తూ లేఅవుట్ అభివృద్ధి చేసి ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వైద్య (నర్సింగ్) కళాశాల, పశు వైద్యశాలల ఏర్పాటుతో ప్రాంత అభివృద్ధితో పాటు విద్యార్హత మేరకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు వస్తాయని ఆయన అన్నారు. ఉద్యోగ కల్పనలో ఎలాంటి సందేహాలు వుండకూడదని కలెక్టర్ తెలిపారు. ప్రాంత అభివృద్ధి మూలంగా వ్యాపార పరంగా స్థానికులకు లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా రైతులు తమ అభిప్రాయాలను మెమోరండం ద్వారా తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, పశు సంవర్ధక అధికారి పూర్ణ చంద్ర రావు, డీసీహెచ్ఎస్ ప్రదీప్ కుమార్, కొడంగల్ తహసీల్దార్ విజయ కుమార్‌లు పాల్గొన్నారు.



# 30 ఏళ్ళ పోరాటానికి దక్కిన 'సుప్రీం' తీర్పు

- మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎంఆర్పీఎస్ నాయకులు క్షీరాభిషేకం



**కొడంగల్ ఆగష్టు 2 నినాదం న్యూస్**
ఎస్సీ ఎస్టీ ఎ,బి,సి,డి వర్గీకరణకు సుప్రీంకోర్టు ఆమోదం తెలపడంతో కొడంగల్‌లో ఎంఆర్పీఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. ఈసందర్భంగా కొడంగల్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు మందాకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మందాకృష్ణ మాదిగ గత ముప్పై ఏళ్ళుగా వర్గీకరణ కోసం చేసిన పోరాటం ఫలించిందనీ కొనియాడారు. వర్గీకరణ తో ఎస్సీ ఎస్టీ ఉపకులాలకు భారత రాజ్యాంగం ప్రకారం విద్య ఉద్యోగాలలో దక్కాల్సిన వాటా దక్కుతుందనీ, సుప్రీంకోర్టు తీర్పు ఆనందదాయకమనీ అన్నారు. ఈకార్యక్రమంలో ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకుడు సోమశేఖర్, డివిఎంసి మెంబర్ దస్తప్ప ఎంఆర్పీఎస్ జిల్లా కార్యదర్శి అంజి, సహాయ కార్యదర్శి మల్కప్ప, కొడంగల్ మండల అధ్యక్షుడు అశోక్ మాదిగ, సిద్ధు మాదిగ, నాగప్ప మాదిగ తరులు పాల్గొన్నారు.



**కోస్గి పట్టణ కేంద్రంలో** అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీలను ఏబిసిడీలుగా వర్గీకరించాలనీ గత ముప్పై ఏళ్ళుగా ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు మందాకృష్ణ మాదిగ పోరాటం చేస్తూనే ఉన్నారనీ, ఆయన పోరాట ఫలితమే సుప్రీంకోర్టు తీర్పును ఇచ్చిందని గుర్తుచేశారు. వర్గీకరణ లేకపోవడంతో ఎస్సీలలోని మెజారిటీ ప్రజలైన మాదిగలు అన్నిరకాలుగా వెనుబడిపోయారనీ, కొన్ని ఉపకులాలు మాత్రమే ఎస్సీ ల అవకాశాలు సద్వినియోగం చేసుకుని మాదిగలు వెనక్కి నెట్టవేయబడ్డారనీ ఆవేదన వ్యక్తంచేశారు. ఎస్సీ వర్గీకరణ తో మాదిగ ఉపకులాలకు దామాషా ప్రకారం దక్కాల్సిన అవకాశాలు అందరికీ దక్కుతాయనీ అన్నారు. ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు కామారం వెంకటేష్, నియోజకవర్గ అధ్యక్షుడు రాములు, కోస్గి మండల అధ్యక్షుడు ప్రమోద్, స్వేరో నెట్వర్క్ రాష్ట్ర నాయకులు బోడవెంకటేష్, అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గౌరగాళ్ళ కృష్ణ, బానాస నారాయణ పేట్ జిల్లా అధ్యక్షుడు చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్



**కాప్రా / జవహర్ నగర్ ఆగస్టు 3 :నినాదం న్యూస్,**
పేదల ఆరోగ్యమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని, వైద్య రంగానికి కొత్త పుంతలు తీసుకువచ్చి ప్రతి పేదవాడికి ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించాలనే ధృడసంకల్పంతో త్వరలోనే ఆరోగ్య శ్రీ కార్డులను మంజూరు చేస్తారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్‌కు చెందిన దానందం అనారోగ్యానికి గురికావడంతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడని వైద్య సాయం కావాలని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి తోటకూర వజేష్ యాదవ్ దృష్టికి తీసుకెళ్ళడంతో వెంటనే స్పందించి శనివారం రూ. 1.50లక్షల ఎల్ఓసీని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ పేదలు ఆరోగ్యానికి కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలంతా రుణపడి ఉండాలని అన్నారు. తెలంగాణ రైతులకు రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి నిరూపించుకున్న సీఎం రేవంత్ రెడ్డి దేశంలోనే ఆ దర్శవంతంగా నిలిచాడని పేర్కొన్నారు. అనంతరం ఎల్ఓసిని అందజేసిన తోటకూరడజేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్‌కు బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షుడు మాట్ల వినయకుమార్, సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆడిటింగ్ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు



**కొడంగల్ ఆగష్టు 3 నినాదం న్యూస్**
తెలంగాణ విద్యాశాఖ పాఠశాలలకు కేటాయించిన వివిధ పద్దుల కింద 2023-2024 అకాడమిక్ ఇయర్‌కు సంబంధించిన వివిధ రకాల నిధులను శనివారం ఎమ్మార్సీ కొడంగల్‌లో ఏర్పాటు చేసిన ఆడిటింగ్ కేంద్రంలో బొంరాస్ పేట్ ఉపాధ్యాయులు తమ క్యాష్ బుక్కులలో పొందుపరిచిన సమాచారాన్ని వివిధ రకాల బిల్లుల ద్వారా ఆడిటింగ్ పూర్తిచేకున్నారు. పాఠశాలలకు వివిధ పద్దుల కింద కాంపోసైట్ నిధులు,స్పోర్ట్స్ నిధులు,యూనిఫామ్ స్టిచెస్ నిధులు వంటి ఆయా రకాల నిధులను పాఠశాలల కు వినియోగించిన లెక్కలు చూపారు. ఆడిట్ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు గౌరారం గోపాల్ మిరాజ్ శశిధర్ అనిల్ కుమార్ శంకరప్ప కేశవులు రాజశేఖర్ రవీందర్ గౌడ్ నారాయణ భూదేవి అంజురాథోడ్ రమాదేవి పద్మ కావేరి లలిత, శోభారాణి ఎమ్మార్సీ సిబ్బంది ఎండి గౌసుద్దీన్ తదితరులు ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజుకు సన్మానం



**కొడంగల్ ఆగష్టు 3 నినాదం న్యూస్**
యువజన కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్‌గా ఇటీవల ఎన్నికైన కృష్ణం రాజుకు శనివారం కొడంగల్‌లోని ఆయన నివాసంలో ఘనంగా సన్మాని ంచారు. ఈసందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కృష్ణంరాజు మాట్లాడుతూ కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నివేళలా అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉడిమేశ్వరం అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు వెంకటేష్, చిన్నయ్య,క్రిష్ణ దశరథ్, రఘు,అశోక్ పాల్గొన్నారు.

## డిప్యుటేషన్‌పై సిబ్బంది నియామకం

**కొడంగల్ ఆగష్టు 3 నినాదం న్యూస్**



కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల నూతన మండలంలోని తహసీల్దార్ కార్యాలయానికి ప్రభుత్వం ఇద్దరు సిబ్బందిని డిప్యుటేషన్‌పై నియమించడం జరిగిందని తహసీల్దార్ దానయ్య ఓప్రకటనలో తెలిపారు. తమ కార్యాలయంలో సరిపడా సిబ్బంది లేకపోవడంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళగా ఒకరు హైదరాబాద్ కలెక్టరేట్ లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ సేల్వనాయిగం ప్రాన్సిస్ ను సీనియర్ అసిస్టెంట్ గా, మరొకరు దౌల్తాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రవికిషోర్ డిప్యుటేషన్‌పై దుద్యాల తహసీల్దార్ కార్యాలయానికి పంపినట్లు ఆయన తెలిపారు.

## వరద బాధితులకు సిపిఐ విరాళాల సేకరణ

- జిల్లా కార్యవర్గ సభ్యుడు కే రామస్వామి

**చేవెళ్ల ఆగస్టు 03( నినాదం న్యూస్):**
కేరళ రాష్ట్రంలోని వయనాడు ప్రాంతంలో భారీ వర్షాలకు కొండ చర్యలు విరిగిపడి విలయం సృష్టించి అక్కడ ప్రజలకు ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగదా అనేక వందల కుటుంబాల జీవితాలు చిన్నబిన్నమయ్యాయని, వరద బాధితులకు భరోసాగా ప్రతి ఒక్కరూ మంచి మనసుతో తమకు తోచిన సహాయం చేసి భరోసాగా నిలవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులకి రామస్వామి అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద బాధితుల కుటుంబాలకు సిపి ఐ చేపట్టిన విరాళాల సేకరణకు చాలామంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమకు తోచిన విధంగా విరాళాలు అందిం చారని, ప్రతి ఒక్కరూ మానవత్వంతో తమకు తోచునంతగా సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో చేవెళ్ల మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల షాబాద్ మండల పార్టీ కార్యదర్శి నక్క జంగయ్య శంకర్పల్లి మండల కార్యదర్శి సుధీర్ గీత పనివరాల సంఘం కార్యదర్శి కృష్ణ గౌడ్ సాయిలు నర్సింలు పాల్గొన్నారు.



## పాలేరు కాలువ నుండి నీటిని విడుదల చేసిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం ఆగస్ట్ 03,( నినాదం న్యూస్):**
పాలేరు కాలం నుండి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నీటినివిడుదల చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజుముల ఖాన్ తో కలిసి పాలేరు రిజర్వాయర్ నుండి పాలేరు పాత కాల్వకు పాలేరు వద్ద 250 క్యూసెక్కుల నీటిని శనివారం విడుదల చేశారు.

## రేపు కారేపల్లిలో ప్రజావాణి

**- తాహసిల్దార్ సంపత్ కుమార్**

**కారేపల్లి, ఆగస్టు 03 (నినాదం న్యూస్):**



కొన్ని సంవత్సరాల నుండి ఖమ్మం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం మార్పులు చేసినట్టు తాహసిల్దార్ సంపత్ కుమార్ శనివారం తెలిపారు. కారేపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నుండి ఈ ప్రజావాణి కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నిర్వహిస్తున్నామని అన్నారు. మండలంలో అన్ని శాఖల మండల అధికారులు ఏఈ లు, హెల్త్ డిపార్ట్మెంటు, అంగన్వాడి, ఐకెపి, ఫారెస్ట్, ఎక్సేంజ్ ఇతరత్రా శాఖలు ఉదయం పది గంటల ముప్పై నిమిషాలకు హాజరుకావాలని తెలిపారు. అధికారులంతా మధ్యాహ్నం ఒంటిగంట ముప్పై నిమిషాలకు కార్యక్రమం ముగిసే వరకు ఉండాలని ఆదేశించారు. సమస్యలు తెలపడానికి వచ్చే బాధితులు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లకుండా మండల తహసిల్దార్ కార్యాలయానికి రావాలని అన్నారు.

## తల్లిపాల విశిష్టత గురించి అవగాహన




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 3(నినాదం న్యూస్)**
ఖమ్మం జిల్లా సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడి సెంటర్ వెంగళరావు నగర్ 1 లో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమమును ఐసిడిఎస్ సూపర్వైజర్ రజనీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రజిని, అంగన్వాడి టీచర్ ఉదయశ్రీ మాట్లాడుతూ శిశువుకు ముర్రు పాలు తాగించడం వల్ల కలిగే లాభాల గురించి, తల్లిపాల విశిష్టత గురించి తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రమాదేవి ఆశా వర్కర్ సుష్మ చంద్రకళ ఆయా సల్మా తదితరులు పాల్గొన్నారు.


## వృక్ష సంపద పెరుగుదలతో వాతావరణ సమతుల్యత

**- ప్రజలచే ఎన్నుకోబడ్డ నాయకులు ప్రజా సేవకులే**
**- కాలనీ అసోసియేషన్ సభ్యుల ఐక్యతే అభివృద్ధికి సోపానం**
**- పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 3 (నినాదం న్యూస్)**
భూమిపై వృక్ష సంపద ఎంతగా పెంపుదల చేపడితే ప్రకృతి, వాతావరణం సమతుల్యత అంత ఆరోగ్యవంతంగా ఏర్పడుతుందని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీలో బౌరంపేట లహరి గ్రీన్ పార్క్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన "వన మహోత్సవం" కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద కౌన్సిలర్ శంబీపూర్ కృష్ణతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. అనంతరం పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు ప్రజా సేవకులే తప్ప పాలకులుగా అహంభవంతో పాలన చేయకూడదన్నారు. దేశం, రాష్ట్రం సుభిక్షంగా సుపరిపాలన అందించాలంటే ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలంటే అందుకు అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి పన్నుల రూపంలో చెల్లించే డబ్బులు ప్రధానం అన్నారు. అన్ని అభివృద్ధి పనులకు ప్రజలు కట్టే పన్నులే అయినప్పుడు కేంద్రం వాటా, రాష్ట్రం వాటా అని విడదీయడం ఎందుకు, కేంద్రప్రభుత్వం చేసే పనులు వందశాతం కేంద్రం నిధులతోనే చేయాలని కోరారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో రైల్వే పనులు అన్నీ కేంద్రనిధులతో చేస్తామని ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ హామీ ఇచ్చారు. హైదరాబాద్ సిటీ ఆఫ్ లేక్స్, చెరువులు, కుంటలు మురికి కూపాలుగా ఏర్పడి దుర్గంధ పూరితంగా మారాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. దుర్గంధం వెదజల్లే మురికిగుంటల వల్ల ఈగలు, దోమలు పెరిగి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. డెంగ్యూ జ్వరాలతో హాస్పటల్ ఖర్చులు పెరిగిపోయి ప్రజలు అప్పుల పాలయితున్నారని పేర్కొన్నారు. ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉన్న ప్రైవేట్ భూములు, అందులో అక్రమంగా కడుతున్న అపార్ట్మెంట్ లకు శాశ్వత పరిష్కారం చూపి చెరువులను కాపాడాలనీ సూచించారు. పార్టీలు వేరైనా రాజకీయ నేతలుగా సమన్వయంతో ఉంటామని మాకు ఎలాంటి భేషజాలు లేవు, స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేక్ తనకు సోదరుని వంటివాడని పార్లమెంట్ సభ్యులు ఆత్మీయతను వ్యక్తం చేశారు. ప్రకృతి కన్నెర్ర చేస్తే మానవ మనుగడ ఏమవుతుందో కేరళ రాష్ట్రంలోని వయనాడ్‌లో జరిగిన ప్రకృతి విపత్తు నిదర్శనంగా వివరించారు. ఉత్తరాఖండ్, డిల్లీలో సహితం అదే పరిస్థితి నెలకొన్నదని వాపోయారు. హైదరాబాద్‌లో వాతావరణ సమతుల్యత దెబ్బ తినకుండా ఉండాలంటే ప్రతి వ్యక్తి విధిగా కనీసం ఒక్క మొక్కను నాటి దానిని సంరక్షించాలని సూచించారు. 2017లో నెలకు 73 వేల కోట్లు ఉన్న జిఎస్‌టి ఆదాయం ఇప్పుడు 2 లక్షల కోట్లకు చేరుకుంది. 2014లో 11 లక్షల కోట్లు ఉన్న మన దేశ బడ్జెట్ ఇప్పుడు 48 లక్షల కోట్లకు చేరుకుంది. మౌలికవసతులు బాగా పెరిగి డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ వైర్ల సమస్యలు పరిష్కారం చేస్తామనీ ఆయన వివరించారు. అనంతరం ఎమ్మెల్యే కే పి వి కె నందు మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యుల ఐక్యత వలన కాలనీలు త్వరితగెత్తిన అభివృద్ధి సాధిస్తాయని పేర్కొన్నారు. కాలనీకు కావలసిన మౌలిక సదుపాయాలపై ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అసోసియేషన్ సభ్యులు స్థానికులకు వివరించారు. వర సంరక్షణను పెంచి మన సంరక్షణను కాపాడుకోవడానికి ప్రతి వ్యక్తి కట్టుబడి ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.





# మావోయిస్టులపై ట్రాన్స్ జెండర్స్ ఫైటర్ దళం

- దండకారణ్యంలో ఉక్కు పాదం
- యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో సరికొత్త ప్రయోగం

**మణుగూరు ఆగస్టు 3( నినాదం న్యూస్) :**
మావోయిస్టు నక్సల్స్‌ను అణిచివేసే కార్యక్రమంలో భాగంగా సరికొత్త బలగాలైనా ట్రాన్స్ జెండర్స్ జెడ్ ఫైటర్స్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రంగంలోకి దింపుతున్నాయి. ఇప్పటివరకు మావోయిస్టు లను అనిచి వేసేందుకు కేంద్ర బలగాలు గ్రే హౌండ్స్ సిఆర్పిఎఫ్ ఆర్మీ రిజర్వ్ ఏఆర్ తదితరులాంటి బలగాలను ఉపయోగించారు. ఈ ట్రాన్స్ జెండర్స్ బలగాలు సరికొత్త పద్ధతిలో శిక్షణ పొంది దండకార్యంలో బుల్లెట్ల లాగా దూసుకొని పోతారు. ఈ బలగాలికి ఎదురొచ్చే వారు కూడా భయంతో వణికి పోవాల్సిందే ఇలా వీళ్ళ శిక్షణ అత్యంత కఠినంగా భయంకరంగా శిక్షణ ఇచ్చి దండకారణ్యంలో మొదటిసారిగా ప్రయోగిస్తున్నారు. దేశంలో మొదటిసారిగా ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో ఏజెన్సీ జిల్లాలో ఫైటర్స్ ఫోర్స్ పేరిట చేపట్టిన స్పెషల్ రిక్రూట్మెంట్ ఇందులో 9 మందికి చోటు దక్కుతుంది. ఈ తొమ్మిది మందిలో ట్రాన్స్జర్ జెండర్ అత్యంత భయంకరమైనటువంటి శిక్షణ పొంది ఉన్నారు.



మణుగూరు ఆగస్టు 3 శిక్షణ పొందిన ట్రాంజెండర్స్ జెట్టర్ ఫైట్ మహిళా యువతరం ఫోటో

మొదటిసారిగా చత్తీస్గఢ్ దండకారణంలో ఫైటర్స్ ఫోర్స్‌లోని ట్రాంజెండర్స్ కాప్స్ పేరుతో ప్రయోగిస్తారు.

వీరు కేంద్ర పారా మిలిటరీ బలగాలతో కలిసి నక్సల్స్ కౌంటర్ ఆపరేషన్కు సన్నిద్యమవుతున్నారు. వీరు ఉపయోగించే ఆయుధాలు వీళ్ళు శిక్షణ అత్యధికమైన అతి భయంకరమైన శిక్షణతో ట్రాంజెండర్ రిక్రూట్మెంట్ చేపట్టారు. గత ఏడాది ఎంపికైన వివిధ భాగాలకు చెందిన యువకులు యువతులు శిక్షణలు పూర్తిచేసుకుని ట్రాన్స్ జెండర్స్ కార్స్ మొదటిసారిగా దండకారణంలో అడుగు మోపనున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో శాంతిభద్రతలు ప్రాంతాల అభివృద్ధి కోసం 20 21 బస్టర్ ఫైటర్స్ ఫ్లాటును ఏర్పాటు చేసింది చత్తీస్గడ్ ప్రభుత్వం. ఇందులో మొత్తం 21 మంది స్థానిక యువతి యువకులతో బస్టర్ ఫోర్స్ దళాలు పాల్గొంటాయి. వీటిని మొదటిసారిగా ఛత్తీస్గడ్ రాష్ట్రంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన బస్టర్ దంతేవాడ కాంకేరు బీజాపూర్ నారాయణపూర్ సుక్మా కొండగావ్ జిల్లాలో ఈ ట్రాంజెండర్స్ కౌంటర్ ఆపరేషన్ ప్రారంభమైనట్లు తెలుస్తుంది. ఈ ట్రాంజెన్సెస్ ఫైటర్‌లో పురుషులు మినహా 90 మంది మహిళలు కమాండవులు 13 మంది ట్రాన్స్ జెండర్స్ కానిస్టేబుల్స్ ఉంటారు. ఈ ట్రాన్స్ జెండర్స్ ఆపరేషన్‌లో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో మొదటిసారిగా ప్రయోగించి మావోయిస్టు నిర్మూలన కార్యక్రమాల్ని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తుంది. కగారు ఆపరేషన్ నమ్ముకున్న మావోయిస్టు పార్టీకి ఈ ట్రాంజెండర్స్ ప్లాటును ఆపరేషన్ మధ్య యుద్ధ మేఘాలు లాగా దండకారణంలో అల్లుకుని పోతారు. ఇది ఇలా ఉంటే మావోయిస్టు పార్టీ కగార ఆపరేషన్‌ని నమ్ముకుని భారీగా నష్టపోతోంది. ఈ ట్రాంజెండర్స్ ఆపరేషన్‌తో మరింత ఇబ్బందుల్లో పడే అవకాశం ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు మృతి

**కారేపల్లి, ఆగస్టు 03 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల పార్టీ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూనెం రాజు (70)





శనివారం మృతి చెందారు. గతంలో మండల అధ్యక్షుడిగా పనిచేస్తూ, గాంధీనగర్ గ్రామపంచాయతీ కి సర్పంచ్ గా ఎన్నికై అభివృద్ధి చేశారు. ఇటీవల అనారోగ్యానికి గురైన రాజు ను శనివారం కుటుంబ సభ్యులు ఖమ్మం తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మృతుడు రాజు కు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మండల కాంగ్రెస్ నాయకులు పునెం రాజు భౌతికదేహం పై కాంగ్రెస్ కండువా కప్పి నివాళులర్పించారు. మృతుడు రాజు కి నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరలాల్ నాయక్, మల్లెల నాగేశ్వరరావు, బోడ సెట్రామ్ నాయక్, భీముడు నాయక్,దేగల ఉపేందర్ యాదవ్,బాబు నాయక్, సుధాకర్, తొగర శ్రీను పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రజల అవసరాల దృశ్యా మంచినీటి సరఫరాకి అంతరాయం కలిగించకండి

**- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 3 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వివిధ ప్రాంతాలకు చెందిన వాటర్ టాంకర్ యజమానులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదాపూర్వకంగా కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ



పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీలకు సరిపడే విధంగా మంచినీటి ఎద్దడి రాకుండా జలమండలి అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొన్ని కారణాల వలన వివిధ ప్రాంతాలలో వాటర్ సంపులను ప్రభుత్వ అధికారులు సీజ్ చేసిన విషయాన్ని ఎమ్మెల్సీ తెలుసుకొని తక్షణమే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సీజ్ చేసిన వాటర్ సంపులను యధావిధిగా కొనసాగించాలని, ప్రజలకు ఎలాంటి నీటి ఎద్దడి కలగకుండా చూడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి నారాయణ, చంద్ర శేఖర్,రమేష్, స్వామి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖలో పదోన్నతులు కల్పించాలి

**- టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు**

**కారేపల్లి, ఆగస్టు 03 (నినాదం న్యూస్):**
గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పండిట్స్ పీఈటి పోస్టులు అప్గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జివి నాగమల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శి డిఎస్ నాగేశ్వర రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సింగరేణి మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కారేపల్లి, కేజీబీవీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉసిరికాయలపల్లి పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జీవి నాగమల్లేశ్వరరావు, డిఎస్ నాగేశ్వర రావు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న పండిట్, పీఈటి పోస్టులను అప్గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు బకాయిపడ్డ నాలుగు డియర్ నెస్ అలవెన్స్ (డీఏ)లు పెండింగ్ లోనే ఉన్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే డీఏలు ప్రకటించాలని కోరారు. రాష్ట్ర రెండో పిఆర్సీ కమిటీ నివేదికపై ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి 35 శాతం ఫిట్మెంట్ తో పిఆర్సీ అమలు చేయాలన్నారు. చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్న బిల్స్ వెంటనే క్లీయర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక పాఠశాలలో





పనిచేస్తున్న ఎస్జీటీ లకు హెచ్ఎం పదోన్నతులు కల్పించాలని కోరారు. గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని, పండిట్స్ పీఈటి పోస్టులు అప్గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని, సిఆర్టీల సర్వీస్ ను క్రమబద్ధీకరించాలని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రతి నెల ఒకటో తారీఖున సిఆర్టీలకు కూడా వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేవి కృష్ణారావు, బి మంగీలాల్, ఉపాధ్యక్షులు బి సూర్య, ఆర్ నాగలక్ష్మి, కోశాధికారి యం నాగేశ్వరరావు, మండల కార్యదర్శులు టి లకుపతి, యం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

**సింగరేణి బొగ్గు గనులు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా**

## సిపిఎం బస్సు యాత్ర

**మణుగూరు ఆగస్టు 3( నినాదం న్యూస్) :**
తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి కాలరీస్‌కు చెందిన బొగ్గు గనులను ప్రవేట్ వ్యక్తుల చేతిలో పెట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని దీనికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా బొగ్గు గనుల దగ్గరకు బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర వర్గ సభ్యుడు ఎస్ వీరయ్య స్పష్టం చేశారు. శనివారం మణుగూరు సిపిఎం పార్టీ కార్యాలయం నుండి బస్సు యాత్రను బొగ్గు బావల వరకు పీకే వన్ పీకే ఓసి టు ఓసి 4 గనుల వద్దకు బస్సుయాత్రగా బయలుదేరారు. బయలుదేరే ముందు స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి దేశవ్యాప్తంగా బొగ్గు గనులను వేలం వేస్తుంది అన్నారు. దేశ సహజ సంపదలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించబోతున్నదని దీనిలో భాగంగానే శ్రావణ పెల్లి బొగ్గు బ్లాక్లను వేలానికి పెట్టినట్లు ఆయన ఆరోపించారు. దీని కుట్రలో భాగంగానే సింగరేణి ప్రైవేట్ సంస్థలతో పోటీ పడాలని ప్రచారం చేస్తుందని ఆయన ఆక్షేపించారు. ఈ విధానాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కుట్రని ఎదురుకునేందుకు జూలై 29 నుంచి ఆగస్టు 5 వరకు జరిగే సింగరేణి పరిరక్షణ యాత్ర బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలానే ఒకప్పుడు గత ప్రభుత్వం బిజెపి ప్రభుత్వంతో చేతులు కలిపి మోడీ పాలనలో బొగ్గు బావులను ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పాలని నిర్ణయానికి వచ్చి కొన్ని బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేయడంతో సింగరేణి సంస్థ మూతపడే పరిస్థితికి వచ్చిందని ఆయన ఆరోపించారు. సింగరేణి గనులు తెలంగాణ కొంగుబంగారం అని కార్మికుల కష్టంతో సిరులు కురిపిస్తున్నారని కార్మికుల నిత్యం గనుల్లో బలిదానాలు చేస్తున్నారని 75 వేల మంది పర్మినెంట్ కాంట్రాక్టర్ ఉద్యోగుల నిరంతర శ్రమ అధికారుల కృషితో ఈ సింగరేణి కాలరీస్ లాభాలు బాట



లోనికి వచ్చిందని ఆయన అన్నారు. ఈ సింగరేణి ద్వారా వచ్చిన ఆదాయానికి అనేక జిల్లాల్లో విద్య వైద్యం రోడ్లు మంచినీరు ఇతర మౌలిక సదుపాయాలను కోసం వేల కోట్లు నిధులు ఖర్చు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. సింగరేణి సంస్థ నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డివిడెంట్లు పన్నుల రూపంలో ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయలు చెల్లిస్తుందని అలాగే ప్రతి ఏడాది సింగరేణి సంస్థ కేంద్ర ప్రభుత్వానికి 49 వేల కోట్ల రూపాయలు కేంద్రానికి డివిడెంట్ రూపంలో చెల్లిస్తుందని ఆయన అన్నారు. ఇంత చెల్లిస్తున్న సింగరేణి కాలరీస్ విరజిమ్ము సిరుల పంటగానే ఉంటూ రెండు నుంచి మూడు వేల కోట్ల రూపాయల్లో లాభాలు నడుస్తుందని ఆయన అన్నారు. ఈ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గత ప్రభుత్వము ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వము సింగరేణితో వంతులు పాడుతున్నాయని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని నమ్మి 8 మంది ఎంపీలను గెలిపించి కేంద్రానికి పంపిస్తే మొండి చెయ్యి చూపిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇంత దుర్మార్గ చర్యకు పాల్పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం అన్యాయాన్ని అడుక్కోవాల్సి ఉండగా కేవలం విజ్ఞప్తులతో సరిపెట్టు కాలయాపన చేస్తున్నట్లు ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి సిరులు పంటగా వర్ధిల్లుతున్న సింగరేణి కాలరీస్ ని రక్షించి కార్మికుల శ్రేయస్సును కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున ఆయన విజ్ఞప్తి చేశారు. భూపాల్ సిపిఎం రాష్ట్ర వర్గ సభ్యులు కామ్రేడ్ ఆశయ్య స్థానిక నాయకులు జిల్లా పార్టీ నాయకులు బస్సు యాత్రలో పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో ఫ్రైండ్షిఫ్ డే సెలబ్రేషన్స్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 3(నినాదం న్యూస్)**
ఖమ్మం నగరం శ్రీ చైతన్య పాఠశాల ప్రీ ప్రైమరీ పిల్లలకు ఫ్రెండ్షిప్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఎంతో ఆనందంగా పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పిల్లలు పెద్ద ఉత్సాహంతో జరుపుకున్నారు. ప్రతి విద్యార్థి తమ స్నేహితులతో కలిసి ఆనందంగా ఆటలు ఆడారు, గేయాలు పాడారు. పిల్లలందరూ ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని స్వీట్లు తినిపించుకున్నారు. ఈకార్యక్రమంలో శ్రీ చైతన్య సంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజిఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి పిపిటి ఇంచార్జ్ గీత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కత్తితో దాడి వ్యక్తికి తీవ్ర గాయాలు

**ఆళ్లపల్లి ఆగస్టు 2 నినాదం న్యూస్**



తాతపై మనవడు కత్తితో దాడి చేసిన ఘటన మండల కేంద్రంలో చోటుచే సుకుంది. వివరాల్లోకి వెళితే.. లక్ష్మీపురం గ్రామానికి చెందిన మెస్సు దేవయ్య, అతని మనవడు ఇద్దరు గొడవ పడుతు ఒడగా గొడవ నేపథ్యంలో తాతపై కత్తితో దాడి ఎడమ చేతికి తొడకు త్రీవ గాయా లు 108 ద్వారా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు.

## బైకు అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు

**ఆళ్లపల్లి ఆగస్టు 3 నినాదం న్యూస్**



ఓ వ్యక్తి మద్యం మత్తులో మొద్దుల చెరువు మూలమలుపు వద్ద అదుపుతప్పి టువీలర్ బైక్ చెట్టును ఢీకొని లోయలోకి దూసుకెళ్లిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... పెద్ద వెంకటాపురం గ్రామానికి చెందిన గొగ్గెల సురేష్ బంధువుల దశదినకర్మలకు రాఘవపురం వెళ్లి మర్కోడులో ఓ కిరాణ షాపు వద్ద నిత్యవసర సరుకులు తీసుకొని తిరిగి వస్తున్న క్రమంలో ఆళ్లపల్లి మొద్దుల చెరువు మూలమలుపు వద్ద తృటిలో అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో త్రీవ గాయాలయ్యాయి. మండల కేంద్రానికి వెళ్తున్న ప్రయాణికులు గమనించి వెంటనే 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## డబ్బా పాలు వద్దు.. తల్లి పాలు ముద్దు

**- కారేపల్లి మండలంలో కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు**

**కారేపల్లి, ఆగస్టు 03 (నినాదం న్యూస్):**
తల్లిపాలతోనే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యవంతుడవుతాడని, పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలే శ్రేష్టమని ఐసిడిఎస్ సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది అన్నారు. కారేపల్లి మండల వ్యాప్తంగా గత మూడు రోజులుగా అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తు న్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సూపర్వై జర్లు రాధామ్మ, రమణ, గీతబాయి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తలి పాల వల్ల బిడ్డలకు చేకూరే లాభాలను వివరించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్లు, వైద్యులు మాట్లాడుతూ.. ఆరు నెలలపాటు బిడ్డలకు తల్లిపాలే అందించాలని సూచించారు. అంతే కాకుండా గర్భిణీ స్త్రీలు వైద్యుల నియమాలను పాటించాలన్నారు. పుట్టిన బిడ్డకు గంటలోపే ముర్రుపాలు అందించాలన్నారు. డబ్బా పాలు వద్దు, తల్లిపాలే ముద్దు అనే నినాదంతో ర్యాలీని నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాధమ్మ, రమణ, గీతాబాయి, వైద్యులు హిమబిందు, ఝాన్సీ, హెల్త్ సూపర్వైజర్ విజయ కుమారి, అంగన్వాడి టీచర్లు విజయ కుమారి, బేబీ, అరుణ, శాంతి, రఘుపతి, రజిని, లక్ష్మి, హైమా, రోజామణి, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.







## సర్కారు నౌకరి కావాలానే సవాలుతో చదివాలి



**నూతనకల్ ఆగస్టు 3 (నినాదం న్యూస్):** ఉన్నత కొలువుకు ఎంపిక కావాలన్న ఆశయంతో తపించి తమ తల్లిదండ్రులు గర్వపడేలా ఎదిగారు ఆ యువతి. వివరాల్లోకి వెళితే నూతనకల్ మండల పరిధిలోని సోమ్లతండా గ్రామానికి గుగులోతు హుస్సేన్ అంగన్వాడి డిపార్ట్మెంట్ సూపర్డెంట్ సూర్యాపేట, సుజాత స్కూల్ అసిస్టెంట్ గుగులోతు సాయి లిఖిత సేన్ శుక్రవారం వెలువడిన ఫలితాలలో ఇంజనీరింగ్ విభాగంలో ఏఈఈ పబ్లిక్ హెల్త్ ప్రజా ఆరోగ్యం ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఒకటి నుండి 10వ తరగతి వరకు సూర్యాపేట, ఇంటర్మీడియట్ నారాయణ కళాశాల, బీటెక్ ఎన్ఐటి తమిళనాడు రాష్ట్రంలోనే తిరుచూరపల్లి లో సివిల్ ఇంజనీరింగ్ అభ్యసించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుకుంటే ఏదైనా సాధించవచ్చున్న సంకల్పం,తపనతో కష్టపడి చదివి పోటీ పరీక్షలకు రాసేందుకు నా తల్లిదండ్రులు, తమ్ముడు ఎంతో సహకరించారని, దీంతో తను ఏ కోచింగ్ సెంటర్ సహాయం లేకుండా ఏలాంటి శిక్షణ లేకుండా తనకు తాను ఇచ్చుకున్న శిక్షణతోనే పరీక్షలు పూర్తిచేసి తొలి ప్రయత్నం లోని ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు.

## మండల అభివృద్ధికి సహకరిస్తాం

**-ఇన్చార్జ్ ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు**




**కోదాడ,ఆగస్టు 3(నినాదం న్యూస్):** అనంతగిరి మండల అభివృద్ధికి తప్పనిసరిగా తమ సహకారం ఉంటుందని మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం ఆ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా మండలానికి ఇంచార్జ్ ఎంపీడీవో గా, రెగ్యులర్ ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన షేక్ సుష్మాను మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు ,బుర్ర పుల్లారెడ్డి, ఈదుల కృష్ణయ్య, బాబు నాయక్, బుర్ర నరసింహారెడ్డి, మట్టపల్లి రామకోటయ్య, ముత్తినేని కోటేశ్వరరావు ,సత్యనారాయణ, గుండ్లపల్లి వెంకన్న, నాగేంద్రబాబు తదితరులు ఉన్నారు.

## ఉచిత స్వర్ణప్రాసన పంపిణీ




**కోదాడ,ఆగస్టు 3 (నినాదం న్యూస్):** శనివారం పుష్య నక్షత్రాన్ని పురస్కరించుకొని కోదాడ వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత స్వర్ణప్రాసన పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు మున్సిపల్ పరిధిలోని తమ్మరలో గల డాక్టర్ సురేష్ జకోటియా హా స్పటల్ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ జకోటియా మాట్లాడుతూ 16 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ స్వర్ణప్రాసన మందు పంపిణీ జరుగుతుందన్నారు ఈ మందు పిల్లలకు ఇవ్వడం వల్ల పిల్లలలో రోగ నిరోధక శక్తి మానసిక వికాసము సమగ్ర అభివృద్ధి పెరుగుతుందన్నారు ఈ సందర్భంగా వంద మంది పిల్లలకు స్వర్ణప్రాసనమందును ఉచితంగా అందజేశారు.ప్రతి పుష్య నక్షత్రం రోజున ఈ స్వర్ణప్రాసన మందును పిల్లలకు అందించే విధంగా తల్లిదండ్రులు ప్రయత్నించాలన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు వంగవీటి భరత్ చంద్ర ,గడ్డం శ్రీ లక్ష్మీ ప్రసన్న.వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి అనంత చక్రవర్తి, ఐపిసి పబ్బగీత, యాదారాణిచక్ర శ్రీ, మేఘనాథ్, భరత్ ,ఓరుగంటి నిఖిల్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన మండల నాయకులు



**కోదాడ,ఆగస్టు 3 (నినాదం న్యూస్):** అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడపూడి లక్ష్మీనారాయణ ను శనివారం మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి ,నియోజకవర్గ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి , మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, బుర్ర నరసింహారెడ్డి ఉన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాలలో సామూహిక అన్నప్రాసన కార్యక్రమాలు




**హుజూర్ నగర్, ఆగస్టు 3(నినాదం న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుచున్న అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం హుజూర్ నగర్ ఐసిడీఎస్ పరిది అంగన్వాడి 2వ , 5 వ కేంద్రాల లో సాముహిక అన్న ప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 16 అవార్డు కౌన్సిలర్ కారింగుల విజయ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు స్కూల్స్ కు దీటుగా ప్రతిష్టాత్మకంగా అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసినారని ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ కేంద్రంకు వచ్చి సేవలను పొందాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సూపవైజర్ సోమమ్మ, అంగన్వాడి టీచర్లు ఆకుల రజిని, ఎమ్ డి నసీమా బేగం ఆయా ఉమా ఏఎన్ఎం మాధవి, ఆశా కార్యకర్త సాహెరా భాను, వరలక్ష్మి, బాలింతలు, గర్భిణీలు చిన్నారులు పాల్గొన్నారు.

# జాతీయ అవయవదాన దినోత్సవ బ్యానర్ ఆవిష్కరించిన జేసీ

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 03 (నినాదం న్యూస్):** ఆగస్టు మూడవ తేదీ జాతీయ అవయవ దాన దినోత్సవం సందర్భంగా జాతీయ అవయవదాన దినోత్సవ కార్యక్రమం ను తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి.జాతీయ నేత్ర అవయవ దినోత్సవ బ్యానర్ ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ నేత్ర అవయదాన శరీర ప్రాముఖ్యత గూర్చి వివరిస్తూ భారతదేశంలో మొదటగా గుండె మార్పిడి చికిత్స1994 ఆగస్టు 3న జరిగినదని, ఈరోజు నుండి భారత దేశంలో జాతీయ అవయవదాన దినోత్సవం జరుపుతూ వస్తున్నారని, అవయవ దానం, ప్రాణదానం, జీవన్ మృతుడైన సందర్భంలో అవయవ దానం చేస్తుంటారు. దేశంలో అనేక వేల మంది అవయవలేమి తో జీవిస్తున్నారని యాభాగ్యులను రక్షించడానికి అవయవ దానం ఎంతో అవసరమని,




అవయవ దానం దైవ కార్యమని, ఒక్క అవయవ దాత 8 మందికి ప్రాణం పోస్తాదని, అవయవ దానం చేస్తారు.

అందరం అవయవదానంపై అవగాహన కలిగి ఉండి, మరణాంతరం నేత్ర శరీర అవయవ దానం చేసి మానవ మనుబడకు తోడ్పడుదామని జాయింట్ కలెక్టర్ వెంక రెడ్డి అన్నారు.నేత్ర దానాలు 300 పైగాను,122 శరీర దాన కార్యక్రమాలు, అవయవదాన అవగాహన కార్యక్రమంల నిర్వహిస్తున్న అసోసియేషన్ సభ్యులను ఆయన అభినందించారు. ప్రజా కవి కాళోజి తొలి దేహ దానం చేసిన స్ఫూర్తిదాత, వారి విగ్రహం వద్ద అవయవదాన దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి ప్లే కార్డులతో నినాదాలు ఇచ్చి కార్యక్రమం నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మల్లారెడ్డి,శంకర్రావు యాదవ్, ప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్ సామాజికవేత్త, ఉపేందర్ రెడ్డి, డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్, కేదారి, శ్రీలత రెడ్డి, మునగాల పద్మ, నరసింహా రాములు, మల్లిపెద్ది కృష్ణశాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన ఊరంటే ఎంతో ఇష్టం... తెలియని ప్రేమ

**కేసముద్రం, ఆగస్టు 3, (నినాదం న్యూస్):** పుట్టిన ఊరంటే తనకు ఎంతో ఇష్టం.. తెలియని ప్రేమ అని తాళ్లపూసపల్లి సర్పంచ్ రావుల విజితరవిచందర్ రెడ్డి అన్నారు. శనివారం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్, వార్డుసభ్యులకు పదవీవిరమణ సన్మాన కార్యక్రమం జరగగా అధికారులు, ప్రజాప్రతినిధులు వారికి జ్ఞాపికలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన సమావేశం లో సర్పంచ్ రావుల విజితరవిచందర్ రెడ్డి మాట్లాడారు. ఊరికి సేవ చేయడం కోసం సర్పంచ్ పదవి చేపట్టి ఐదేళ్లకాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. తన పదవీకాలంలో గ్రామ అభివృద్ధి కోసం వార్డుసభ్యులు, అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది ఎంతో సహకరించారన్నారు. అదేవిధంగా రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ, పాఠశాలలకు బెంచీల వితరణ, విద్యార్థులకు నోట్ బుక్కులు, ఇతర వస్తువులు అందజేసినట్లు ఆమె పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో భాగంగా తల్లిదండ్రుల పేరుపై 20 గుంటల భూమిని జడ్పీ హైస్కూల్ కోసం దానం చేసినట్లు తెలిపారు. గ్రామంలో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసినట్లు తెలిపారు. నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయించి నిర్మాణాన్ని పూర్తి చేయించినట్లు చెప్పారు.సొంత గ్రామం అంటే తనకు యేనలేని మమకారం అని అన్నారు.




పదవి ఉన్న లేకున్నా గ్రామ అభివృద్ధి కోసం తాను ఎల్లవేళలా సహకరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రావుల నవీన్ రెడ్డి, హై స్కూల్ హెచ్ఎం కోట కనకయ్య, కమిటీ సభ్యులు గొర్రె వెంకన్న, సభ్యులు ఆకుల సోమయ్య, గ్రామ స్పెషల్ ఆఫీసర్ కనకయ్య, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రమీల, స్కూల్ ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కోల దర్గయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల కల సాకరమైన రోజు

**-జాబ్ క్యాలెండర్ పై మహబూబాబాద్ జిల్లాఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు పెరుమాండ్ల చరణ్ గౌడ్**

**కేసముద్రం, ఆగస్టు 3, (నినాదం న్యూస్):** కేసముద్రం మండల కేంద్రంలోఎన్ ఎస్ యూ ఐ మహబూబాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు సముద్రాల మహేష్ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎల్సి బలమూరి వెంకట్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల చరణ్ గౌడ్ విచ్చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీళ్లు, నిధులు,నియామకాలు ముఖ్య అంశాలుగా తెలంగాణ ఉద్యమం జరిగి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కూడా గత పదేండ్ల పాలనలో నియామకాలు జరగలేదు, జాబ్ క్యాలెండర్ ప్రకటించలేక పోయారు కాని రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే జాబ్ కల్గుతుందని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా జాబ్ క్యాలెండర్ అసెంబ్లీ సాక్షిగా ఉప



ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో విడుదల చేయడం ప్రతి ఒక్క నిరుద్యోగికి పది సంవత్సరాల కల సహకారం అయిన రోజు ,కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పక్షాన ఉండి ప్రతి హామీని అమలు చేసే పార్టీ అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ కేసముద్రం మండల ఉప అధ్యక్షుడు చింటూ జనరల్ సెక్రటరీ ప్రశాంత్ గౌడ్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు నూనె ప్రశాంత్, అచుత్ , ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## కల్వలలో "విద్యుత్ శాఖ - పొలంబాట" కార్యక్రమం

**కేసముద్రం, ఆగస్టు 3, (నినాదం న్యూస్):** కర్నాటి వరుణ్ రెడ్డి ఐ.ఏ.ఎస్, సిఎండీ. /టీజీ ఎన్పిడీసీఎల్ ఆదేశాల ప్రకారం, మహబూబాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఇనుగుర్తి సెక్షన్ కల్వల గ్రామంలో ఈరోజు 03/08/24న "విద్యుత్ శాఖ - పొలంబాట" కార్యక్రమాన్ని, రైతుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. సుమారుగా 25 మంది రైతు సోదరులు మరియు 10 మంది వ్యవసాయ మహిళా సోదరిమణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. "విద్యుత్ శాఖ - పొలం బాట" ముఖ్య ఉద్దేశాన్ని మహబూబాబాద్ డివిజనల్ ఇంజనీర్ పెరుమళ్లపెల్లి విజయ్ వివరిస్తూ 1) వంగిన స్తంభాలను సరి చేయడం , 2)విరిగిన లేదా ప్రమాదకరంగా ఉన్న స్తంభాలు మార్చడం 3)కిందకు వేలాడుతూ ప్రమాదకంగా ఉన్న లూజు లైన్ ను సరి చేయడం, మొదలగునవి చేస్తామని, అలాగే రైతులకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని, మరియు రైతులు భద్రత సూత్రాలను మరియు విద్యుత్ పొదుపు పాటించాలని కోరారు. ముఖ్యంగా, రైతులు తమ మోటార్స్ దగ్గర, తగిన కెపాసిటీ కలిగిన కెపాసిటర్స్ ను వాడాలని కోరుతూ, ప్రయోగాత్మకంగా వారికి కెపాసిటరును మోటర్ దగ్గర అమర్చి చూపించి తగ్గిన కరెంటు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు కెపాసిటర్లను అమర్చుకోవడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమం గురించి , రైతు సోదరులు హర్షం వ్యక్తం చేసి విద్యుత్ శాఖా



పనితీరు పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే రైతులు తమ యొక్క సమస్యలను అధికారుల కు తెలిపారు. ఆ ప్రాంతంలో 7 ఒంగిన స్తంబాలని సరిచయటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఏ డీ ఈ శ్రీనివాసులు, ఏ . ఈ శశిధర్ , లైన్ ఇన్స్పెక్టర్ రత్నం రాజు , లైన్ మెన్ శ్రీను , లైన్ మెన్ యశ్వంత్ ,జూనియర్ లైన్ మెన్ పరమేష్, మరియు విద్యుత్ శాఖ సిబ్బంది జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, యువ నాయకులు తరాల వీరేశ్ యాదవ్, మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

- **రుణమాఫీ అయిన రైతులకు కొత్త రుణాలు మంజూరు**
- **రైతులకు ఏడు కోట్ల రుణాలు మాఫీ**

**కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి. శ్రీనివాసరెడ్డి**

**కోదాడ,ఆగస్టు 3 (నినాదం న్యూస్):** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని పిఎసిఎస్ కార్యాలయంలో వైస్ చైర్మన్ బుడిగం. నానితో కలిసి రుణమాఫీ అయిన రైతులకు తిరిగి కొత్త రుణాలును మంజూరు చేసి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘంలో మొత్తం 2380 మంది రైతులు ఉండగా ఇప్పటివరకు 1500 మంది రైతులకు ఏడు కోట్ల రూపాయలు ప్రభుత్వం రుణమాఫీ చేసిందన్నారు. వివిధ కారణాల వల్ల మాఫీ కానీ రైతులకు ఆగస్టు 30 లోపు రైతులందరి



రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తుందన్నారు. సాగర్ లో నీటి నిల్వ డెడ్ స్టోరేజీ లో ఉన్నప్పటికీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎడమ కాలువ రైతులకు సాగర్ నీటిని విడుదల చేయడం పట్ల రైతులందరి పక్షాన వారికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ మంద. వెంకటేశ్వర్లు, రైతులు చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,నాగలక్ష్మి, దశరథ, తిరపయ్య,విజయ్, ఉపేంద్రమ్మ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల తొలగింపు

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 03 (నినాదం న్యూస్):** హై కోర్ట్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యం లో టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, పోలీసుల వారి సహకారంతో శనివారం ఉదయం జీ డబ్ల్యూ ఎం సి లిమిట్స్ లోని ఎఫ్ టి ఎల్ పరిధిలో గల 19 అక్రమ నిర్మాణాలను ను తొలగించడం జరిగినది.బల్దియా సిటీ ప్లానర్ శైలజ సారథ్యంలో కోట చెరువు ఎఫ్ టి ఎల్ పరిధి లో 4, చిన్న వడ్డేపల్లి చెరువు ప్రాంతం లో 8 నిర్మాణాల తో పాటు హన్మకొండ జిల్లా పరిధి



బంధం చెరువు ఎఫ్ టి ఎల్ లో ఉన్న 7 నిర్మాణాలైన ఏసిసి షేడ్స్, కాంపౌండ్ వాల్స్ ను తొలగించారు.

## గుండు పాపులు మృతి కాంగ్రెస్ కు తీరని లోటు...



**హుజూర్ నగర్, ఆగస్టు 3(నినాదం న్యూస్ ):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, హుజూర్ నగర్ కల్లుగీత సొసైటి మాజీ అధ్యక్షులు, గుండు పాపులుగౌడ్ శనివారం గుండె పోటు తో మృతి చెందారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులు పాపులు పార్థివ దేహం పై మూడు రంగుల పార్టీ జెండా ఉంచి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పట్టణ కాంగ్రెస్పా ర్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ అన్నారు. ఈ కార్యక్రమంలో లో కాంగ్రెస్ పార్టీ ఐ ఎన్ టి యూ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యారగాని నాగన్న గౌడ్, గల్లా వెంకటేశ్వర్లు,జక్కుల మల్లయ్య, కస్తాల శ్రావణ్ కుమార్, చిట్యాల అమర్ నాద్ రెడ్డి, మేళ్లచెర్వు ముక్కంటి, కోల మట్టయ్య, గీత కార్మిక సంఘం సొసైటీ అధ్యక్షులు వల్లపు దాసు కృష్ణ బెల్లంకొండ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. పారిశుద్ధ్య కార్మికుడు రవి మృతి..... హుజూర్ నగర్ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో ఔట్సోర్సింగ్ విభాగం లో పనిచేస్తున్న కార్మికుడు మేళ్లచెరువు రవి శనివారం తెల్లవారుజామున గుండెపోటు తో మరణించారు. రవి మృతి పట్ల మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది సంతాపం తెలిపి నివాళులు అర్పించారు.

## నేడు రెయిన్‌బో స్కూల్లో ఉచిత విద్య కోసం ప్రవేశ పరీక్ష



**చింతపల్లి, ఆగస్టు 3(నినాదం న్యూస్):** మండలంలోని వి టి. నగర్ (మాల్ ) పట్టణ కేంద్రంలోని రెయిన్బో స్కూల్లో ఉచితంగా విద్య నభ్యసించడానికి నేడు పేద, ఆర్థికంగా వెనుకబడిన కులాల విద్యార్థులకు పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పాఠశాల డైరెక్టర్ ఖాజా నవా తెలిపారు. మండలంలోని వి టి నగర్ లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.రెయిన్బో బెర్నర్స్ లీ ఎడ్యుకేషన్ సొసైటీ అండ్ హ్యాపీ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్స్ రాజ్ కుమార్ సావత్, లూయిస్ విన్సెంట్ ,ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్షిప్ టెస్టునిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండలంలోని ఆర్థికంగా వెనుకబడిన 5 గురు మెరిట్ విద్యార్థులకు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ , వెనుకబడిన వో .సి , విద్యార్థుల కు పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.. ఫలితాలలో ప్రతిభ కనబరిచిన పిల్లలకు 7.8, తరగతుల విద్యార్థులకు టెస్టు తర్వాత 8, 9,10 మూడు సంవత్సరాలు ఉచితంగా విద్యను అందిస్తామని ఆయ న తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ వీరేశం ,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 03 (నినాదం న్యూస్):** తెలంగాణ వచ్చినప్పుడు మాదిగ ఉప కులాలను న్యాయం చేస్తానని దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారు భారత రాజ్యాంగంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు మాదిగ ఉప కులాలు అందుకోవడంలో ఎన్ని రోజులు నష్టపోయారని ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన చారిత్రాత్మకమైన తీర్పుతో ఎన్నో ఏళ్ల నుంచి మాదిగ పోరాటానికి వారి కృషి ఫలించింది అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటానికి సానుకూలంగా తీర్పురావటం హర్షనీయమని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి ఎస్సీ వర్గీకరణ కోసం పనిచేసిన ప్రతి ఒకరికి మాదిగ ఉప కులాల సామాజిక వర్గానికి రుణపడి ఉంటుందని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



ఆదివారం | తెలంగాణ
4 ఆగస్టు 2024
www.ninadam.co.in

# యర్రవరం సహకార సంఘంలో గోల్మాల్...?

**-66 మంది రైతు రుణాలను ఆన్లైన్ లో నమోదు చేయని వైనం...?**

**-లబోదిబో మంటున్న రైతులు**




**కోదాడ,ఆగస్టు 3(నినాదం న్యూస్):**
కోదాడ మండల పరిధిలోని ఎర్రవరం సహకార సంఘంలో 66 మంది రైతుల రుణాలను ఆన్లైన్లో నమోదు చేయకపోవడంతో పెద్ద దుమారం లేచింది. రైతులు అధికారులను సంవత్సరం రెండు సంవత్సరాలు తీసుకున్న రుణాలను ఎందుకు నమోదు చేయలేదు అని ప్రశ్నిస్తున్నారు.రాష్ట్రంలో దేశంలో ఉన్న అధికారుల అందరికీ ట్రాన్స్ఫర్లు ఉంటాయి కానీ సహకార సంఘ అధికారులు సీఈవోలు ట్రాన్స్ఫర్లు లేకపోవడంతో సహకార సంఘ కార్యాలయంలో ఆడింది ఆట పాడింది పాటగా తయారైంది. వాళ్లకు అనుకోవుగా ఉన్న సిబ్బందిని ఏర్పాటు చేసుకొని ఇస్తాను సారంగా వ్యవహరిస్తున్నారు అన్నదానికి ఇదొక ఉదాహరణగా మిగులుతుంది. మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో నీ పిఎసిఎస్ కార్యాలయంలో 1080 మంది సభ్యులు రుణాలు తీసుకోగా వారిలో బిక్యతండా నుండి 304 మంది ఎర్రవరం నుండి 420 మంది రామలక్ష్మీపురం నుండి 360 మంది సహకార సంఘం నుండి రుణాలు తీసుకున్నారు. వారిలో ఇప్పటివరకు 449 మందికి రుణమాఫీ జరిగింది. ఇదిలా ఉంటే బిక్యతండా గ్రామంలోనే 304 మంది లో సుమారు 40 మందికి పైగా సహకార సంఘంలో రుణాలు ఇచ్చి వాటిని ఆన్లైన్లో నమోదు చేయలేదని సమాచారం. దీంతో బిక్యా తండ గ్రామానికి చెందిన గుగులోతు సుజాత 80000 రుణం తీస్తుంది. 13000 వడ్డీ అయినది 93000 రుణం ఉండగా. ఆమె పేరును ఆన్లైన్లో నమోదు చేయలేదు. దీంతో ఆమెకు రుణమాఫీ కాలేదు. ఏం చేయాలో పాలు పక పిఎసిఎస్ కేంద్రానికి వెళ్లి అధికారులను నిలదీశారు. కొంతమంది డిసిఒ కార్యాలయానికి వెళ్లారు. తీరా అధికారులు ఆరా తీయడంతో సుమారు 66 మంది రుణాలు తీసుకున్న వ్యక్తులను ఆన్లైన్లో నమోదు చేయలేదని అధికారులు తెలుసుకున్నారు. ఈ సంఘటన బయట పడడంతో శుక్రవారం నాడు పిఎసిఎస్ కార్యాలయంలో డైరెక్టర్లతో సమావేశం నిర్వహించి అధికారులను చైర్మన్ ని నిలదీశారని గ్రామస్తులు తెలిపారు. దీంతో డిసిఓ కి 66 మందికి రుణాలు మంజూరు చేయాలి అని రాసి పంపించినట్లు తెలిపారు.

**డిసిఓ పద్మ వివరణ:**
ఎర్రవరం పిఎసిఎస్ లో 66 మంది పేర్లు రుణాలు తీసుకున్న విషయాన్ని ఆన్లైన్లో నమోదు చేయలేదు అన్న విషయం మా దృష్టికి వచ్చింది. దీనిపై విచారించి వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటాము. చైర్మన్ ని రిపోర్టు పంపించమని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసి ఉన్నాము.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 03 (నినాదం న్యూస్):**
వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన తక్కలపల్లి గోపాల్ రావు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న మరణించగా శనివారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన, అనంతరం ఇల్లంద గ్రామానికి చెందిన తక్కలపల్లి సుధాకర్ సతీమణి అంజలిదేవి అనారోగ్యంతో బాధపడుతున్న మరణించగా శనివారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, తదనంతరం కడారిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పింగిల్లి రాజామల్లారెడ్డి తండ్రి గారైన పెద్ద కొండా రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అదే గ్రామానికి చెందిన నాంపల్లి సమ్మయ్య సతీమణి భాగ్యమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెని పరామర్శించి, మనోధైర్యం కల్పించి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజీ ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మైనారిటీ నాయకులు మహమ్మద్ చోటు వలీ, కృష్ణ రెడ్డి, పోశాల వెంకన్న గౌడ్, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, కౌన్సిలర్ సుధీర్, మాజీ జడ్పిటిసిలు కమ్మగోని ప్రభాకర్ గౌడ్, పాలకుర్తి సారంగపాణి, సాయికుమార్ పట్టణ నాయకులు సిలువేరు శ్రీధర్, కీమా నాయక్, యువ నాయకులు చిటూరి రాజు, మహిళ నాయకురాలు తీగల సునీత గౌడ్, పట్టణ, మండల, గ్రామ, స్థాయి నాయకులు, కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి

- **నడిగూడెం మండలం తహసిల్దార్ కార్యాలయం ఎదుట దళితుల ఆందోళన**
- **ప్రభుత్వ భూమిలో ఎర్రజెండాలతో నిరసన**



**కోదాడ,ఆగస్టు 3(నినాదం న్యూస్):**
ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిరిపురం గ్రామానికి చెందిన దళితులు శనివారం ధర్నా నిర్వహించారు.సిరిపురం రెవెన్యూలో సర్వే నెంబరు 311లో ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేస్తున్నారని దళితులు ప్రభుత్వ భూమిలో ఎర్ర జెండాలతో ఆందోళన చెప్పట్టారు.గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు భూమిని కబ్జాచేసి సాగుచేస్తున్నారని ఫిర్యాదు చేయగా వారిపై కేసు నమోదు చేసి ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి కాకుండా చూడాలని కోరారు.భూమిలేని నిరుపేదలకు పట్టాలి వ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ వినతి పత్రం అంద జేశారు. చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.


## భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఐనవోలు మండల నూతన కమిటీ ఎన్నిక



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 03 (నినాదం న్యూస్):**
భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం (బి ఎన్ ఆర్ కె ఎస్) ఐనవోలు మల్లికార్జున స్వామి వారి దేవస్థానం ఆవరణలో ఐనవోలు మండల పరిధిలోని గ్రామాల్లో నుండి భవన నిర్మాణ కార్మికులందరూ కలిసి వచ్చి మండల సమావేశం ఏర్పాటు చెసుకోవడం జరిగినది.ఈ యొక్క సమావేశం, బి ఎన్ ఆర్ కె ఎస్ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి, నర్రా నరేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిలుగా ఎస్ కె అలి,బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,పంకెర్ల కుమారస్వామి యాదవ్ బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర కార్యదర్శి, హనుమకొండ జిల్లా ఇంఛార్జి, తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు హాజరై వారు ఇరువురు కార్మికులు నుద్దేశించి మాట్లాడుతూ మన సంఘం చేసిన పోరాటాల ఫలితంగా వచ్చిన విజయాలను వివరించారు, అలాగే భౌష్యత్ లో దిశా నిర్దేశం కార్మికులకు సూచించారు. అనంతరం ఐనవోలు మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.హనుమకొండ జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి, నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నా కమిటీని ఉద్దేశించి మాట్లాడుతూ ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ యొక్క కమిటీ మన సంఘం నిబంధనలకు కట్టుబడి ఉండాలని, కార్మికుల కోసం నిరంతరం కృషి చేయాలని, ప్రతి నెలా 20 తేదిన మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి సంవత్సరం సంఘం సభ్యులు కార్మికులు సభ్యత్వం తప్పకుండా తీసుకోవాలని, అట్లాగే బి ఎన్ ఆర్ కె ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలయ్య ఏ పిలుపు ఇచ్చినా ముందు వరుసలో ఉండి పోరాటాలకు సిద్ధంగా ఉండాలని,మన వేల్ఫర్ బోర్డును కాపాడుకోవాలని,దొంగ లేబర్ కార్డులను ఇప్పించే వారిని పట్టుకోవాలని, దొంగ లేబర్ కార్డులను తొలగించేంత వరుకు పోరాటం చెయ్యాలని పిలుపునిచ్చారు.

**ఐనవోలు మండలం ఎన్నికైన కమిటీ :** అధ్యక్షుడు మొటక సత్తయ్య, ఉపాధ్యక్షులు నీరటి కుమారస్వామి, ఎం డి పాషా, జున్ను సారయ్య, ప్రధాన కార్యదర్శి ఇండ్ల క్రిష్ణా, కార్యదర్శులు కట్కూరి చంద్రమౌళి, ముంజ మల్లేశం, జిట్టాబోయిన ప్రభాకర్, ప్రచార కార్యదర్శిలు, లింగాల లక్ష్మణ్, కాయిత రాజు, కోశాధికారి గుండె శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు,పిట్టలసాంబయ్య, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భవన నిర్మాణ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలు చిన్నపిల్లలకు క్రమశిక్షణ కలిగిన నిలయాలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 03 (నినాదం న్యూస్):**
చిన్నపిల్లలను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించినట్లయితే ఆహారపు అలవాటులతో పాటు క్రమశిక్షణ కలిగిన నిలయాలుగా ఉంటాయని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. తల్లిపాల వారోత్సవ సందర్భంగా శనివారం డివిజన్ లోని నానామీయా తోటలోని కరీమాబాద్ అంగన్వాడీ సెక్టార్ సూపర్వైజర్ మాధవి అధ్యక్షతన జరిగిన సమావేశానికి 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి, ముఖ్యఅతిథిగా హాజరై అన్నప్రాసన కార్యక్రమాన్ని ప్రారంభించి బాలామృతాన్ని అందజేశారు. ప్రభుత్వం తరపున అందించు పౌష్టికాహారాన్ని బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరినారు. అంగన్వాడి సూపర్వైజర్ మాధవి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్సుకరమని బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టించాలని తల్లులను కోరినారు. అంగన్వాడి కేంద్రాలలో బాలింతలు గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు ఆరోగ్యం ఉండడానికి వైద్య సిబ్బందిచే పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నర్మద, అంగన్వాడి టీచర్లు జ్యోతి,మాధవి, శ్రీదేవి, జీనత్, ఆశా వర్కర్లు వీణ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## జిజిహెచ్‌లో తల్లిపాల వారోత్సవాలు




**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 3 (నినాదం న్యూస్) :** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా డిచ్ పల్లి సిడిపిఓ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ప్రతిమ రాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 9 నెలలు మోసి కన్న బిడ్డలను పెంచడంలో తల్లి పాత్ర ప్రముఖమైనదని ,తల్లిపాలలో అద్భుతమైన శక్తి ఉంటుందని, పుట్టిన బిడ్డకు వెంటనే పాలు ఇవ్వడం చాలా అవసరమని తెలిపారు. దీనిపై అవగాహన కల్పించేందుకు ఆగస్టు 1-7తేదీ వరకు ప్రపంచ దేశాలలో తల్లిపాల వారోత్సవాలను జరుపుకుంటారని తెలిపారు. తల్లిపాలు బిడ్డలకు పోషకాలను అందించడమే కాకుండా పసి వయసులో వ్యాధుల బారిన పడకుండా కాపాడుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి స్వర్ణలత, కోఆర్డినేటర్ రంజిత్ ,అంగన్వాడీ టీచర్లు సురేఖ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌లో ఆర్కిడ్ విద్యార్థుల ప్రతిభ




**హుజూర్ నగర్, ఆగస్టు 3(నినాదం న్యూస్):**
సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో భాగంగా ఆర్కిడ్ స్కూల్ కు చెందిన విద్యార్థులు శ్రీశాంత్ , లక్ష్మీ శ్రీ చైత్ర అండర్ 12 విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని మొదటి బహుమతి సాధించి మెదక్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఇట్టి విద్యార్థులను పాఠశాల చైర్మన్ గెల్లి రవి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రసాద్, సరిత వ్యాయామ ఉపాధ్యాయుడు నాగు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పబ్లిక్ క్లబ్‌ను అభివృద్ధి చేస్తాం: కొప్పుల వేణా రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 ( నినాదం న్యూస్) :**
సభ్యులు ప్రజల సహకారంతో సూర్యాపేట పబ్లిక్ క్లబ్ ను అభివృద్ధి చేస్తామని నూతన ప్రధాన కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆడిటోరియంలో సూర్యాపేట ఆర్డిఓ క్లబ్ గౌరవ అధ్యక్షుడు వేణుమాధవ్ ఎన్నికను నిర్వహించారు. క్లబ్ సభ్యులు నూతన కార్యదర్శిగా ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో పనిచేసిన కమిటీ నిధులను దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. మాజీ మంత్రి నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సహకారంతో క్లబ్ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఉపాధ్యక్షులుగా మద్రు హనుమంతరావు, సహాయ కార్యదర్శిగా దశరథ, కోశాధికారిగా కక్కిరేని శ్రీనివాస్, సభ్యులుగా శెనగాని రాంబాబు, పోలెబోయిన నరసయ్య, గవ్వ కేశవరెడ్డి, నిమ్మల వెంకటేశ్వర్లు, బత్తిని వెంకటేశ్వర్లు, రాచకొండ శ్రీనివాస్ ,గవ్వ కృష్ణారెడ్డి, చల్ల సత్యనారాయణ ఎన్నికయ్యారు.

## సమీక్ష సమావేశానికి నివేదికలు సిద్ధం చేయాలి

- **అన్ని శాఖల అధికారులు కార్యాచరణ ప్రణాళికలను సమావేశానికి తేవాలి**
- **ఆర్డీవో కార్యాలయంలో మంత్రి సమావేశంపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష**



**కోదాడ,ఆగస్టు 3(నినాదం న్యూస్):**
కోదాడ పట్టణం లోని కాశీనాథం ఫంక్షన్ హాల్ లో ఈనెల 5న విద్యా, వైద్య ,ఆర్ అండ్ బి ,ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నిర్వహించే సమీక్ష సమావేశానికి అన్ని శాఖల అధికారులు కార్యాచరణ నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్ ఆదేశించారు. శనివారం కోదాడ ఆర్డీవో కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ముందస్తు సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆయా శాఖల్లో నెలకొని ఉన్న సమస్యలు పెండింగ్ లో ఉన్న పనులు ప్రస్తుతం జరుగుతున్న పనితీరు భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యాచరణ తదితర అంశాల్లో అధికారులు నివేదికలతో మంత్రి సమావేశానికి హాజరు కావాలన్నారు సమావేశానికి గైర్హాజరు అయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓ సూర్యనారాయణ నీలు సువర్ణ రేఖ సతీష్ తాసిల్దార్ సాయి గౌడ ఎంఈఓ సలీం షరీఫ్ ఏ ఈ హర్ష తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో పాడి గేదె మృతి

**- నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**



**డోర్నకల్ /మరిపెడ ఆగష్టు 03(నినాదం న్యూస్):**
విద్యుదాఘాతంతో పాడి గేదే మృతి చెందిన సంఘటన మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని వీరారం శివారు బాల్యతండ గ్రామపంచాయతీ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. విద్యుత్ ట్రాన్స్ఫారం తక్కువ ఎత్తులో ఉండడంతో మేతకు వెళ్లిన గేదెకు కరెంటు వైర్లు తగిలి,అక్కడికక్కడే మృతి చెందింది.సుమారు ఎనభైవేల రూపాయల విలువ చేసే పాడిగేదె మృతి చెందడంతో బాధిత రైతు బోడ అమర్ సింగ్ కన్నీటి పర్యంతమయ్యారు.విద్యుత్ అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్నగానీ ట్రాన్స్ఫారం వైర్లను సరి చేయలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం నిరుపేద రైతుకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వారు కోరారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : సిఐ



**తుంగతుర్తి,ఆగస్టు3(నినాదం న్యూస్):**
మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని నాగారం సిఐ రఘువీర్ రెడ్డి అన్నారు. శనివారం నాగారం మండలము ఫణిగిరి గ్రామములో గల మేరీ మదర్ ఆఫ్ హోప్ ఉన్నత పాఠశాలలో విధ్యార్థుల కు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు.సిఐ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల యువత గంజాయి తదితర మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారనీ,మాదక ద్రవ్యాలతో అనారోగ్యం పాలై జీవితం అంధకారమవుతుందని అన్నారు.ఆన్లైన్ గేమ్ లకు దూరంగా ఉండాలన్నారు.విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమాల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండడంతోపాటు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.మైనర్లు వాహనాలు నడపొద్దన్నారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని,క్రమ శిక్షణతో కూడిన చదువు వలన ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు.ఇట్టి కార్యక్రమములో నాగారం ఎస్ఐ ఐలయ్య,హెడ్ కానిస్టేబుల్ వెంకన్న,కానిస్టేబుల్ ఎల్లయ్య పాఠశాల యజమాన్యం,విద్యార్థులు పాల్గొన్నారు.

## డి. శ్రీనివాస్ సేవలు చిరస్మరణీయం

**-డీఎస్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కౌన్సిల్ లో తీర్మాణం**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 3 (నినాదం న్యూస్) :**
మాజీ మంత్రివర్యులు, రాజ్యసభ సభ్యులు డి.శ్రీనివాస్ మరణం ఎంతో బాధాకరమని నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. శనివారం మున్సిపాల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి డీఎస్ మృతికి సంతాపంగా మౌనం పాటించారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు డీఎస్ చేసిన కృషి, నగర అభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. డిఎస్ రాష్ట్ర రాజకీయాలలో తనదైన శైలిలో ప్రజలకు ఎంతో సేవ చేశారని , నగర అభివృద్ధికి దోహదపడ్డారని అయన గుర్తుగా నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తాలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ ధర్మపురి అరవింద్ ఇచ్చిన అభ్యర్థన మేరకు కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రవేశపెట్టిన తిర్మనాన్ని సభ్యుల మద్దతుతో ఆమోదం పొందినట్లు తేలిపారు. ఈ సమావేశానికి నగర శాసన సభ్యులు ధనపాల్ సూర్యనారాయణ, మున్సిపాల్ కమిషనర్ మంద మకరంద్ , కర్పోరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## చెరువులపై పూర్తి హక్కులు గంగపుత్రులకే ఉండాలి

**-జిల్లా గంగపుత్ర నాయకులు**



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 3 (నినాదం న్యూస్) :
చెరువు లపై పూర్తి హక్కులు గంగపుత్రులకే ఉండాలని రాష్ట్ర ఫిషరీస్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను నిజామాబాద్ జిల్లా గంగపుత్ర అభివృద్ధి కమిటీ కోరారు. శనివారం హైదరాబాద్ లోని మత్స్య భవన్ లో నిజామాబాద్ జిల్లా గంగపుత్ర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పల్లికొండ అన్నయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ఫిషరీస్ కార్పోరేషన్ చైర్మన్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మెట్టు సాయికుమార్ ను శాలువా, పూల బొకే తో ఘనంగా సన్మానించారు. అనంతరం గంగపుత్రులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు విన్నవించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ లో నాణ్యమైన చేప పిల్లల ను పంపిణీ చేయాలని, అర్సపల్లి లో గల మత్స్యశాఖ కార్యాలయం దగ్గర గల స్థలం లో హెూల్ సేల్ చేపల మార్కెట్ నిర్మాణానికి వెంటనే టెండర్లు పిలవాలని, చెరువుల పై పూర్తి హక్కులు గంగపుత్రులకే ఉండాలని, గంగపుత్రులు ఉన్నచోట సొసైటీ లలో ఇతరులకు కొత్త సంఘాలు చేయకుండా జీవో తీసుకురావాలని, బిసి ఏ గ్రూపు లో కి ఏ ఇతర కులాలను చేర్చ కుండా చూడాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్షి బాల గంగాధర్, గౌరవ అధ్యక్షులు బట్టు నరేంధర్, లీగల్ అడ్వయిజర్ దుబ్బాక రవి కుమార్, నాయకులు కోరట్ పల్లి ఆనంద్, మాడవేడి వినోద్ కుమార్, సుధీర్, సాయిలు, పెద్దన్న, లింగం, గంగాధర్, బాలయ్య, పోతన్న తదితరులు పాల్గొన్నారు..

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 3 (నినాదం న్యూస్) :**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్ కు నిజామాబాద్ జిల్లా కమిటీ సంఘం జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణలు ఇచ్చిన పిలుపు మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు కామారెడ్డి సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ మేరకు వెంటనే కుల గణన చేపట్టి, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. అప్పుడే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీసీల ప్రాతినిత్యం పెరుగుతుందని, చట్టసభల్లోకి బీసీలు అధికంగా అడుగుపెట్టే అవకాశాలు ఏర్పడతాయని పేర్కొంది. 42శాతం రిజర్వేషన్ల కల్పనతో సామాజిక న్యాయం చేకూరుతుందన్నారు. తమ డిమాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విన్నవించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని అదనపు కలెక్టర్ అంకిత్ హామీ ఇచ్చారన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్
- ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

**జగిత్యాల, ఆగష్టు 3 (నినాదం న్యూస్ ):** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసన కార్యక్రమంలో రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన 64 సీసీ కెమెరాలను డాక్టర్స్ అసోసియేషన్, మెడికల్ షాప్ ఓనర్స్, స్థానిక వ్యాపారులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని,నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. పట్టణ, మండల, అన్ని గ్రామాల ప్రజలు, వ్యాపారులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని,






దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు. సిసి కెమెరాల ద్వారా సేకరించిన సాక్ష్యాల ద్వారా నేరస్థుడు పాల్పడిన నేరాన్ని కోర్టు నిరూపించ వచ్చని అన్నారు. ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపారు. సీసీ కెమెరాలను ప్రధాన రోడ్డు మార్గాల్లో ఏర్పాటు చేయడం ద్వారా జరిగిన రోడ్డు ప్రమాదాలపై తగు సమీక్షా జరిపి రోడ్డు ప్రమాదాల నివాణకు తగిన జాగ్రత్త లో తీసుకోవచ్చు అన్నారు. జిల్లా ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటులో ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో సహాయ సహకారాలు అందించిన డాక్టర్స్ అసోసియేషన్, మెడికల్ షాప్ ఓనర్స్, మరియు వ్యాపారులను జిల్లా ఎస్పీ గారు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చంధర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు.

## కేరళ వరద బాధితులను ఆదుకోవాలి

- బాధితుల కోసం విరాళాలు సేకరించిన సిపిఎం నాయకులు



**జమ్మికుంట, ఆగష్టు 3 (నినాదం న్యూస్):**
కేరళ రాష్ట్రం వయనాడులో సోమవారం అర్ధరాత్రి వర్షం చేసిన ప్రళయ నాదానికి ఊళ్ళకు ఊర్లు స్మశానాలు అయ్యాయని, కొండలు అమాంతం వచ్చి ఇళ్లను కబళించాయని వందలాదిమంది చనిపోయారని,ఈ విపత్తు నుండి క్షతగాత్రులను, ప్రజలను కాపాడాలని, బాధితులను అన్ని విధాల ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రోజున కేరళ వరద బాధితుల సహాయార్థం జమ్మికుంటలో విరాళాల సేకరించి వాసుదేవా రెడ్డి మాట్లాడారు. జడివానకు ముంచెత్తిన వరదలకు తోడు కొండచారియలు విరిగిపడి కేరళ రాష్ట్రం వాయనాడుజిల్లా బిక్కుబిక్కుమంటూ వనిగిపోయిందని, ఇప్పటివరకు 300 మది మరణించారని, అనేకమంది గల్లంతయ్యారని సహాయక చర్యలు అక్కడి ప్రభుత్వం ముమ్మరం చేసిందని గుర్తు చేశారు. 50 శిబిరాల్లో 10,000 మంది బాధితులకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ఇలాంటి విపత్తు సంభవించిన సమయంలో కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతనుండి తప్పుకొని రాజకీయాలు మాట్లాడడం సరికాదు అన్నారు. యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన ఈ ప్రకృతి విలయం మాటలకందని మహా విషాదం అన్నారు. వందలాది మంది నిద్రలోనే సమాధి అయ్యారని, మరెందరో గల్లంతయ్యారన్నారు. వందల ఇల్లు పేక మేడల కూలిపోయాయన్నారు. శిథిలాల కింద ఉండి వినిపించే ఆర్తనాదాలు హృదయాన్ని మెలివేస్తూనే ఉంటాయన్నారు. మరు భూమిని తలపిస్తున్న వైనాడు గ్రామాల్లో సైన్యం బాధితులకు బాసటగా నిలిచిందన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం ఉదారంగా సహాయం చేయాలని వాసుదేవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, నాయకులు జక్కుల రమేష్,చెల్పూరి రాములు, జక్కుల రమేష్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, సిరికొండ పోచయ్య, చల్ల సంపత్, ప్రశాంత్, రాజేందర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక సెక్టార్‌లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**జమ్మికుంట, ఆగష్టు 3 (నినాదం న్యూస్) :**
హుజురాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్టులోని వీణవంక సెక్టర్ పరిధిలోని వీణవంక,అంకుస్ పల్లి,లస్మక్కపల్లి, రెడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడీ టీచర్లు, తల్లులను సమావేశపరిచి ఘనంగా జరుపుకున్నారు. తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 1 నుండి ఏడో తేదీ వరకు ప్రతి సంవత్సరం జరుగుతుండగా, ఈ సంవత్సరం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అంగన్వాడి కేంద్రాలలో తల్లులతో సమావేశపరిచి, ముర్రుపాల ప్రాముఖ్యతను అంగన్వాడి టీచర్లు వివరిస్తూ... బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే తల్లి రొమ్ము నుండి స్రవించే ద్రవాన్ని ముర్రు పాలు అంటారని,పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రు పాలు పట్టించాలని, అప్పుడే పుట్టిన బిడ్డ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని, తల్లిపాలలో కే విటమిన్ పుష్కలంగా లభిస్తుందని, ప్రోటీన్లు మెదడు అభివృద్ధి చెందడంతో చురుకుగా ఉంటారని, చిన్నారులకు ఆరు నెలల వరకు తల్లిపాల తో అన్ని అవసరాలు తీరుతాయని, తల్లిపాలు పెరుగుదల లోపం లేకుండా కాపాడతాయని, తల్లిపాల ద్వారా రక్తహీనత బిడ్డకు రాదని,క్యాల్షియం, ఇనుము తల్లిపాల ద్వారా బిడ్డకు అందుతుందని, తల్లిపాలతో చిన్నారులు ఆరోగ్యవంతులవుతారని, ప్రతి తల్లి పాలు ఇవ్వడం ద్వారా తన అందాన్ని కోల్పోదని, బిడ్డ ఆరోగ్య భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని పాలు ఇవ్వాలని,పుట్టిన బిడ్డకు పాలిచ్చేటప్పుడు తల్లి ఏ విధంగా ఉండాలో సూచనలు, సలహాలు, సందేహాలపై సమాధానాలు తెలుపుతూ ,గర్భిణీలకు, తల్లులకు వివరించారు. ఈ తల్లిపాల వారోత్సవాలలో అంగన్వాడి టీచర్లు, ఆశాలు, తల్లులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యోదయ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



**జమ్మికుంట ఆగష్టు 3(నినాదం న్యూస్):**
విద్యోదయ విద్యాసంస్థల ఆద్వర్యంలో శనివారం బోనాల పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాఠశాల కరస్పాండెంట్ యేబూషి రామస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ యేబూషి రామస్వామి మాట్లాడుతూ మ దేశ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ బోనాల పండుగను ఆషాడ మాసంలో ప్రారంభించి శ్రావణమాసం చివరి వరకు జరుపుకుంటారని తెలిపారు. వర్షాలు బాగా కురవాలని పాడి పంటలు బాగా అభివృద్ధి చెందాలని ప్రజలంతా ఎలాంటి అనారోగ్యాల బారిన పడకుండా అమ్మవారిని గ్రామ దేవతలను కోరుకుంటూ జరుపుకునే పండగ అని తెలియజేశారు. ఈ వేడుకలకు విద్యార్థులు సంప్రదాయ దుస్తులలో వచ్చి అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ యేబూషి రామస్వామి, డైరెక్టర్ జ్యోతి, డైరెక్టర్ ఆర్యన్ కౌశిక్, అకాడమిక్ డైరెక్టర్ మహాలక్ష్మి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతో సంబరాలు



**వెల్గటూర్,ఆగస్ట్03(నినాదం న్యూస్):**
ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ ల ఉప వర్గీకరణపై గత ముప్పై ఏళ్లుగా ఏబిసిడి వర్గాలుగా విభజించాలని పోరాడుతున్న మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా గత గురువారం సుప్రీం కోర్టు చారిత్రాత్మకమైన తీర్పు పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఉప వర్గీకరణ చేసేందుకు రాష్ట్రాలకు అధికారం ఉందని,కోటాలో సబ్ కోటా తప్పు కాదని తీర్పునిచ్చింది. ఈ తీర్పుపై మాదిగ సామాజిక వర్గాలు పార్టీలకు అతీతంగా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాయి. శనివారం వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మండల అధ్యక్షుడు చెన్న కుమార స్వామి ఆద్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి,వర్గీకరణ కోసం పోరాడి విజయం సాధించిన మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి క్షిరాభి షేకం చేశారు. ఈ తీర్పుతో అణగారిన వర్గాల వారికి మరిన్ని ప్రయోజనాలు చేకూరుతాయని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెన్న కుమార స్వామి అన్నారు. మందకృష్ణ మాదిగ ముప్పై ఏళ్లుగా మాదిగ జాతి అభివృద్ధికి దోహద పడే వర్గీకరణ కోసం ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్ని నిరంతరంగా ఉద్యమం కొనసాగించారని,అమరులైన ఉద్యమ నాయకులకు ఈ విజయం అంకితమని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి అశోక్,జిల్లా ప్రధాన కార్యదర్శి మోనకనపల్లి సతీష్,మామిడిపెల్లి సంతోష్,దూద వంశీ,సీనియర్ నాయకులు గజ్జెల రాజేష్,కొమ్ము రాంబాబు,బీజేపీ ఎండపల్లి మండల అధ్యక్షులు రావు హన్మంత రావు,బీజేపీ వెల్గటూర్ మండల అధ్యక్షులు గోపతి జనార్దన్,అరెల్లి మల్లేష్,గాజుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు అనుకూల తీర్పు రావడంతో పాలాభిషేకం



**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 03 (నినాదం న్యూస్) :**
ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు రావడం పట్ల బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకాన్ని నిర్వహించారు దీనివల్ల ఎస్సీ లోని అన్ని కులాల వారికి సమన్యాయం దక్కుతుందని వివరించారు మందకృష్ణ మాదిగ 32 గా మాదిగ జాతి అభివృద్ధికి దోహదపడే వర్గీకరణ కోసం నిరంతరంగా ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని ఉద్యమ ఉద్యమాన్ని కొనసాగించాలని గుర్తు చేశారు ఎన్నికల హామీల్లో భాగంగా ఎస్సీ వర్గీకరణకు ఇచ్చిన హామీ మేరకు సుప్రీంకోర్టులో సంపూర్ణ మద్దతు వచ్చేలాగాకృషి చేసినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పెబ్బేరు రూరల్ మండల అధ్యక్షుడు నేతుల నారాయణ పెబ్బేరు టౌన్ అధ్యక్షుడు కంచ ఆంజనేయులు జిల్లా ఉపాధ్యక్షుడు వేమారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్ మండల జనరల్ సెక్రెటరీ నాగరాజ్ బూతు అధ్యక్షులు గోవిందు కుబేర్ నరసింహ రాఘవేందర్ రాములు మురళి పెబ్బేరు టౌను బూతు అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శ పాఠశాలలో సాహిత్య సృజన కార్యశాల



**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 03 (నినాదం న్యూస్)**
ఆమడబాకుల ఆదర్శ పాఠశాలలో సాహిత్య సృజన కార్యశాల గరిపెల్లి ట్రస్టు, పత్తిపాక ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 30 పాఠశాలల్లో సాహిత్య సృజన కార్యశాలను శనివారం మోడల్ పాఠశాలలో నిర్వహించారు. ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న 50 మంది విద్యార్థులను ఎంపిక చేసి శిక్షణను ఇవ్వడం జరిగింది. ఈ కార్యశాలను ప్రిన్సిపాల్ శ్రీనివాసాచారి ప్రారంభించారు. సాహిత్య సృజన కార్యశాల కన్వీనర్ డాక్టర్ తూర్పింటి. నరేశ్ కుమార్ " కథలు రాయడంలో మెళకువలు...కథానిక లక్షణాలు,మంచి కథల లక్షణాలను ...అగ్ని పురాణంలో మొదలయిన కథానిక ..ఆధునిక కాలంలో కథలో వచ్చిన మార్పులను..తెలుగు సాహిత్యంలో వచ్చిన ఉత్తమ కథలను విద్యార్థులకు సంక్షిప్తంగా పరిచయం చేశారు. కథలు చెప్పే సంస్కృతిని నేటి తరం మరచిపోతుందని చెప్తూ, బాల సాహిత్యంలో వచ్చిన నీతి కథలను వాటి యితివృత్తాలను విద్యార్థులకు విడమరచి చెప్పారు. అదే విధంగా కనుమరుగౌతున్న లేఖా సాహిత్యం గురించి వివరించి పిల్లలచే అవ్వా తాతలకు ఉత్తరం రాద్దాం రండి!అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో విషయ నిపుణులుగా రాఘవేంద్ర శర్మ పాల్గొనగా తెలుగు అధ్యాపకురాలు వకుళమాలిక పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న సబ్ రిజిస్ట్రార్‌కు సన్మానం



**జగిత్యాల, ఆగష్టు 03(నినాదం న్యూస్):** జగిత్యాల సబ్ రిజిస్టార్ కిషన్ నాయక్ ను శనివారం జగిత్యాల డాక్యుమెంట్ రైటర్లు, పలువురు వెండర్లు పూల బొకే అందించి శాలువాతో సన్మానించి సత్కరించారు. ఇటీవల బదిలీల్లో భాగంగా ఆయన భీమదేవరపల్లి సబ్ రిజిస్టర్ గా బదిలీ కాగా ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ విధుల్లో చేరిన నాటి నుంచి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రమేశ్, పుప్పాల అశోక్, మోహన్ రావు, రాజా శేఖర్, ఇర్ఫాన్,రిజ్వాన్, రవి, రాజారామ్, భోగ శ్రీను, దిండిగాల శ్రీనివాస్, జనార్దన్, శంకర్, రషీద్,ప్రవీణ్ రావు, ముజఫర్,స్టాంప్ వెండార్ రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. అంతకుముందు డాక్యుమెంట్ రైటర్లు కిషన్ నాయక్ సేవలను కొనియాడారు.

## గ్రామాల స్వచ్ఛదనం పచ్చదనం పై అధికారులకు అవగాహన



**జమ్మికుంట ఆగష్టు 3బీ(నినాదం న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆగస్టు 5 నుండి 9 వ తేదీ వరకు అన్ని గ్రామాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించుటకు శనివారం జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలో పనిచేసే పంచాయతీ కార్యదర్శులకు సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భీమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంపై గ్రామ ప్రత్యేక అధికారులకు, పంచాయితీ కార్యదర్శులకు, మహిళా సంఘాల వివోఏ లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఏ రోజు ఏ కార్యక్రమం చేయాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ భీమేష్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, డిఈఈ పిఆర్ ఇంజనీర్ శ్రీకాంత్, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ పంట సాగుకు ఎస్ఆర్ఎస్పి నీటిని విడుదల చేయాలి : జీవన్‌రెడ్డి




**జగిత్యాల, ఆగష్టు 03(నినాదం న్యూస్):**
ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేసే ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్ట్ నీటి మట్టం దాదాపు 45 టి ఎం సీ లకు చేరుకుంటున్న నేపథ్యంలో ఎల్ ఎం డీ ఎగువ భాగానికి జగిత్యాల జిల్లా రైతులకు ఖరీఫ్ పంట సాగుకు తక్షణమే నీటిని విడుదల చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్ట్ పై రైతులు ఆధారపడి లక్షలాది ఎకరాల్లో పంట సాగు చేస్తున్నారని, ఎస్ ఆర్ ఎస్ పి ఆయకట్టు సాగుకు నీరు విడుదల చేసెందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డీ కోరారు.

## ఆల్ఫోర్స్ స్కూల్ బాలికలు పట్టు నూలు అంశంపై క్షేత్ర పర్యటన



**కరీంనగర్, ఆగష్టు 3(నినాదం న్యూస్):**
అల్ఫోర్స్ బాలికల ఇ-టెక్నో పాఠశాలలో 7వ తరగతి విద్యార్థులు పట్టు నూలు అనే పాఠ్యాంశాన్ని ప్రత్యక్ష అనుభవం ద్వారా నేర్చుకున్నారు. ఇందులో భాగంగానే విద్యార్థులు కొత్తపల్లి చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి క్షేత్రాన్ని సందర్శించడం జరిగింది. ఈ క్షేత్ర పర్యటనలో భాగంగా విద్యార్థులు వస్త్ర తయారీ విధానం, ముడి సరుకు రంగుల అద్దకం, మరమగ్గాల గురించి తెలుసుకున్నారు. చేనేత కార్మికుల కష్ట నష్టాలను గురించి విద్యార్థులు తెలుసుకోవడం జరిగింది. వస్త్రం ఉత్పత్తి జరిగిన కొనుగోలు లేకపోవడం వల్ల పెట్టిన పెట్టుబడి కూడా రాక, ఇబ్బందులకు గురవుతున్నామని కార్మికుల మాటల్లో విద్యార్థులు తెలుసుకున్నారు. ఇటువంటి క్షేత్ర పర్యటనలద్వార మేము స్వయంగా వీక్షించి తెలుసుకోవడం చాలా ఆనందకరమని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా వి. నరేందర్ రెడ్డి కి క్షేత్ర పర్యటనలో పాల్గొన్న 7వ తరగతి చదువుతున్న విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే బిసి కులగణన చేపట్టాలి

**-జాతీయ బీసీ సంక్షేమం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్**

**కరీంనగర్, ఆగష్టు 3(నినాదం న్యూస్ )**
బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు రాష్ట్ర అధ్యక్షులుఎర్ర సత్యనారాయణ పిలుపుమేరకు జాతీయ బీసీ సంక్షేమం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ గీతా భవన్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ నిరసన కార్యక్రమం. ముఖ్య ఉద్దేశం బీసీ కులగలనా చేపట్టాలని స్థానిక ఎలక్షన్లో నిర్వహించబోయే ముందు బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ బీసీలు అంటే చిన్నచూపు చూస్తూ కార్యకర్తలు గా ఓట్లు వేసే యంత్రాలుగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చూస్తున్నారు తక్షణమే కులగణన చేయుటకు షెడ్యూలు ప్రకటించాలి తక్షణమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాత స్థానిక ఎలక్షన్లు నిర్వహించాలని రిజర్వేషన్లు పెంచిన తర్వాత షెడ్యూల్ 9 లో పెట్టాలని రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు కరీంనగర్ జిల్లాలో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడడం జరిగింది. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీలందరూ మేలుకొని స్థానిక ఎలక్షన్లో పార్టీలకు అతీతంగా ఎలక్షన్లు జరగకుండా బీసీలందరం ఆందోళన కార్యక్రమాలు ఏర్పాటు చేపడుతాము ఈ సందర్భంగా ఆయన మాట్లాడడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సరోజ సత్యనారాయణ,జమ్మికుంట మండల ప్రెసిడెంట్ స్వరూప,మండల ఇన్చార్జి రేణుక,హుజురాబాద్ టౌన్ ప్రెసిడెంట్ దేవేంద్ర,కార్యదర్శి రజిత,బీసీ మహిళ పంజాలక్ష్మి, జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కన్నంబ,అంబటి సతీష్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ లెంకల అనిల్ యాదవ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బిసి విద్యార్థి సంగం.ఎస్ ప్రసాద్ యాదవ్,కరీంనగర్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ బీసీ సంక్షేమం ప్రణీత్, బిసి విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి టి నాగరాజు, సతీష్ బిసి విద్యార్థి సంఘం సోషల్ మీడియా ఇన్చార్జ్,శ్రీకాంత్,సమీర్ సయ్యద్, అబు బాకర్, రాము,తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి వరం.. ఈ అవిసె గింజలు

## ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు..

ఈ రోజుల్లో అనేక రకాల వ్యాధులు చుట్టుముడుతున్నాయి. అందుకే.. చాలా మందిలో ఆరోగ్య పట్ల అవగాహన పెరుగుతోంది.. ప్రజలు తమ ఆహారంలో ఆరోగ్యకరమైన వాటిని చేర్చుకోవడం ప్రారంభించారు.అలాంటి వాటిలో ఒకటి అవిసె గింజలు. ఈ చిన్న గింజలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అవిసె గింజలు ఫైబర్, ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్లు, ఖనిజాలను పుష్కలంగా కలిగి ఉంటాయి. అవిసె గింజలు తినడం వల్ల కలిగే 5 ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..



### అవిసె గింజలను ఎలా తీసుకోవాలి:

మీరు అనేక విధాలుగా మీ ఆహారంలో అవిసె గింజలను చేర్చుకోవచ్చు. మీరు వాటిని పెరుగు, సలాడ్, స్మూతీ లేదా గంజిలో కలపడం ద్వారా తినవచ్చు. కావాలంటే నీటిలో నానబెట్టి కూడా తినవచ్చు.. ఇంకా వేయించి.. లేదా పచ్చిగా కూడా అవిసె గింజలను తీసుకోవచ్చు..

### అవిసె గింజలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు..

**జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది:**
అవిసె గింజల్లో పుష్కలంగా ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇవి మలబద్ధకం, అసిడిటీ, అజీర్ణం వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అదనంగా, అవిసె గింజలు జీర్ణక్రియను మెరుగుపరిచే ప్రేగులలో మంచి బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తాయి.

**గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది:**
ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు అవిసె గింజల్లో పుష్కలంగా లభిస్తాయి. ఈ కొవ్వు ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. అంతే కాకుండా, రక్తపోటును నియంత్రించడంలో కూడా ఇవి సహాయపడతాయి.

**బరువు తగ్గడంలో సహాయపడుతుంది:**
అవిసె గింజల్లో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది మిమ్మల్ని చాలా కాలం పాటు నిండుగా ఉంచుతుంది. దీనితో మీరు మళ్లీ మళ్లీ తినాలనే కోరికను



అనుభవించరు.. ఇది బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కాకుండా, అవిసె గింజలు జీవక్రియను పెంచి కేలరీలను వేగంగా బర్న్ చేస్తాయి..

**చర్మానికి మేలు చేస్తుంది:**
ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు అవిసె గింజలలో ఉంటాయి.. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇవి చర్మాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతాయి.. ముడతలు, ఫైన్ లైన్‌లను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది కాకుండా, ఇది మొటిమలు, ఇతర చర్మ సంబంధిత సమస్యల నుండి కూడా ఉపశమనాన్ని అందిస్తాయి.



**జుట్టుకు మేలు చేస్తుంది:**
అవిసె గింజలు జుట్టుకు కూడా చాలా మేలు చేస్తాయి. ఇవి జుట్టుకు బలం చేకూర్చి, జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. అంతే కాకుండా జుట్టును మృదువుగా, మెరిసేలా చేస్తుంది.

# తినే విధానం మార్చితే.. డయాబెటిస్ మీ జోలికి రానే రాదు..

అవని


ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల్లో డయాబెటిస్ ఒకటి. శరవేగంగా విస్తరిస్తోందీ వ్యాధి. మరీ ముఖ్యంగా భారత్‌లో ఈ వ్యాధి బారిన పడుతోన్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. తీసుకుంటున్న ఆహారంలో మార్పులు ఒక కారణమైతే.. జీవనశైలిలో వచ్చిన మార్పులు కూడా డయాబెటిస్‌కు ప్రధాన కారణంగా నిపుణులు చెబుతున్నారు. ఇక వంశపారపర్యంగా కూడా డయాబెటిస్ బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది.

Diabetes

ఒక్కసారి డయాబెటిస్ బారిన పడితే అంత సులభంగా పూర్తిగా బయటపడడం కష్టమని తెలిసిందే. అందుకే జీవన విధానంలో పలు మార్పులు చేసుకోవాలని నిపుణులు సూచిస్తుంటారు. ముందు నుంచే వాకింగ్‌ను లైఫ్ స్టైల్‌లో భాగం చేసుకోవాలని సూచిస్తుంటారు. ఇక తీసుకునే ఆహారంలో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని చెబుతుంటారు. వీటితో పాటు ఆహారం తీసుకుంటున్న విధానంలో కూడా పలు మార్పులు చేసుకోవాలని సూచిస్తుంటారు. ముఖ్యంగా ఆహారాన్ని తక్కువ మోతాదులో ఎక్కువసార్లు తీసుకోవాలని చెబుతుంటారు.

అయితే వీటన్నింటీతో పాటు ఆహారాన్ని నమిలే విధానం కూడా డయాబెటిస్‌కు కారణమవుతుందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. వినడానికి వింతగా ఉన్నా ఇది నిజం. ఆహారాన్ని బాగా నమిలి నెమ్మదిగా తినడం వల్ల డయాబెటిస్ వచ్చే ముప్పు తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం గబిజిబీ జీవితంలో చాలా మంది తినడానికి కూడా సమయం కేటాయించలేని పరిస్థితి ఉంది. దీంతో ఆదరబాదరగా తినే రోజులు వచ్చేశాయ్. ఇలా తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయని తెలిసిందే.

సరిగ్గా నమలకుండా మింగేయడం వల్ల డయాబెటిస్ వచ్చే అవకాశాలు కూడా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అన్నల్స్ ఆఫ్




పీడియాట్రిక్ ఎండోక్రినాలజీ అండ్ మెటాబొలిజం జర్నల్‌లో ఈ విషయాలను ప్రచురించారు. ఆహారాన్ని వేగంగా తినేవారిలో ఇన్సులిన్ రెసిస్టెన్స్ వృద్ధి చెందే అవకాశాలు పెరుగుతాయని పరిశోధనల్లో వెల్లడైంది. ఇది టైప్ 2 డయాబెటిస్‌కు దారి తీస్తుందని చెబుతున్నారు.

శరీరంలోని కణాలు ఇన్సులిన్‌కు సరైన రీతిలో ప్రతిస్పందించనపుడు ఇన్సులిన్ రెసిస్టెన్స్ పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో రక్తంలో షుగర్ లెవల్స్ ఒక్కసారిగా పెరుగుతుతాయి. అందుకే ఆహారాన్ని నెమ్మదిగా, బాగా నమలడం ద్వారా మనం బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను క్రమబద్ధీకరించుకోవచ్చు, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచుకోవచ్చు. దీంతో డయాబెటిస్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి.

నినాదం మార్కెట్
NINADAM MARKET

## వన్‌ప్లస్ ఫోన్‌పై భారీ డిస్కౌంట్..

### ఏకంగా రూ. 3వేలు..



**చైనాకు చెందిన స్మార్ట్ ఫోన్ దిగ్గజం వన్‌ప్లస్ గతకొన్ని రోజుల క్రితం వన్‌ప్లస్ నార్డ్ 4 పేరుతో కొత్త ఫోన్‌ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే తాజాగా కంపెనీ ఈ ఫోన్‌పై భారీ డిస్కౌంట్‌ను అందిస్తోంది.**

జులై చివరి వారంలో ప్రీ బుకింగ్స్ మొదలుకాగా ఆగస్టు 2వ తేదీ నుంచి సేల్స్ ప్రారంభం అయ్యాయి. %ూఅవూశ్రీబం% అధికారిక వెబ్‌సైట్‌తో పాటు అన్ని ఈ కామర్స్ సైట్స్, రిటైల్ షాప్స్‌లో అందుబాటులో ఉన్నాయి. ఇక బ్యాంక్ ఆఫర్‌లో భాగంగా ఐసీఐసీ బ్యాంక్, వన్ కార్డ్‌తో కొనుగలు చేస్తే ఈ ఫోన్‌పై రూ. 3000 ఇన్‌స్టాంట్ డిస్కౌంట్ లభిస్తుంది. ఈ ఫోన్‌ను మెర్క్యురియల్ సిల్వర్, అబ్సిడియన్ మిడ్‌నైట్, ఒయాసిస్ గ్రీన్ కలర్స్‌లో తీసుకొచ్చారు.

ఫీచర్ల విషయానికొస్తే ఈ స్మార్ట్ ఫోన్‌లో.. 6.74 ఇంచెస్‌తో కూడిన ఓఎల్‌ఈడీ డిస్‌ప్లేను అందించారు. 1.5 కే రిజల్యూషన్ ఈ స్క్రీన్ సొంతం. ఇక ఇందులో 50 ఎంపీతో కూడిన రెయిర్ కెమెరాను అందించారు. అలాగే 16 ఎంపీ ఫ్రంట్ కెమెరాను ఇచ్చారు.

Smart Mobiles

## రూ. 9 వేలలో 5జీ స్మార్ట్‌ఫోన్..

### అది కూడా సామ్‌సంగ్ నుంచి..




సామ్‌సంగ్ గ్యాలక్సీ 14 పేరుతో బడ్జెట్‌లోకి బడ్జెట్ 5జీ ఫోన్‌ను తీసుకొచ్చారు. ఈ స్మార్ట్ ఫోన్‌లో ఫుల్‌హెచ్డీ ప్లస్ డిస్‌ప్లేను అందించారు. సామ్‌సంగ్ అధికారికంగా వెబ్‌సైట్‌తో పాటు, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లో ఈ ఫోన్ అందుబాటులోకి వచ్చింది.

ఫీచర్ల విషయానికొస్తే ఈ స్మార్ట్ ఫోన్‌లో 6.7 ఇంచెస్‌తో కూడిన ఐపీఎస్ ఎల్‌సీడీ ఫుల్ హెచ్‌డీం రిజల్యూషన్ స్క్రీన్‌ను అందించారు. 90Hz రిఫ్రెష్ రేట్ ఈ స్క్రీన్ సొంతం. ఇక ఈ ఫోన్ క్వాల్కమ్ స్నాప్‌డ్రాగన్ 680 చిప్‌సెట్‌తో పనిచేస్తుంది. ఇందులోని ఆండ్రాయిడ్ 14 బేస్డ్ %ూఅవఖ× 6.1 ూా%లో రన్ అవుతుంది.
కెమెరా విషయానికొస్తే ఈ స్మార్ట్ ఫోన్‌లో 50 ఎంపీతో కూడిన ప్రైమరీ కెమెరాను అందించారు. అలాగే 2 మెగాపిక్సెల్స్‌తో కూడిన 2 ఎంపీతో కూడిన మరో రెండు కెమెరాలను అందించారు. ఇక సెల్ఫీలు, వీడియో కాల్స్ కోసం ఇందులో 13 మెగాపిక్సెల్స్‌తో కూడిన ఫ్రంట్ కెమెరాను ఇచ్చారు.

ఇక ఈ ఫోన్‌లో 25 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేసే 5000 ఎమ్ఏహెచ్ బ్యాటరీని అందించారు. కనెక్టివిటీ విషయానికొస్తే ఈ స్మార్ట్ ఫోన్‌లో డ్యూయల్ సిమ్, 4 + LTE, WiFi 5, బ్లూటూత్ 5.1, GPS వంటి ఫీచర్లను అందించారు. గతేడాది తీసుకొచ్చిన గ్యాలక్సీ ఎఫ్14 ఫోన్‌కి అప్‌డగ్రేడ్ వెర్షన్‌గా ఈ ఫోన్‌ను తీసుకొచ్చారు.

ధర విషయానికొస్తే ఈ స్మార్ట్ ఫోన్ 4జీబీ ర్యామ్, 64 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ. 8,999గా నిర్ణయించారు. ఇక ఈ ఫోన్‌ను మూన్‌లైట్ సిల్వర్ మరియు పెప్పర్‌మింట్ గ్రీన్ కలర్స్‌లో తీసుకొచ్చారు.

## హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్‌కి 2 కోట్ల జరిమానా..

### కారణం ఏంటో తెలుసా?

**ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా బీమా కంపెనీ HDFC లైఫ్‌పై చర్య తీసుకుంది. రెగ్యులేటర్ కంపెనీకి రూ.2 కోట్ల జరిమానా విధించింది.**

రెగ్యులేటర్ ఈ చర్య నిబంధనలకు అనుగుణంగా అక్రమాలకు సంబంధించింది. దీనిపై తీసుకున్న చర్యల గురించి కంపెనీ స్టాక్ మార్కెట్‌కు తెలియజేసింది. రెగ్యులేటర్ ఐఆర్‌డీఏఐ ద్వారా ఈ చర్య తీసుకునే ముందు ఆన్-సైట్ ఇన్‌స్పెక్షన్ జరిగిందని రెగ్యులేటరీ ఫైలింగ్‌లో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ తెలిపింది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా 2017-18, 2018-19, 2019-20 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి సెప్టెంబర్ 2020లో ఆన్-సైట్ తనిఖీని నిర్వహించింది. ఆ తర్వాత ఇప్పుడు పెనాల్టీ విధించాలని రెగ్యులేటర్ నిర్ణయించింది.

రెండు వేర్వేరు కేసుల్లో జరిమానా:
రెండు వేర్వేరు కేసుల్లో కంపెనీకి కోటి రూపాయల జరిమానా విధించారు. మొదటి కేసు పాలసీదారుల ప్రయోజనాల పరిరక్షణకు సంబంధించినది. అందుకు గాను హెచ్‌డిఎఫ్‌సి లైఫ్‌పై ఐఆర్‌డిఏఐ కోటి రూపాయల జరిమానా విధించింది. అదే సమయంలో వివిధ సేవల అవుట్‌సోర్సింగ్‌కు సంబంధించిన అవకతవకలకు కంపెనీకి ప్రత్యేకంగా రూ.1 కోటి జరిమానా విధించబడింది. ఇలా మొత్తం రూ.2 కోట్ల జరిమానా విధించారు.

**సంస్థకు పలు సూచనలు**

ఫైనాన్షియల్ పెనాల్టీ విధించడమే కాకుండా హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్‌కి ఐఆర్‌డీఏ ఇతర సూచనలను కూడా ఇచ్చింది. రెగ్యులేటర్ ద్వారా కంపెనీకి అనేక ఆదేశాలు, సలహాలు అందించింది. ఇచ్చిన




సూచనలను సరిగ్గా పాటించాలని కంపెనీకి తెలిపింది. లోపాలను గుర్తించి నిర్ణీత గడువులోగా సరిచేయాలని కూడా కంపెనీని కోరింది. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ రెగ్యులేటరీ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని ఐఆర్‌డిఏఐ తెలిపింది.

ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏ) ఆగస్టు 1న జరిమానా విధించి ఆదేశాలు ఇవ్వడంతో ఈ చర్య తీసుకుంది. భారతదేశంలో బీమా రంగాన్ని పర్యవేక్షించడానికి, సరైన వృద్ధిని నిర్ధారించడానికి IRDA సృష్టించబడింది. బీమా పరిశ్రమ వృద్ధికి భరోసా ఇస్తూ పాలసీదారులందరి ప్రయోజనాలను పరిరక్షించడం ఐఆర్‌డీఏఐ ప్రధాన లక్ష్యం.

## ఒక్క రోజులోనే రూ. లక్ష కోట్లకుపైగా లాస్..

ప్రస్తుతం ప్రపంచాన్ని మాంద్యం భయాలు వెంటాడుతున్నాయి. గత కొన్ని రోజులుగా మార్కెట్లో నెలకొన్న అనిశ్చితి, ఐటీ కంపెనీలు ఉద్యోగుల్లో కోతలు పెట్టడం ఆర్థిక మంద్యానికి సంకేతమని ఆర్థిక రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు.

అయితే ఈ వార్తలకు ఊతమిచ్చేలా తాజాగా అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్ భారీగా నష్టపోయాడు.
అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్ ఒకేరోజు ఏకంగా 21 బిలియన్ డాలర్లు నష్టపోయారు. మన కరెన్సీలో ఇది దాదాపు రూ.1 లక్షా 25 వేల కోట్లు.. అమెజాన్ షేర్లు భారీగా పతనమవడమే ఇందుకు కారణంగా మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. మాంద్యం భయాలు అమెరికా మార్కెట్లను ముంచేశాయి. దీంతో ఈ-కామర్స్ దిగ్గజం జెఫ్ బెజోస్ తీవ్రంగా నష్టపోయారు.

అమెజాన్ షేర్లు కుంగడంతో ఆ కంపెనీ మార్కెట్ వ్యాల్యూ తగ్గడంతో పాటు బెజోస్ సంపద క్షీణించింది. స్వల్పకాలిక లాభాలపై దృష్టి



పెట్టడం తగ్గించి కృత్రిమ మేధస్సుపై భారీ మొత్తంలో ఖర్చు చేయాలని యోచిస్తున్నట్లు జెఫ్ బెజోస్ ఇటీవల ప్రకటించారు. బ్లూమ్ బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం అమెజాన్ షేర్లు శుక్రవారం 13 శాతం పడిపోయాయి.

దీంతో బెజోస్ నికర సంపద 185.3 బిలియన్ డాలర్లకు పడిపోయింది. 2019 ఏప్రిల్ 4న ఆయన తన భార్యకు విడాకులు ప్రకటించడంతో ఆ రోజు అతని సంపద భారీగా క్షీణించింది. ఆ తర్వాత ఒక్కరోజులో ఇంత మొత్తంలో క్షీణించడం ఇదే మొదటిసారి. జెఫ్ బెజోస్ ప్రస్తుతం ప్రపంచ కుబేరుల జాబితాలో రెండో స్థానంలో ఉన్న విషయం తెలిసిందే.

## 12 లోపు ఈ పని చేయకుంటే ఆ బ్యాంకు ఖాతాలు క్లోజ్ !

భారతదేశంలోని అతిపెద్ద, పురాతన బ్యాంకులలో ఒకటైన పంజాబ్ నేషనల్ బ్యాంక్. ఆగస్టు 12 లోపు కేవైసీ వివరాలను అప్‌డేట్ చేయాలని తన కస్టమర్‌లను కోరింది. శుక్రవారం కస్టమర్‌లు కేవైసీ వివరాలను అప్‌డేట్ చేయడంలో విఫలమైతే బ్యాంక్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. నిర్ణీత కాల పరిమితి వారి ఖాతాలు నిలిపివేయనుంది. మార్చి 31, 2024లోపు ఖాతాలు కేవైసీ అప్‌డేట్ చేసి ఉండాల్సిన కస్టమర్ల కోసం ఈ అల్టిమేటం అని బ్యాంక్ తెలిపింది. పాన్, ఆదాయ రుజువు, మొబైల్ నంబర్ అవసరం ఉంటుంది.

బ్యాంకుకు వెళ్లకుండా కేవైసీని ఎలా అప్‌డేట్ చేయాలి?
కస్టమర్‌లు బ్యాంకుకు వెళ్లకుండానే తమ కేవైసీని డిజిటల్‌గా అప్‌డేట్ చేసుకోవచ్చు. తమ కేవైసీని ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలనుకునే కస్టమర్‌లకు రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాలను కూడా జారీ చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) సర్క్యులర్ ప్రకారం.. కస్టమర్ రిజిస్టర్డ్ ఇమెయిల్ ID, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్, ఏటీఎం, డిజిటల్ ఛానెల్‌ల ద్వారా (ఉదా. కస్టమర్‌లు ఆన్‌లైన్ బ్యాంకింగ్/ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ అప్లికేషన్‌ల ద్వారా వారి కేవైసీని అప్‌డేట్ చేసుకోవచ్చు).

## యూత్ కాంగ్రెస్ ఎన్నికల బరిలో జిల్లెల్ల ఓదెల్ యాదవ్



**కాటారం, ఆగస్టు 03 నినాదం న్యూస్ :**
యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గంగారం గ్రామానికి చెందిన జిల్లెల్ల ఓదెల యాదవ్ కాటారం మండల అధ్యక్షుడిగా పోటీ చేస్తున్నారు. ఈనెల ఐదు నుండి సెప్టెంబర్ 5 వరకు ఆన్లైన్ పద్ధతిలో ఎన్నికలు జరగనున్నవి. ఈ సందర్భంగా ఓదెలు యాదవ్ మాట్లాడుతూ మండల అధ్యక్షులుగా ఆశీర్వదించి గెలిపించినట్లయితే అందరికీ అందుబాటులో ఉంది పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు . ఆన్లైన్ ప్రక్రియ ద్వారా ఎన్నుకోబడే ఈ అధ్యక్ష పోటీల్లో కార్యకర్తలు అందరూ తనకు మద్దతుగా యువకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రోత్సహించాలని, ఆన్లైన్ ద్వారా తనకు ఓటు వేయించి అత్యధిక మెజార్టీతో వచ్చేలా చూడాలని కోరారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కారం

### -అంగన్వాడి టీచర్ శ్రీలత



**సుల్తానాబాద్, ఆగస్ట్ 03 (నినాదం న్యూస్):**
తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కారమని అంగన్వాడీ టీచర్ టప్ప శ్రీలత బాలింతలకు సూచించారు. ఈ మేరకు శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని మార్కం డేయ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు అంగన్వాడి టీచర్ శ్రీలత ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని,పుట్టిన బిడ్డకు గంటలోపు ము ర్రుపాలు తాగించాలని, ఆరు నెలల పాటు తల్లి పాలు తాగించాలని సూచించారు. అనంతరం ఆ రు నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రాసన,అక్షర భ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఉదయ,ఏఎన్ఎం శారద, కోమల, సుగుణ,ఆశలు గర్భిణీ స్త్రీలు బాలింత లు హాజరయ్యారు.


## స్వచ్ఛదనం పచ్చదనం విజయవంతం చేయాలి

### -మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు




**సుల్తానాబాద్, ఆగస్ట్ 02 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మీరాజమల్లు పిలుపునిచ్చారు. శనివారం మం డల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో వా ర్డు ఆఫీసర్లు,ఏఎన్ఎంలు,అంగన్వాడి టీచర్లు ఆ ర్పీలు ఆశ వర్కర్లకు ఏర్పాటు చేసిన సమావే శంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 5 నుండి తొమ్మిది వరకు నిర్వహించే కార్యక్రమం లో సంబంధిత వార్డు కౌన్సిలర్లతో భాగస్వాము లై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా కా లనీవాసులకు అవగాహన కల్పించాలన్నారు. పి చ్చి మొక్కలను తొలగించి,పండ్ల మొక్కలు, పూ ల మొక్కలను నాటాలని అని చెప్పారు. అలాగే ప్రతి కాలనీ పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, తడి పొడి చెత్తను వేరు చేసి కాలనీ లు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కో రారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అ లీముద్దీన్ తో పాటు డాక్టర్లు ఉదయ,శ్రీజ వార్డు ఆఫీసర్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్ ల తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దాసరి ఉష



**సుల్తానాబాద్, ఆగస్ట్ 03(నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన వారి కుటుంబాలు మాజీ స ర్పంచ్ వీరగోని సుజాత రమేష్ గౌడ్ అత్తమ్మ తోపాటు సింగరపు అంజమ్మ కుటుంబాలను పెద్దపల్లి నియోజక వర్గ బిఆర్ఎస్ నాయకురా లు దాసరి ఉష పరామర్శించారు. ఈ కార్యక్ర మంలో సుల్తానాబాద్ టౌన్ ప్రెసిడెంట్ వహీద్, గర్రెపల్లిఎంపీటీసీ పులి అనుష,బి ఆర్ ఎస్ గ్రా మ అధ్యక్షుడు జెట్టి సంపత్,మచ్చ సహకార సంఘం అధ్యక్షుడు కుందేళ్ళ శ్రీనివాస్ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు లంకదాసరి రంగస్వామి,నా యని బ్రహ్మ ప్రెసిడెంట్ సూరంపల్లి సంపత్, ఒ డ్డెర సంగం జిల్లా అధ్యక్షులు ఆవుల కనుకరా జు,నాగరాజు,ఆవుల నరేష్,ఎస్సీ కుల పెద్ద మ నుషులు, దుబ్బసి మల్లయ్య,లంక దాసరి బా బు,బి ఆర్ ఎస్నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆసుపత్రి సూపరిండెంట్‌గా శ్రీధర్



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగష్టు03( నినాదం):**
పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ గా కొండ శ్రీధర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ను కలెక్టరేట్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీధర్ వెంట డీఎంహెచ్వో ప్రమోద్ కుమార్, పూర్వ ఆసుపత్రి సుపరెండెంట్ రమాకాంత్ ఉన్నారు.

## పరిశుభ్రతతోనే దోమల నివారణ

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్ట్03(నినాదం)**
పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ సాధ్యమవుతుందని డీఎంహెచ్వో ప్రమోద్ కుమార్ అన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కార్యాలయంలో శనివారం వైద్యులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల ద్వారా వచ్చే వ్యాధులు, వాటి నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వివిధ శాఖలు చెపట్టే నివారణ చర్యలతో పాటు, ప్రజలు కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేయాలన్నారు. డెంగ్యూ వ్యాధి లక్షణాల గురించి తెలియజేసి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఈ సమావేశంలో డాక్టర్లు శ్రీరాములు, సుధాకర్ రెడ్డి, వాణిశ్రీ, కిరణ్,ఉమామహేశ్వర్, సి. హెచ్.ఒ లు పాల్గొన్నారు.

### పోలీసు అధికారుల

# పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సమన్వయ సమావేశం

### -కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్




**కరీంనగర్, ఆగస్టు 3(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు శనివారంనాడు కమిషనరేట్ లోని పోలీసులు, జిల్లా లోని అన్నీ కోర్టులకు చెందిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ, నిందితులకు శిక్షపడుటలో పోలీసులతోపాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల కీలకపాత్ర ఉంటుందన్నారు. వివిధ ఘటనల్లో నిందితులపై నమోదైన కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదు మొదలు, కేసు విచారణ, కోర్టులో వచ్చే ట్రయల్, క్రైమ్ డీటెయిల్ ఫారం, ఛార్జ్ షీట్ లలో దొర్లే పొరపాట్లను సరిచేస్తూ సదరు పోలీస్ అధికారులకు సూచన చేయడం, పోలీసు అధికారులు సాక్షులను సరైన పద్దతిలో ప్రొడ్యూస్ చేయు పద్ధతి, మొదలైన అనేక అంశాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు. కేసులు వీగిపోకుండా సరైన పద్దతిలో ఇరువురి సమన్వయంతో నిందితులకు శిక్షపడేలా కృషి చేయాలన్నారు. సైబర్ క్రైమ్ నేరాల్లో తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేస్తామని, అట్టి సొమ్మును భాదితులకు అందజేయుటలో సంబంధిత మేజిస్ట్రేట్ ల యొక్క అనుమతి ద్వారా బాధితులకు త్వరితగతిన అందజేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్ లో వుండి సీసీ నెంబర్లు రాని కేసులకు సీసీ నంబర్లు తీసుకోవాలని తెలిపారు. దేశ వ్యాప్తంగా అమల వుతున్న నూతన చట్టాలను అమలుచేసే సమయంలో పోలీసు అధికారులకు ఏర్పడే సందేహాలను నివృత్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ తో పాటు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వి. లక్ష్మి ప్రసాద్, ఏసీపీ లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విజ్ఞాన్ కిడ్స్ పాఠశాలలో మెహెంది వేడుకలు



**వెల్గటూర్, ఆగస్ట్ 3 (నినాదం న్యూస్):**
వెల్గటూర్ మండల కేంద్రంలోని విజ్ఞాన్ కిడ్స్ పాఠశాలలో మెహేంది వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల లోని విద్యార్థులు వివిధ డిజైన్ లలో మేహెంది పెట్టుకుని ప్రదర్శించారు. ఎర్రబడిన పిల్లల చేతులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే ముందస్తుగా ఫ్రెండ్ షిప్ డే వేడుకలను జరుపుకున్నారు. భారత దేశ ఆచారాలపై చిన్నారుల్లో ఆసక్తిని పెంపొందించేందుకు,సంస్కృతీ సాంప్రదాయాలను గుర్తు చేసేందుకు పాఠశాలల్లో ఇలాంటి వేడుకలు చేయడం సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు దొరిశెట్టి మల్లేశం,తిరుపతి పేర్కొన్నారు.

## మానవత్వం చాటుకున్న మనూస్ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ

- మృతుడి కుటుంబానికి నిత్యవసర వస్తువుల వితరణ



**జమ్మికుంట, ఆగస్టు 3 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన బిజిగిరి సతీష్ అనే వ్యక్తి తీవ్ర అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి అండగా నిలిచి తమ వంతు సహాయాన్ని అందించిన మనూ స్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ ప్రతినిధులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిరుపేద కుటుంబానికి చెందిన సతీష్ తీవ్ర అనారోగ్యంతో 40 రోజులుగా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వారు తెలిపారు. సతీష్ కు స్ట్రోక్ ఫిక్స్ కిడ్నీ సంబంధిత వ్యాధులతో చికిత్స పొందుతూ మృతి చెందగా ఆ కుటుంబానికి తమ వంతు సహాయంగా సుమారు 600 విలువ గల నిత్యవసర సరుకులను అందించడం జరిగిందని వారు తెలిపారు. మృతుడికి భార్య ఒక అబ్బాయి ఉన్నాడని వారు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారన్న విషయం తెలుసుకొని మా సంస్థ ద్వారా వారికి సహాయాన్ని అందించడం జరిగిందని ఇక పైన కూడా ఇలాంటి వారు ఎవరైనా ఉంటే మాకు సమాచారం అందిస్తే మేము వారికి కూడా సహాయం అందిస్తామని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. సహాయం కావాలని ఎవరైనా మమ్మల్ని సంప్రదించాలి అని అనుకుంటే 8790005140 నెంబర్ కు ఫోన్ చేయాలని వారు సూచించారు. ఈ సంస్థ చేస్తున్న సేవను గ్రామస్తులు ప్రశంసించారు.

## కేజీబివి ఎదుట ఒకరి ఆత్మహత్యాయత్నం

**మంథని ఆగస్టు 3 (నినాదం న్యూస్):**
కస్తూరిబా గాంధీ పాఠశాల ఆవరణలో ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు ముత్తారం గ్రామానికి చెందిన పెయ్యల శిరీష కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహార్ మండలం తాడిచర్ల గ్రామానికి చెందిన సుంకరి బానయ్యతో గత కొన్ని సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. గత కొద్దిరోజులుగా వీరిద్దరి మధ్య మనస్పార్ధాలు రావడం తో విడివిడిగా ఉంటున్నారు. శిరీష మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో స్వీపర్ గా పనిచేస్తుంది. శనివారం ఉదయం బానయ్య మద్యం మత్తులో పాఠశాల లోపలికి వెళ్లి పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నం చేశాడు.. గమనించిన పాఠశాల సిబ్బంది 108 ద్వారా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ కు తరలించారు. ప్రస్తుతం బాణయ్య ఆరోగ్యం క్షేమంగా ఉన్నట్టు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

## సోషల్ మీడియా గ్రూప్ అడ్మిన్‌లతో సమావేశం



**మంథని ఆగస్టు 3 (నినాదం న్యూస్):**
మంథని మండలంలోని వివిధ సోషల్ మీడియా గ్రూపుల అడ్మిన్లతో శనివారం మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ %దీ% రాజు గౌడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సమాజంలో సోషల్ మీడియా పాత్ర చాలా ముఖ్యమైనదని సమాచారాన్ని త్వరితగతిన ఇతరులకు చేరవేయడంలో కీలకమైనదని అన్నారు. సోషల్ మీడియా గ్రూప్ అడ్మిన్ లకు పలు సూచనలు చేశారు. సోషల్ మీడియాలో విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా సోషల్ మీడియా గ్రూపులో ఎటువంటి పోస్టులుపెట్టిన అనుచితమైన పోస్టులు పెట్టిన దానికి గ్రూప్ అడ్మిన్ నే బాధ్యున్ని చేసి వారి పైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా సోషల్ మీడియా గ్రూపులో అనుచితమైన పోస్ట్ పెట్టితే వారిని వెంటనే ఆ సోషల్ మీడియా గ్రూపు నుండి తొలగించి వారి సమాచారాన్ని పోలీసు వారికి తెలియజేయాలని సూచించారు. సోషల్ మీడి యా గ్రూపులలో అనుచితమైన అసభ్యకరమైన పోస్టులు పెట్టి శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వారిని ఎవరినైనా ఉపేక్షించేది లేదని వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు.

## నారాయణరావు పల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు




**సుల్తానాబాద్, ఆగస్ట్ 03 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండలం నారాయణరావు పల్లి, సాంబయ్య పల్లి గ్రామాలలోని అంగన్వాడీ కేం ద్రాలలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ,అంగన్వాడీ టీచ ర్స్ పద్మ,శ్యామల ఆధ్వర్యంలో శనివారం తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్స్ స్వ రూప, పాఠశాల ఉపాధ్యాయులు, కార్యదర్శి సా యినాథ్,వివో అధ్యక్షులు స్వర్ణలత ఉపాధ్యక్షు లు మల్లేశ్వరి తో పాటు గర్భిణి స్త్రీలు బాలింతలు పిల్ల తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేబీ పుట్టిన గంటలోపు ముర్రు పాలు ఇవ్వాలని,ముర్రుపాలు లో రోగ నిరోధక శక్తి కారకాలు ఎక్కువగా ఉంటాయని పాలిచ్చే తల్లులకు తెలిపారు. తల్లి పాల తోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం అని,పుట్టిన గంటలోనే తల్లి పాలు పట్టించాలని సూచించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం,అన్న ప్రాసన,అక్షరా భ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు.

## గిరిజన నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ!

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3(నినాదం న్యూస్ ):**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు డాక్టర్ రెడ్డి ల్యాబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ–ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్, కరీంనగర్ లలోని డాక్టర్ రెడ్డి ల్యాబ్ శిక్షణ కేంద్రంలో 3 నెలల పాటు వివిధ కోర్సులలో శిక్షణ అందించి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎలక్ట్రికల్ / మెకానికల్ లలో ఐటిఐ/డిప్లొమా అర్హత కలిగిన 18–28 సంవత్సరాల వయసు గల వారికి సోలార్ ప్యానల్ ఇన్స్టలేషన్ టెక్నీషియన్స్, ఎలక్ట్రికల్ వెహికల్ మెయింటెనెన్స్ టెక్నీషియన్ కోర్సులలో 3 నెలలు, కంప్యూటర్ సైన్స్ లో బి. సి. ఎ. / బి. ఎస్. సి. అర్హత కలిగిన 18–28 సంవత్సరాల వయసు గల వారికి ఫుల్ స్టాక్ డెవలపర్ కోర్సులో 3 నెలల ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు తమ ధృవపత్రాలతో ఈ నెల 5వ తేదీ నుండి 10వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా ఉట్నూర్ లోని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 9010295910, 9666748105, 9493535052 లలో సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## వాయినాడు కోసం ప్రత్యేక ప్రార్థనలు




**మంథని ఆగస్టు 3( నినాదం న్యూస్):**
కేరళ రాష్ట్రం వాయినాడు ప్రాంతంలో కొండ చర్యలు విరిగిపడడం ద్వారా మృత్యువాత పడి శతఘాతులైన కుటుంబాల కొరకు మంథని మున్సిపల్ లోని లివింగ్ వాటర్ చర్చ్ లో శనివారం పాస్టర్ లు అందరూ కలిసి వాయినాడు ప్రాంత క్షేమం కొరకు ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఎఫ్ అధ్యక్షులు పాస్టర్ డేవిడ్ ఉపాధ్యక్షులు దైవ కృపాకర్ , పాస్టర్ అశోక్ పాస్టర్ జోషి పాస్టర్ జయరాజు , పాస్టర్ సుదర్శన్, పాస్టర్ శుభకర్ పాస్టర్ నవీన్ సంఘ పెద్దలు రణవీర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలుగా మారొద్దు



**బెల్లంపల్లి ఆగస్టు 3 (నినాదం న్యూస్):**
నేటి విద్యార్థులు,యువకులు చెడు అలవాట్లకు బానిసలుగా మారొద్దని తాండూరు సిఐ కుమారస్వామి కోరారు. రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఉత్తర్వుల మేరకు మంచిర్యాల డిసిపి భాస్కర్ అదేశానుసారం బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ పర్యవేక్షణలో తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రేచిని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గంజాయి,మాదక ద్రవ్యాల వాడకం,వాటి వల్ల కలిగే నష్టాలు,యాంటీ ర్యాగింగ్ లపై తాండూరు ఎస్సై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి సిఐ మాట్లాడుతు గంజాయి తదితర మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని,గంజాయి,మాదక ద్రవ్యాలు,సిగరెట్, గుట్కా,ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా ఉండాలని వాటికి ఆకర్షితులై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా గంజాయి అమ్మినా,తాగినా తమ దృష్టికి తీసుకురావాలని,గంజాయి మహమ్మారి నిర్మూలనలో అందరు తమ వంతుగా కృషి చేయాలని కోరారు. భారత ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని,అందరు స్నేహపూర్వకంగా ఉండాలని,చదువుకుంటున్న పాఠశాలకు,ఉపాధ్యాయ సిబ్బందికి,తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంకులో దొంగతనానికి ప్రయత్నించిన వ్యక్తి అరెస్ట్!



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నినాదం న్యూస్:**
దహెగాం మండలకేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్లో శుక్రవారం రాత్రి దొంగతనానికి యత్నం జరిగింది. దహేగాం ఎస్సై కందూరి రాజు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ స్టాఫ్ ప్రతిరోజూ లాగే సాయంత్రం 7.45 కు బ్యాంక్ క్లోజ్ చేసి వెళ్లిపోయారు. బ్యాంక్ మేనేజర్ నవీన్ కు బ్యాంకులో దొంగలు పడ్డారని రాత్రి 1.30 గంటలకు బ్యాంక్ బిల్డింగ్ ఓనర్ దగ్గర నుండి ఫోన్ రావడం తో బ్యాంక్ స్టాఫ్ తో కలిసి బ్యాంకు కు చేరుకునే సరికి బ్యాంకు తలుపులు పగలగొట్టి ఉండడం తో పోలీసులకు సమాచారమందించారు. బ్యాంకులో ఎటువంటి డబ్బు కనబడకపోవడంతో దొంగ బయటకెళ్ళిపోయాడు. పోలిసులు ఘటన స్థలానికి చేరుకొని సీసీ టీవీ లో రికార్డ్ అయిన దృశ్యాలను పరిశీలించడం ద్వారా దొంగను గుర్తించడం జరిగింది. నిందితుడు దహేగాం మండలంలోని చిన్న ఐనం గ్రామానికి చెందిన అల్లకొండ రమేష్ గా గుర్తించారు. బ్యాంక్ మేనేజర్ నవీన్ ఇచ్చిన పిర్యాదు తో కేసు నమోదు చేసి దొంగను అదుపులోకి తీసుకున్నామని ఎస్సై పేర్కొన్నారు. సంఘటనా స్థలాన్ని డీఎస్పీ కరుణాకర్ పరిశీలించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బిజెపి రాష్ట్ర యువ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్

**సుల్తానాబాద్, ఆగస్ట్ 03 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి నియోజకవర్గంలో ఇటీవల మృతి చెం దిన మృతుని కుటుంబ సభ్యులను బిజెపి రా ష్ట్ర యువ నాయకులు ఏ గోలపు సదయ్య గౌడ్ పరామర్శించారు. ఈ మేరకు సుల్తానాబాద్ మం డలం తొగర్రాయి,కనుకుల గ్రామంలో గడ్డం పొ చాలు గౌడ్,సురువు రాజేశం గౌడ్ గత కొన్ని రో జుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పమర్శించి,ప్రగాఢ సాను భూతి తెలిపారు. అలాగే పెద్దపల్లి మండలం రాం పల్లి గ్రామంలో గడ్డం మల్లయ్య గౌడ్ గత కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. వారి కుటుంబ స భ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తె లిపారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ ఎల్లస్వామి గౌడ్,ఇల్లందుల శ్రీనివాస్ గౌడ్,గడ్డం రాజయ్య గౌ డ్,రామస్వామి గౌడ్, గడ్డం అనిల్ గౌడ్,సురువు శ్రీనివాస్ గౌడ్,గడ్డం వెంకన్న గౌడ్,కొమురయ్య గౌ డ్,అనీల్ గౌడ్,శ్రవణ్ గౌడ్ మృతుల కుటుంబ స భ్యులు పాల్గొన్నారు.

ఆదివారం। తెలంగాణ
4 ఆగస్టు 2024
www.ninadam.co.in

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరణ



**మంచిర్యాల టౌన్, ఆగస్టు 03 (నినాదం న్యూస్):** నస్పూర్‌లో సమీకృత జిల్లా కార్యాలయ భవనాల సముదాయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో వైద్యులు డా.బి.హరీష్ రాజ్ – సివిల్ సర్జన్ కార్యాలయంలో డిఎంహెచ్ఓగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డిఎంహెచ్ఓ కలెక్టర్ కుమార్ దీపక్‌ను ఆయన కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలుపుతూ. డిఎంహెచ్ఓకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పలు సూచనలు సైతం చేశారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు నియంత్రణపై ప్రత్యేక చర్యలు తీసుకోవా లని అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కార్యక్ర మంలో నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుప త్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు అవస రమైన ఔషధాలను అందుబాటులో ఉంచా లని తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా.ఎస్ అనిత, ఉపవైద్యాధి కారి డా.సుధాకర్ నాయక్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు విశ్వేశ్వర్ రెడ్డి, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిడిపిఓగా సక్కుభాయి బాధ్యతల స్వీకరణ



**చింతపల్లి, ఆగస్టు 3 ( నినాదం న్యూస్)** మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయ సిడిపిఓగా సక్కుభాయి శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు . గతంలో ఇక్కడ పనిచేసిన లావణ్య కుమారి బదిలీపై మునుగోడు వెళ్లడంతో ఆమనగల్లు నుంచి ఆమె బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, సూపర్వైజర్లు, తదితరులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు సుగుణ ,అంజమ్మ, యశోద ,విజయలక్ష్మి, వసంత, మంజుల, బ్లాక్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ ,అసిస్టెంట్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు దారి మళ్లీతే సహించను

### ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క





- **వారం లోపల దారి మళ్లిన వాటిని తిరిగి లబ్ధిదారులకు అప్పగించాలి**
- **దళిత బంధు దుర్వినియోగంలో లబ్ధిదారునికి ఎంత పాత్ర ఉంటుందో ప్రత్యేక అధికారులకు అంతే పాత్ర**
- **లబ్ధిదారులకు వారంలోగా రెండవ దశ నిధులు విడుదల చేస్తాం .**

**ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 3 (నినాదం న్యూస్):** దళిత బంధు పథకంలో చింతకాని మండలం శాచ్యురేషన్ పద్ధతిలో ఎంపికైంది. కొండల్లో అన్ని గ్రామాలను స్పెషల్ ఆఫీసర్లు విజిట్ చేసి దళిత బంధు పథకం కింద లబ్ధి పొందిన వారిని గుర్తించి వివరాలు సేకరిం చండి. దళిత బంధు కింద మంజూరైనవి లబ్ధిదారుల వద్ద ఉన్నాయా? లేదా? అవి దారి మల్యాయా గుర్తించాలి. ఇతరులకు అమ్మారా, బదిలీ చేశారా గుర్తించాలి. వాటన్నిటిని వారంలోగా గుర్తించి తిరిగి లబ్ధిదారులకు ప్రత్యేక అధికారులు అందించాలి. దళిత బందు పథకం కింద మంజూరైన యూనిట్లను అమ్మడం బదిలీ చేయడం నేరం. ఈ పథకం కింద మొదటి దశ విజయవంతంగా పూర్తి చేసిన వారిని గుర్తించండి వారంలోగా రెండవ దశ నిధులను విడుదల చేస్తాం. లబ్ధిదారులు స్మాల్ స్కేల్ యూనిట్స్ ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైతే ఇండస్ట్రియల్ పార్కును మంజూరు చేస్తాం. చింతకాని మండలం సాచురియేషన్ పద్ధతిలో ఎంపిక కాగా నియోజక వర్గంలో మరో వంద మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఆ లబ్ధిదారుల వివరాలను వారంలోగా సేకరించండి. మేకలు, గొర్రెలు ఎందుకు చనిపోయాయి..

**ఇన్సూరెన్స్ చేయించడం, ఇప్పించడం అధికారుల బాధ్యత**

బర్రెలు, ఆవులు ఏమయ్యాయి? లబ్ధిదారులు వాటిని ఎక్కడ అమ్ముకున్నారు? జేసీబీలు, ట్రాలీలను ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ పనులలో ఉప యోగించాలి. అవసరం అయితే అధికారులు జేసీబీ యజమానులకు, కాంట్రాక్టర్లకు మధ్య అనుసంధాన కర్తలుగా వ్యవహరించి వాటిని ప్రభుత్వ పనుల్లో ఉపయోగించేలా చేయాలి. దళిత బంధు పథకం వందకువంద శాతం విజయవంతం కావాలి. స్పెషల్ అధికారుల వద్ద సరియైన సమాచారం లేదు దళిత బంధు పథకం లో లబ్ధి పొందిన వారు ఎలా ఉపయోగించు కుంటున్నారు అనే సమాచా రాన్ని నిరంతరం ప్రత్యేక అధికారులు జిల్లా కలెక్టర్ కి సమాచారం అందించాలి .దళిత బందులో పథకం లబ్ధిదారులు తమ పథకాన్ని మరొకరికి అమ్ముకోవడం గాని వెరెక్కరికి దారాదత్త ము చేయడానికి వీల్లేదు. దళిత బంధు పథకంలబ్దిదా రులు ఆ పథకం ఎలా నిర్వహిస్తు న్నారు. చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదే దళిత బంధు పథకం ద్వారా లబ్దిదారుల సమాచారం సరిగ్గా లేదు. నూటికి నూరు పాళ్ళు దళిత బంధు లబ్దిదారులు వ్యాపారం చేయాల్సిందే. వారి వద్దనే వ్యాపారానికి కేటాయించిన పథకాలు వుండాల న్నారు.అనంతరం తెలంగాణ ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క చింతకాని రైతు వేదిక ప్రాంగణంలో మొక్క నాటారు.

## స్వచ్ఛదనం పచ్చదనం విజయవంతం చేయాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత



**బెల్లంపల్లి ఆగస్టు 3 (నినాదం న్యూస్)** ఈనెల 5నుండి 9వరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించబోయే స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేసేందుకు కృషి చేయాలని బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత తెలిపారు.శనివారం బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో పలువురు కౌన్సిలర్ లు,ఆర్ పి లు,ఎస్ హెచ్ జి సభ్యులు వార్డు అధికారులతో చైర్ పర్సన్ సమీక్షా సమావేశం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఆయా వార్డులలోని కౌన్సిలర్లు,స్థానిక ఆయా వార్డుల అధికారులు,ఆర్ పి లు,ఎస్ హెచ్ జి సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమములో కౌన్సిలర్ గెల్లి రాజలింగు,మున్సిపల్ మేనేజర్ చిట్టిబాబు, రెవెన్యూ అధికారి ప్రవీణ్,శానిటరీ ఇన్ స్పెక్టర్ వైకుంఠం,పర్యావరణ శాఖ ఇంజనీర్ సంతోష్,టిఎంసి దుర్గయ్య మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు






**హైదరాబాద్, ఆగస్టు 3 (నినాదం న్యూస్):** సమాజంలోని వెనుకబడిన వర్గాలకు, ముఖ్యంగా మహిళలు, బాలికలు, వృద్ధులకు సహాయం అందించే లక్ష్యంతో ఎస్.బి.ఐ. లేడీస్ క్లబ్, హైదరాబాద్ నిరంతరం వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతుంది. ఈ క్రమంలో భాగంగా క్లబ్ అధ్యక్షురాలు రష్మీ సిన్హా ఆధ్వర్యంలో శనివారం మియాపూర్‌లోని వివేకానంద సేవా సంఘం వద్ద సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా సంస్థకు అవసరమైన కిరాణా సామాగ్రి, దుస్తులు, పరిశుభ్రతా సామాగ్రి, పిల్లలకు టీ-షర్టులు, వృద్ధులకు దుస్తులు, ఇన్‌సినిరేటర్ తదితర నిత్యావసర వస్తువులను రష్మీ సిన్హా అందజేశారు. వృద్ధులకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి, వారికి మందులు, టానిక్‌లు, ఆరోగ్య సప్లిమెంట్‌లు అందజేశారు. స్థిరమైన అభివృద్ధిలో భాగంగా సంస్థ ఆవరణలో మొక్కలు కూడా నాటారు. ఈ సందర్భంగా రష్మీ సిన్హా మాట్లాడుతూ, లేడీస్ క్లబ్ సభ్యుల నుండి సేకరించిన నిధులతో ఈ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు. వివేకానంద సేవా సంఘం 38 మంది అనాథ బాలికలకు మంచి వసతి, పౌష్టికాహారం, విద్య అందించడం ద్వారా వారిని స్వతంత్రంగా, స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దుతోందని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. అలాగే 47 మంది వృద్ధులకు మంచి వసతి, ఆరోగ్యకరమైన ఆహారం, మానసిక మద్దతు, నర్సింగ్ సహాయం అందిస్తున్నామన్నారు. ఎస్.బి.ఐ. లేడీస్ క్లబ్ సభ్యులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనాథ, నిరుపేద, వికలాంగులకు సహాయం అందించే సంస్థలకు సహకరించడానికి తమ ఎస్బీఐ లేడీస్ క్లబ్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని రష్మీ సిన్హా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలికలు తమ గాన ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమం ముగింపులో క్లబ్ సభ్యులు సంస్థలోని వారందరికీ పండ్లు, చిరుతిండి పంపిణీ చేశారు.కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షురాలు మిలీవర్మ,కార్యదర్శి అనిత శర్మ తదితరులు పాల్గొన్నారు.



తనపై ప్రముఖ సోషల్ మీడియా వెబ్‌సైట్ రెడిట్‌లో వచ్చే ట్రోల్స్ గురించి తన సోదరి చెప్పేవరకు తెలియదని బాలీవుడ్ బ్యూటీ జాన్వీ

సినిమా నినాదం

# ట్రోల్స్ పట్టించుకోను

### మనసులో మాట చెప్పిన బ్యూటీ జాన్వీ

కపూర్ అన్నారు. తాజా చిత్రం 'ఉలఝ్' ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో వీటిపై స్పందించారు. 'నాకు సోషల్ మీడియా అంటే భయం. దానికి దూరంగా ఉంటాను. 'రెడిట్‌లో చాలా మంది నిన్ను ట్రోల్ చేస్తున్నారు అక్క' అని ఖుషీ చెప్పే వరకు నాకు తెలియదు. వాటిని చూశాక ఎలా స్పందించాలో అర్థంకాలేదు. అందులో దారుణమైన ట్రోల్స్ కూడా ఉన్నాయి. వాటిని నేను పట్టించుకోను' అని చెప్పారు.గతంలోనూ జాన్వీ ఆన్‌లైన్ వేదికగా స్టార్ కిడ్స్ ఎదుర్కొంటున్న విమర్శలపై పలుసార్లు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'సామాజిక మాధ్యమాల్లో వచ్చే విమర్శలను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే, సోషల్‌మీడియా కల్చర్ అది. నువ్వు పబ్లిక్ ఫిగర్ అయినా, కాకపోయినా ఇలాంటివి నిరంతరం జరుగుతూనే ఉంటాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ 'ఉలఝ్' ప్రమోషన్‌లో బిజీగా ఉన్నారు. జాతీయ అవార్డు గ్రహీత సుధాంశు సరియా తెరకెక్కించారు. జాన్వీ ఇందులో ఇండియన్ ఫారిన్ సర్వీస్ అధికారిణిగా కనిపించనుంది. ఈ పొలిటికల్ థ్రిల్లర్‌లో గుల్షన్ దేవయ్య, రాజేశ్ థైలాంగ్ ముఖ్య పాత్రలు పోషించారు.

# అందం.. ఈ కోమలి సొంతం..




ఐశ్వర్య రాజేష్ తెలుగు, తమిళ చిత్రాలతో పాటు మలయాళం ల్లో ప్రధానంగా పనిచేసే నటి. ఐశ్వర్య నాలుగు సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్, ఒక ఫిలింఫేర్ సౌత్ అవార్డు, ఒక తమిళనాడు స్టేట్ ఫిల్మ్ అవార్డ్ అందుకుంది. ఎప్పుడు సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉంటూ అభిమానాలను ఆకట్టుకుంటుంది. తాజాగా ఇంటర్నెట్ లో ఈమె షేర్ చేసిన ఫోటోలు తెగ వైరల్ చేస్తున్నారు కుర్రాళ్లు.

10 జనవరి 1990న తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైలో ఓ తెలుగు కుటుంబంలో జన్మించింది అందాల తార ఐశ్వర్య రాజేష్. ఆమె తండ్రి రాజేష్ తెలుగు నటుడు. ఐశ్వర్య చిన్నతనంలోనే చనిపోయాడు. ఆమె తల్లి నాగమణి నృత్యకారిణి. ఈ వయ్యారి తల్లిదండ్రుల నలుగురు సంతంలో ఆమె చిన్నది. వీరిలో ఇద్దరు అన్నలు ఆమె యుక్తవయస్సులో మరణించారు. ఆమె తాత అమర్‌నాథ్ కూడా తెలుగు నటుడు. ఆమె అత్త శ్రీ లక్ష్మి 500 పైగా తెలుగు చిత్రాల్లో హాస్యనటిగా చేసింది.

తిరుపతిలోని శ్రీ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో, చెన్నైలోని హోలీ ఏంజెల్స్ ఆంగ్లో ఇండియన్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో చదివింది.తమిళనాడులో చెన్నైలోని ఇతిరాజ్ కాలేజ్ ఫర్ ఉమెన్ నుంచి బి.కామ్ లో డిగ్రీ పట్ట పొందింది ఈ వయ్యారి భామ.

పేరుకు తెలుగమ్మాయి అయినప్పటికీ ఎక్కువగా తమిళ చిత్రాల్లో మాత్రమే నటించింది ఈ ముద్దుగుమ్మ. అక్కడ ఆమె స్టార్. 2019లో స్పోర్ట్స్ డ్రామా కౌసల్య కృష్ణమూర్తి చిత్రంతో తెలుగు చలనచిత్ర అరంగేట్రం చేసింది. ఈ బ్లాక్ బస్టర్ అయింది. ప్రస్తుతం కరుప్పర్ నగరం, మోహన్ దాస్, తీయవర్ కులైగల్ నడుంగ అనే తమిళ లతో పాటు అజయంతే రాండమ్, హేర్ అనే మలయాళీ చిత్రాల్లో నటిస్తుంది. అలాగే ఉత్తరాఖండ అనే ఓ కన్నడ లో కూడా ప్రధాన పాత్రలో కనిపించనుంది.

## కంగువతో పోటీపడలేరు: నిర్మాత



శివ దర్శకత్వంలో సూర్య ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'కంగువా' రెండు భాగాలుగా ఇది రానుంది. ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్ర నిర్మాత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సినిమాపై అంచనాలను పెంచారు.అక్టోబర్ 10న ఈ చిత్రం విడుదల కానున్న విషయం తెలిసిందే. ఇదే తేదీన మరికొన్ని చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఈ పోటీపై నిర్మాత కేఈ జ్ఞానవేల్ మాట్లాడుతూ.. 'కంగువ' కంటెంట్ గురించి తెలియదు కాబట్టి.. దీని మొదటి భాగం వచ్చే తేదీకి మరికొన్ని సినిమాలు విడుదలయ్యే అవకాశం ఉంది. కానీ, 'కంగువ2'తో మాత్రం ఎవ్వరూ పోటీకి రాలేరు. ఈ విషయాన్ని నమ్మకంతో చెబుతున్నాను. సినిమా కంటెంట్ అంత బలమైనది' అని చెప్పారు. గతంలోనూ నిర్మాత సినిమా ఫలితంపై ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. రూ.1000 కోట్లు సాధించడమే లక్ష్యమన్నారు. సీక్వెల్‌కు కథ సిద్ధంగా ఉందన్నారు. పార్ట్ 1 విజయం ఆధారంగా సీక్వెల్ ఎలాన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సినిమా సూర్యని మరో స్థాయికి తీసుకెళ్తుందని నమ్ముతున్నట్లు చెప్పారు. యాక్షన్‌తోపాటు ఎమోషన్స్‌కు ఇందులో అధిక ప్రాధాన్యం ఉందన్నారు.



# కష్టాలను నవ్వుతూ ఎదుర్కోవాలి

### నవీన్ పోలిశెట్టి తాజా వీడియో విడుదల

జాతిరత్నాలు ఫేమ్ హీరో నవీన్ పొలిశెట్టికి ఇటీవలే సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టాడు. తాజాగా నవీన్ పొలిశెట్టి అభిమానుల కోసం చేతికి కట్టుతో ఉన్న కొత్త వీడియోను షేర్ చేశాడు. 'లైఫ్ ఒక జిందగీ అయిపోయింది.. త్వరలో కలుద్దాం జానే జిగర్స్' అంటూ క్యాప్షన్ తో ప్రస్తుత హెల్త్ అప్‌డేట్ ఇచ్చారు. 'సింగిల్ హ్యాండ్ గణెళిశ్' అంటూ వెంకటేశ్ చెప్పిన డైలాగు..'చెయ్యి చూశావా ఎంత రఫ్‌గా ఉందో' అని చిరంజీవి చెప్పిన డైలాగులను టీవీలో పెట్టుకొని తనను తానే ట్రోల్ చేసుకుంటూ నవ్వులు పూయించారు. అలాగే మరికొన్ని మీమ్స్ తో ఫ్యాన్స్ ను నవ్వించే ప్రయత్నం చేస్తూనే ప్రస్తుతం తాను పడే కష్టాన్ని చూపెట్టాడు. ఇక చివర్లో 'జీవితంలో వచ్చిన కష్టాలను నవ్వుతూ ఎదుర్కోవాలి.

'హాస్యమే మనకు ధైర్యాన్నిస్తుంది. పూర్తిగా కోలుకున్న తర్వాత బిగ్ స్క్రీన్‌పై మీ అందరినీ కలుస్తాను' అని వీడియోలో రాసుకొచ్చారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఇటీవలే మిస్ శెట్టి మిస్టర్ పిలిశెట్టి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన నవీన్ డీసెంట్ హిట్ అందుకున్నాడు. ఈ సినిమా తరువాత అనగనగా ఒకరాజు అనే సినిమా చేస్తున్నారు నవీన్.

ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాలో లేటెస్ట్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమా కాకుండా మరో రెండు క్రేజీ సినిమాలను కూడా లైన్లో పెట్టాడు నవీన్ పోలిశెట్టి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741